RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 44 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జూన్, 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,మే,31,తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీతగడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశంనిర్వహించారు. గోసంరక్షణ,నిర్వహణ సు లువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటుఉండాలన్నారు. గడువులోగా కమిటీ- పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనా లతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూ నివర్సిటీ,కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశా లలు,దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశా లలు ఏర్పాటు- చేయాలని సూచించారు.

## పహల్గాం ఉగ్రదాడికి

# దీటుగా.. జవాబిచ్చాం

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ




**భోపాల్,మే31: పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనా న్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించే వారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు.**

మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా' ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణు లు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్' లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల పై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాం డెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎ ఫ్ బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'..'నారీశక్తి'కి చిహ్నాం.పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు.
మనసం స్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించ డానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసి రిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.



## దేశంలో 3,395 కరోనా కేసులు..

ఆందోళన అవసరం లేదంటున్న నిపుణులు- దేశంలో గత 24 గంటల్లో నలుగురు కరోనాతో మృతి
కొత్తగా 685 మందికి కొవిడ్ నిర్ధారణ
కేరళలో అత్యధికంగా 1,336 యాక్టివ్ కేసులు నమోదు- ఆందోళన అవసరం లేదు, అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన



**న్యూఢిల్లీ,మే,31:** దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యాక్టివ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండగా, గత 24 గంటల్లో నలుగురు ఈ మహమ్మారి కారణంగా మరణించారు. దీంతో అధికార వర్గాలు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి. అయితే,ప్రస్తుత ఇన్ఫెక్షన్ల తీవ్రత తక్కువగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. శనివారం నాటికి దేశంలో మొత్తం3,395 యాక్టివ్ కరోనా కేసులు నమో దయ్యాయి. గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 685 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. ఇదే సమయంలో ఢిల్లీ, కేరళ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మొత్తంనలుగురు వ్యక్తులు మరణిం చినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మే 22న దేశంలో 257 యాక్టివ్ కేసులు ఉండగా,ఆ సంఖ్య మే26నాటికి 1,010కి చేరింది. ఇప్పుడు ఆసంఖ్య మరి ంత పెరిగి 3,395కి చేరుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నమోదైన యాక్టివ్ కేసుల్లో కేరళలోఅత్యధికంగా 1,336 కేసులు ఉన్నాయి.ఆతర్వాత మహారాష్ట్రలో 467, ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 234, యాక్టివ్ కేసులు నమోదయ్యాయి.

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు



### తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం: కెటిఆర్

హైదరాబాద్,మే,31,తెలంగాణ పత్రిక: దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకు న్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియాఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చితెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ-ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు.మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్,ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకురీసెర్చ్అండ్ డెవలప్మెంట్ సేవలనుసంస్థ,వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు.

## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు..



- కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,మే,31,తెలంగాణ పత్రిక:** కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిం బంజారాహి ల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభిం చారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తి తో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలం గాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసు లు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు.

## కెసిఆర్ మోడల్ అభివృద్దే కావాలి

### కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి

### కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు: వేముల



హైదరాబాద్,మే,31,తెలంగాణ పత్రిక: కెసిఆర్నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీపాత తెలంగాణ ముందుకు వచ్చిందని అ న్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. ఏంసాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు.

## యుద్ధ విమానాలు కోల్పోయింది నిజమే

### సీడీఎస్ అనిల్ చౌహాన్



న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ యుద్ధ విమానాలు కూలినట్లు పాకిస్థాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ఇవాళ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ రియాక్ట్ అయ్యారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యుద్ధ విమానాల కూల్చివేత ప్రశ్నకు స్పందించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యుద్ధ విమానాలు కూలిన మాట వాస్తవమే అని అంగీకరించారు. కానీ ఎన్ని యుద్ధ విమానాలు కూలాయన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. యుద్ధ విమానం కూలిందా అన్న అంశం ముఖ్యమైంది కాదు అని, ఎందుకు కూలయన్నదే కీలక అంశం అవుతుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పే ర్కొన్నారు.ఆరుయుద్ధ విమానాలు కూల్చినట్లు పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆయన కొ ట్టిపారేశారు. కానీ సంఖ్య విషయంలో ఆయ న స్పష్టతను ఇవ్వలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన వ్యూహాత్మక లోపాల్ని గుర్తించగలిగామని, మన యుద్ధ విమానాలను శత్రవులపై దింపామని, లాంగ్ రేంజ్ టార్గెట్లను కూడా చేధించామని చౌహాన్ తెలిపారు.

## బిజెపిలో ఎప్పటికీ బిఆర్ఎస్ కలవదు

### విలీనం వార్తలు అన్నీ అసత్య ప్రచారాలే మాజీ స్పీకర్ మధుసూదనాచారి వెల్లడి

హైదరాబాద్,మే 31 :బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుందని కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడు తున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల

## కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో శ్రమదానం

### పాల్గోన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్..



**హైదరాబాద్,మే,31,తెలంగాణ పత్రిక:** పాల్వంచ మండలం, కిన్నెరసానిలోని గిరిజన సంక్షేమ ఆదర్శ క్రీడల పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బునియాది ఆదివాసి కార్యకర్తల సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో శ్రమదానం చేయాలనే సంకల్పంలో భాగంగా కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రముఖులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, శ్రమదానంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రామచంద్రనాయక్, పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు.

# దాదాపు 42 సం"లు పోలీసు వ్యవస్థకు సేవలందించిన ఇరువురు అధికారులు పదవి విరమణ

**- కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా, పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించిన**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 31** :-ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి జిల్లా పోలీసు యంత్రాంగం ఎంతగానో సేవలందించింది, అందులో భాగంగానే జిల్లా పోలీసు వ్యవస్థలు 42 సంవత్సరముల పాటు సుదీర్ఘకాలంగా సేవలందించి జిల్లా లో సంఘవిద్రోవశక్తులతో పోరాడి జిల్లా ప్రజలకు శాంతి భద్రత రక్షణలో తన వంతు పాత్ర పోషించిన ఇద్దరు ఏ ఆర్ ఎస్ ఐ లు పదవి విరమణ పొందుతున్న సందర్భంలో, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పోలీసు ముఖ్య కార్యాలయానికి కుటుంబ సభ్యులతో ఆహ్వానించి పదవి విరమణ పొందుతున్న అధికారులను శాలువా పూలమాలలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు పి భీమ్ రావు, ఎఆర్ఎస్ఐ మరియు జె గౌరయ్య ఎఆర్ఎస్ఐ లు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని తెలిపారు. జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి మీలాంటి పోలీసు అధికారులు చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. దాదాపు 42 సంవత్సరముల పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందుతున్న అధికారులను జిల్లా ఎస్పీ చేసిన సేవలను కొనియాడి, అభినందించారు. పదవి విరమణ పొదుతున్న అధికారుల వివరాలు. పి భీమ్ రావు, ఏ ఆర్ ఎస్ ఐ, జిల్లా పోలీస్ సాయుధ కార్యాలయం. స్వగ్రామం దేవాపూర్ గ్రామం ఇంద్రవెల్లి మండలం. ఏఆర్ఎస్ఐ భీమ్ రావు 1983 సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలో అడుగుపెట్టి, 2003 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2020 సంవత్సరంలో ఏ ఆర్ ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. సర్వీసులో దాదాపు 25 సంవత్సరముల పాటు సంఘవిద్ర శక్తులతో పోరాడి జిల్లా పోలీసు యంత్రం గానికి ఎనలేని సేవలందించి శనివారం రోజు పదవీ విరమణ పొందడం జరుగుతుంది. జిల్లా పోలీసు సాయుధ దళంలో ఎక్కువ కాలం సేవలందించిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సేవ పథకము మరియు కఠిన సేవా పథకాలను అందించి గౌరవించింది.జె గౌరయ్య, ఏ ఆర్ ఎస్ ఐ, జిల్లా పోలీసు సాయుధ కార్యాలయం. ఉట్నూర్ మండలం కొత్తగూడ గ్రామానికి చెందినవారు. 1983 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలో కి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి, 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2018 సంవత్సరంలో ఏ ఆర్ ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. ఎక్కువ కాలం బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ నందు వివిధ అవుట్ పోస్టులలో సంఘవిద్రోహశక్తులతో పోరాటడానికి నిరంతరంగా కృషి చేసినారు. సేవలకు మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సేవా పథకాన్ని ప్రకటించి గౌరవించింది. గౌరయ్య గారు గత 42 సంవత్సరములుగా పోలీసు వ్యవస్థకు సేవలందించి ఈరోజు పదవీ విరమణ పొందడం





జరుగుతుంది. ఈ పదవి విరమణ కార్యక్రమంలో సిసి కొండరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగమధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది కుటుంబ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన సురేష్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన చక్రపాణి





**(తెలంగాణ పత్రిక రేగోడు మే 31)..** రేగోడు గ్రామానికి చెందిన ఆరే సురేష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు ఆరే సురేష్ ది పేద కుటుంబం అని తెలుసుకున్న మండల యువ నాయకులు చెన్నయ్య గారి చక్రపాణి, సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సురేష్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేశారు.

# రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో కుళ్ళిపోయిన చికెన్ బిర్యాని..

**- రుచికరమైన బిర్యాని తిందామని వెళ్లిన కుటుంబానికి చేదు అనుభవం..**








**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. సెంట్ మేరీస్ హై స్కూల్ ఎదురుగా. రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లు. కుళ్లిపోయిన చికెన్ బిర్యాని. దర్శనం ఇచ్చింది. రుచికరమైన బిర్యాని తిందామని వెళ్లిన కుటుంబ సభ్యులకు. కుళ్ళు పోయిన చికెన్ బిర్యానీ. చికెన్ లెగ్ పీస్ లో పురుగు పురుగులు లోకల్ కనిపించడంతో. బాధిత కుటుంబ సభ్యులు. కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా. తనిఖీ నిర్వహించిన కార్పొరేషన్ సిబ్బంది. తనిఖీలు భాగంగా. కుళ్ళిపోయిన చికెను. బకెట్లలో కనిపించక. అధికారులు. నీవే రా పోయారు. ఇలాంటి రెస్టారెంట్ పైన. ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఈ రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను. సీజ్ చేయాలని. బాధ్యత కుటుంబాలు ఆవేదన వ్యక్తం. ఇలాంటి రెస్టారెంట్లు. పరిశీలించి తక్షణవే చర్యలు తీసుకోవాలని. కొత్తగూడెం ప్రజలు కోరుకుంటున్నారు.కోటి రూపాయలు ఖర్చుపెట్టి రెస్టారెంట్ పెట్టాము ఇక్కడ గొడవ చేయొద్దు నీకు ఏమైనా కావాలంటే ఫ్రీగా తీసుకువెళు ్ళ అని బెదిరిస్తున్న రెస్టారెంట్ యజమాని..కుళ్ళిపోయిన బిర్యాని రావడంతో నిలదీసిన భోజన ప్రియులుకొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చెయ్యగాతనిఖీ నిర్వహించిన కార్పొరేషన్ సిబ్బందిఏమి చర్యలు తీసుకునేది రేపు కార్పొరేషన్ కమిషనర్ తెలియజేస్తారని వివరించిన సిబ్బంది.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అనుమతి లేని రెస్టారెంట్ లను మూసివేయాలని డిమాండ్.. అన్నమాతులు లేకపోయినా మమ్మల్ని ఎవరేమీ చేయలేరు అన్న ధీమాతో రెస్టారెంట్ యజమానులు.. ధీమాగా ఉన్నారు. అదే కాకుండా. ఈ రెస్టారెంట్. డ్రైనేజీని కబ్జా చేసి. నిర్మాణం చేసిన. చూసి సూర్యునికి ఎవరు ఇస్తున్న మున్సిపల్ అధికారులపై. తక్షణవే చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో. జిల్లా కలెక్టర్ రిపోర్ట్ చేస్తామని. ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. ఇలాంటి రెస్టారెంట్లకు. పని మిషన్ ఉందా లేదా. ఉంటే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్లు మూసివేయాలని. కొత్తగూడెం ప్రజలు కోరుకుంటున్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ స్వాగతం





**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 31, (తెలంగాణ పత్రిక)**ఆత్మీయ సన్మానంకార్యక్రమం భీమదేవరపల్లి మండల్ నుంచి తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘ నాయకులులి భీమదేవరపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారు ఈనెల 27న భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు తీసుకొని వరంగల్ రైల్వే స్టేషన్ వస్తున్నటువంటి క్రమంలో ఘన స్వాగతం పలికి తరువాత కాళోజి కళాక్షేత్రం లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి వరంగల్ కు బయలుదేరడం జరిగింది ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మరియు తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి గండి సుధాకర్ మాదిగ గారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడినటువంటి ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసి మాదిగ పిల్లల ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగింది అయినా మందకృష్ణ మాదిగ వెనుతిరగకుండా ఎన్ని ఉద్యమాలు చేసిన సందర్భంలో మందకృష్ణ మాదిగ గారి కి కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది అందులో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈరోజు వరంగల్ రైల్వే స్టేషన్ కు వచ్చిన సందర్భంలో ఘన స్వాగతం తెలుపడానికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ మరి అనుబంధ సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భీమదేవరపల్లి సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్ అంబేద్కర్ భీమదేవరపల్లి అంబేద్కర్ మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్ మాడుగుల పోచయ్య గొర్రె సదానందం మాడుగుల తిరుపతి దాట్ల రాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిలపాక స్వామి టి ఎమ్మార్పీఎస్ నాయకులు నగేష్ మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ రమేష్ సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమేల్ల సరోజిని పార్ధిహ దేహానికి నివాళులర్పించిన

**- బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు, కురిమెళ్ళ శంకర్**



**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, గాజులరాజం బస్తి ఏరియాలో గల నివాసముంటున్న కురుమిళ్ళ రవికుమార్ తల్లి గారైన కురమిళ్ళ సరోజ వయస్సు 65 సంవత్సరాలు నిన్న సాయంత్రం ఆకస్మాత్తుగా గుండె జబ్బుతో మరణించిడం జరిగింది వారి అంత్యక్రియలు ఈరోజు మధ్యాహ్నం 12 గంటలసమయంలో నిర్వహిస్తున్న క్రమంలో కొత్తగూడెం పట్టణ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ పార్థివ దేహానికి నివాళు లర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించే విధంగా కలిసి మాట్లాడటం జరిగింది కుటుంబ అభివృద్ధికి కురిమెళ్ళ సరోజ నిత్యం శ్రమించేవారు ఆమె అంతేకాకుండా గతంలోనూ 33 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు తూముల శ్రీనివాస్ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మంతెన శాంతారావు ముత్యాల వేణు ఆవుదుర్తి రాజేష్ శశి,పట్టణ కమిటీ సభ్యులు తదితర నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారు పాల్గొని అంతిమ దహన సంస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిరుపేద విద్యార్థిని కి ఆర్థిక చేయూత అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 31).** మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ పరిధి లోని లెప్రసి కాలనీ కి చెందిన జుంజుపల్లి.సుందర్ రావు %ద% శారదమ్మ ల కుమార్తె జుంజుపల్లి.పావని మంగలయాతన్ యూనివర్సిటీ పరిధిలోని ఎంవర్సిటీ కాలేజ్ హైదరాబాద్ నందు పారా మెడికల్ కోర్సు అభ్యర్థిస్తూ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని,తనకు చదువుకొని ప్రయోజకురాలు కావాలని ఆశగా ఉందని, కానీ అందుకు తగినటువంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక తీవ్ర మనోవేదన కు గురై ఆదుకోవాలని దాతల సహకారం కావాలని వేడుకోగా,తన చదువు కై ఏ ఆటంకం కలగకుంట నా యందు దయ ఉంచి పెద్ద మనసు చేసుకొని దాతల సహాయం అందించాలని కోరగా తక్షణమే స్పందించి తన చదువు కొరకు నేనున్న అంటూ తన వంతు సహాయంగా నిరుపేద విద్యార్థినికి 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకొనుటకు తన సహకారం మరియు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి,రాము,టీచర్ వెంకటరమణ, జీవా,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానంతో ఇద్దరికి చూపు...

**- కన్నూరి బుచ్చమ్మ చూపు సజీవం...**



**హుజురాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక)**కన్నూరి బుచ్చమ్మ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందారు. ఇంతటి బాధాకర సమయంలో సైతం చూపులేని కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం గొప్ప విషయం. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు నేత్రదానంపై అవగాహనతో ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు నేత్రాలను ఇచ్చి చూపును ప్రసాదించింది భర్త కన్నూరి మదనయ్య, కుమారులు మొగిలి, కోటేశ్వర్, సదానందం, కుమార్తె స్వరూపు మరియు బంధు మిత్రులను స్థానిక ప్రజలు, ఐ ఇన్స్టిట్యూట్ వారు అభినందించారు. ఈ సందర్భంగా ఐ ఇన్స్టిట్యూట్ వారు మాట్లాడుతూ ఇంతటి దుఃఖ సమయంలో సైతం కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు మంచి ఉద్దేశంతో పలువురి కుటుంబాల్లో వెలుగు నింపాలనే ఆలోచనతో ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు రావడం వల్ల అందుల జీవితాల్లో వెలుగు చిగురిస్తుందని అన్నారు. కన్నూరి బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానానికి దూరంగా ఉండండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



**సంగారెడ్డి మే 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**ప్రతి ఒక్కరూ ధూమపానానికి మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి అన్నారు. సంగారెడ్డి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆస్తమా రావడానికి సిగరెట్ తాగడం కూడా ఒక కారణమైన అని తెలిపారు. పొగాకు వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు :వరల్డ్ జోన్ టొబాకో డే: నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి మనసులో ధూమపానానికి దూరంగా ఉండాలని తెలుసుకోవడం మర్చిపోకూడదని ప్రజలందరూ అనర్థాలపై కలిగే అవగాహనకు పొగాకు దూరం ఉండాలని ఆమె తెలపడం జరిగినది. చాలామందికి క్యాన్సర్ ఇతర రోగాలు రావడానికి కారణం ధూమపానమని ధూమ్ బాణానికి ఎంత దూరంగా ఉంటే ఆరోగ్యం అంతా భద్రంగా ఉంటుందని ఆమె తెల్పడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ ధూమపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 31)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రామన్నపేట గ్రామంలో ఈరోజు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల భూమి పూజ కార్యక్రమం రామన్నపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ లబ్ధిదారులతో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ కార్యదర్శి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# సంపాదకీయం

## కలవర పెడుతున్న కల్తీ ఆహారం..!

భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు. ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ÷-లాట్ ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉ ంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉ ంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది.సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకిక్లళెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

# ఖతార్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**వేములవాడ, మే,31, తెలంగాణ పత్రిక.**తెలంగాణ గల్ఫ్ సమితి, ఇండియన్ కమ్యూనిటీ బెనోవేలెంట్ ఫోరం ఆధ్వర్యంలో ఖతార్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను ఆయన స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిన విషయం గుర్తుచేస్తూ, అటు రాజకీయంగా నష్టపోయే పరిస్థితుల్లోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన శ్రీమతి సోనియా గాంధీ నాయకత్వాన్ని కొనియాడారు.తెలంగాణ సాధనలో ప్రతి వర్గం, ప్రతి సంఘం, ప్రతి యువజనులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు పాల్గొన్న పోరాటాన్ని గుర్తు చేస్తూ, ఒక్క కుటుంబమే తెలంగాణ తెచ్చింది అనే తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. గత పదేళ్లలో "నీళ్లు, నిధులు, నియామకాలు" పేరిట ప్రజలను మోసగించిన మంత్రిత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో గల్ఫ్ కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇనస్తూ గురుకులాల్లో అవకాశాలు కల్పిస్తున్నారు.వేములవాడ నియోజకవర్గంలో రూ. 200 కోట్ల వ్యయంతో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించారని చెప్పారు.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.గత పదేళ్లలో ఎదురుచూసిన ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకంలో మంజూరు చేస్తోందన్నారు.స్థలం ఉన్నవారికి తొలి విడతలో రూ. 5 లక్షలు,స్థలం లేనివారికి రెండో విడతలో స్థలంతో పాటు రూ. 5 లక్షల మంజూరుగల్ఫ్ కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు.గల్ఫ్ అడ్వైజర్ బోర్డును ఏర్పాటు చేసి, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు.తెలంగాణ ప్రజాభవన్‌లో 24/7 గల్ఫ్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నామని తెలియజేశారు.ఉపాధి కోసం దేశం విడిచి వెళ్లిన గల్ఫ్ కార్మికులు తెలంగాణ అభివృద్ధికి మూలస్తంభాలు. వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుంది. మీకు మేము అండగా ఉ ంటాం" అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



# రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు బొమ్మెర శ్రీనివాస్ విన్నపం

### - ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధి సంక్షోభంలో పడింది ప్రభుత్వం ఆదుకోవాలి

**కొత్తగూడెం ఆర్సి మే 31 తెలంగాణ పత్రిక**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.తెలంగాణ రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడిందని అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు.కొత్తగూడెం రుద్రంపూర్ సింగరేణి కాలరీస్ జిఎం ఆఫీస్ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా శనివారం బట్టి విక్రమార్కను కలిసి గోడు వెలిబుచ్చారు.ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక రిజర్వేషన్ జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎస్సీ రిజర్వేషన్ జనరల్ లో కలపడం వల్ల లక్షలాదిమంది ఎస్సీ కులాల తరఫున రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు 2025 స్థానిక ఎన్నికల్లో ఎస్సీ కులాల జడ్పిటిసి ఎంపిటీసీ రిజర్వేషన్ అమలు



చేయాలని అన్నారు.తరతరాల సాగు భూములకు పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిలో వెనకబడ్డ ఎస్సీ కులాలను గిరిజనులతో పాటు అభివృద్ధి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ వాది అంబేద్కర్ ఇష్టం డాక్టర్ మద్దెల శివకుమార్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి గౌరవ సలహాదారు సింగరేణి రిటైర్డ్ జిఎం అందే ఆనందరావు,మంద వెంకటేశ్వర్లు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సలిగంటి కొమరయ్య,ఎనగంటి శ్రీనివాస్, మంగలిగిరి పుల్లయ్య,బల్లెం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజెసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీస్ జుద్దీన్



**(తెలంగాణ పత్రిక )వే 31**కూసుమంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేద కుటుంబాలకు మొదటి విడతగా ఇందిరమ్మ ఇళు ్ళ మంజూరు చేయడం జరిగింది ఈ క్రమంలో మన గ్రామంలో కూడా ఇండ్లను మొదటి జాబితాలో మంజూరు చేసినాము ఇట్టి ఇండ్లను అన్ని రకాలుగా విచారించి పార్టీలకు అతీతంగాఅర్హులైన లబ్ధిదారులకు గౌరవ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు మంజూరు చేయనైనది కావునా మేమె సిఫారసు చేసి మీ పేరున ఇల్లు వచ్చేటట్టు పైరవీ చేసినాము అని చెబుతూ మీ వద్దకు వచ్చి డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై వెంటనే స్థానిక పార్టీ బాధ్యుల వద్ద ఫిర్యాదు చేయండి ప్రజా ప్రభుత్వంలొ భాగస్వాములు కండి అని తెలిజేస్తూ ప్రతి ఒక్క పెద్దవాడికి న్యాయం జరిగేలా పని చేయడమే కాంగ్రెస్ పార్టీ విధానం అని తెలియజేసారు ఇందిరమ్మ కమిటీ సభ్యుల కూసుమంచి

# మధురానగర్ లో సిసి రోడ్లను ప్రారంభించిన కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే

**గంగాధర మే 31(తెలంగాణ పత్రిక)** :గంగాధర మండలం మధుర నగర్ లో శనివారం రోజున ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్లను కేంద్ర మంత్రి బండి సంజయ్, చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూచొప్పదండి నియోజకవర్గం లో గంగాధర మండలానికి ఎన్ఆర్ఈజిఎస్ కింద రెండు కోట్ల 63 లక్షల నిధులు మంజూరు చేశామని వాటితో పలు అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా కేంద్రం నుండి నిధులు తెచ్చి ఈ నియోజకవర్గానికి అభివృద్ధి పనులు చేస్తామని అలాగే పార్టీలకు అతీతంగా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ .....కేంద్రం నుండి వచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మరియు ఎమ్మెల్యే కోటా కింద వచ్చిన నిధులు దాదాపు 5కోట్లకు పైగా గంగాధర మండలానికి మంజులు చేశామని ఈ నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లను డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా నియోజకవర్గం కుట్టు పడిందని గతంలో బండి



సంజయ్ తో సమన్వయం లేక దీని నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా నిధులతో నియోజకవర్గాన్ని రానున్న మూడు సంవత్సరాల్లో వోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని తెలిపారు.

# కిన్నెరసానిలో ప్రారంభమైన ఆదివాసీ శిక్షణ కార్యక్రమం





**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా వే 31).** హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రతినిధులతో అంతర్గత సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీ

### - కార్యక్రమానికి విశేష స్పందన కనబరిచిన ప్రజలు...



**హుజురాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల వయసు నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం జమ్మికుంట లో స్వర్ణామృత ప్రాశన ఔషధం ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుంది, కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించగలరని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా,డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సి. హెచ్.ఓ. రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ప్రన్ కింగ్ మిషన్ సేవల ప్రారంభం



**తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా మే 31**వైరా మున్సిపాలిటీ పరిధిలోని రిజర్వాయర్ కి వేళ్లే రోడ్ లో సబ్ రిజిస్టర్ కార్యాలయం, సమీపంలో మందాడపు రామారావు కన్సల్టెంట్ ఆఫీసులో, శనివారం ప్రన్ కింగ్ మిషన్ ను సీనియర్ డాక్యుమెంట్ రైటర్ మందాడపు రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మందాడపు రామారావు మాట్లాడుతు స్పెషల్ స్టాంపులకు బదులుగా ప్రింటింగ్ చేసే మిషన్ ఫ్రన్ కీంగ్ క్ మిషన్ అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఈ సౌకర్యం అందుబాటులో ఉంటదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రేచర్ల వెంకటేష్ కొండపల్లి ఉషారాణి సైదులు సన్నీ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్టుకు గౌరవ డాక్టరేట్

### - సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 31) సీనియర్ జర్నలిస్టుకు దక్కిన పురస్కారం. అవార్డు ప్రధానం చేసిన ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ దక్షిణ భారతదేశం తమిళనాడు లోని కోయంబత్తూర్ ఊటీలో శనివారం అరుదైన గౌరవ డాక్టర్ పురస్కారాన్ని అందజేయడం జరిగింది.



# పుణ్యలోక రాజమాత అహల్య భాయ్ 300 జయంతి ఉత్సవాల సందర్భంగా

**- రైల్వే స్టేషన్ నుండి లక్ష్మీదేవి పల్లి వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది**
**- భారతీయ జనతా పార్టీ. జిల్లా అధ్యక్షులు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మహిళా ,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు వివిధ మండలాధ్యక్షులు పాల్గొని పుణ్యలోక రాజమాత అహలియా భాయ్ నీ గుర్తు చేసుకొని నినాదాలు చేసుకుంటూ శోభాయాత్ర కొనసాగింది తదనంతరం లక్ష్మీదేవి పల్లి మండలం లోగల మధువన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అహల్యాబాయి 300 సంవత్సరాల క్రితమే మహిళా సాధికారత గురించి మహిళల పట్ల సమాజంలో ఉన్న వివక్షతలను ప్రశ్నిస్తూ మహిళా చైతన్యానికి అనేక గొప్ప గొప్ప కార్యక్రమాలు చేశారని అన్నారు, కానీ చరిత్రలో అహల్యాబాయి యొక్క చరిత్రను ఎక్కడ లేకపోవడం దురదృష్టకరమని కానీ భారతీయ జనతా పార్టీ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అహల్య బాయి చేసిన సేవలను గుర్తు చేస్తూ భారతదేశం అంతట అహల్యాబాయి గొప్పతనాన్ని వివరిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా మాజీ అధ్యక్షుడు కే.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చి చట్టసభలలో మహిళ ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పిందని అన్నారు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీకి మహిళలే అత్యధిక ఓటు బ్యాంకుగా మారతారని అన్నారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోత్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ఈ దేశానికి మొదటి పౌరురాలు గిరిజన మహిళలు చేసిన ఖ్యాతి భారతీయ జనతా పార్టీలని అది నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు,, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జీవికే మనోహర్ మాట్లాడుతూ భారత దేశంలో మహిళా గొప్పతనాన్ని చరిత్రలో లేకుండా చేసిన అప్పటి పాలకుల కుట్రలు ఏ విధంగా ఉన్నాయో ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలని ముఖ్యంగా మహిళ పక్షపాతి భారతీయ జనతా పార్టీ అని దానికి కొద్ది రోజుల క్రితం జరిగిన పహల్గాం అటాక్ జరిగితే ఆపరేషన్ సింధూర్ అన్న నామకరణం తో శత్రుదేశాన్ని ఎలా మట్టుపెట్టారో అన్న విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జల్లారపు శ్రీను, కో కన్వీనర్ గూడ విజయ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్, రాష్ట్ర నాయకులు కుంజాధర్మ కొత్తగూడెం కన్వీనర్ తిమ్మిరి నరేంద్రబాబు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం వేములవాడ గోశాలలోని 300 కోడె పిల్లల పంపిణీ

**- అర్హులైన రైతులకు మాత్రమే అవకాశం**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**వేములవాడ, మే,31, తెలంగాణ పత్రిక.** అర్హులైన రైతులకు ఆదివారం వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ శ్రీ రాజేశ్వర స్వామి గోశాల లోని 300 కోడె పిల్లలను ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదార్ పాస్ బుక్ కలిగిన అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న చిన్న కోడె పిల్లలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు సంబంధిత పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తదితర పత్రాలతో గోశాలకు రావాలని, కోడె పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణను సక్రమంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొన్న

**-రాష్ట్ర నాయకులు శ్రీ ఎడవల్లి క్రిష్ణ**
**- పొంగులేటి,మహేష్ కుమార్ గౌడ్ మల్లు భట్టి విక్రమార్కలను సన్మానించిన ఎడవల్లి క్రిష్ణ**



**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న,బునియాది కార్యకర్త సమ్మేళన్నా,కార్యక్రమాన్ని శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి,పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ, పాల్గొన్నారు ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిపిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిపిన వన మహోత్సవ కార్యక్రమంలో,ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు,ఎడవల్లి క్రిష్ణ, పాల్గొన్నారు. మల్లు భట్టి విక్రమార్క ని మంత్రి పొంగులేటిని,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన ఎడవల్లి క్రిష్ణ, పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,లను శాలువా బొకేలతో ఎడవల్లి క్రిష్ణ, తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమాల్లోపాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ నూకల రంగారావు. ఐ ఎన్ టి యు సి. నాయకులు ఎంఏ. జలీల్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ , చింతా నాగరాజు ,సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ షేక్ షఫీ , హెచ్ మధు , రాంబాబు గారు,పాల్వంచ పట్టణ వైస్ ప్రెసిడెంట్ భార్గవ్ ,రాములు నాయక్ ,మజీద్ ,బీసీ సెల్ కట్టా సోమయ్య , ఇమనియల్ , మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత ప్రపంచం కోసం ప్రజల్లో అవగాహన అవసరం

**- డాక్టర్ దుర్గాభవాని**





**పినపాక,మే 31(తెలంగాణ పత్రిక)**పొగాకు దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి, ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటామని పిరపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ దుర్గాభవాని, మధు తెలిపారు. శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను పొగాకు నుంచి రక్షించడానికి ఏమి చేయాలో అవగాహన పెంచడమే ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. 1987 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు రహిత ప్రపంచం కోసం ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తోందని తెలిపారు. పొగాకు సేవించేవారి వల్ల వారితో కలిసి జీవించే వారి ప్రాణాలూ ప్రమాదంలో పడతాయన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**- మొక్క నాటిన మీనాక్షి నటరాజన్**





**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 31).** పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త సూరారం అభయాంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా శిఖర యంత్ర ప్రతిష్టా మహోత్సవము

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**





**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని కొత్త సూరారం గ్రామంలోని,శ్రీ అభయాంజనేయ స్వామి, దేవాలయంలో అత్యంత వైభవంగా జీవద్వజ, శికర యంత్ర ప్రతిష్టా మహోత్సవ,పూజలను నిర్వహించారు. ప్రముఖ పూజారి కందాల సింహాద్రి ఆనంద్ కుమార్ ఆచార్యులు, ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన పూజలు ప్రారంభించి చివరి రోజు శనివారం హోమములు,,రత్నాన్యాసం, బీజాన్యాసము, యంత్రాన్యాసములులి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల శాంతి కళ్యాణం జరిపించారు. ఈ పూజా కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని పూజలు చేశారు. సుమారు 5000 మందికి అన్నదానం. ఈ సందర్భంగా సుమారు 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు,కొత్వాల, ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, సొసైటీ డైరెక్టర్ భూక్య కిషన్, బానోత్ బీమా, గుగులోత్ రాందాస్, వాంకుడోత్ దేవా, మాలోత్ విజయ, భూక్య రవీందర్, కారం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు,

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- మండల వ్యవసాయ అధికారి జావీద్**





**(తెలంగాణ పత్రిక రేగోడు మే 31)..** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జావిద్ అన్నారు. శనివారం మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జావిద్ తనిఖీ చేసి విత్తనాల ప్యాకెట్లను ఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆమోదిత విత్తనాలను అమ్మాలని రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదును ఇవ్వాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు సూచించారు. గడువు ముగిసిన పురుగుమందులు విత్తనాలు గాని ఎరువులు కానీ అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దుకాణం ఎదుట స్టాక్ ధరల విత్తనాల వివరాలు తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆమ్మకాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఫర్టిలైజర్ దుకాణదారులకు తెలిపారు.

## హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**- పాల్గొన్న మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 31)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జ్ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి, కాంగ్రెస్, నాయకులు,కార్యకర్తలు,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పార్టీల నాయకులు యువజన కాంగ్రెస్ బిజెపి నాయకులు సింగిల్ విండో పాలకవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ : తహసిల్దార్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక)**చౌక ధర దుకాణాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం ఒకేసారి మూడు నెలల కోటాను పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత తెలిపారు. శనివారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి తీసుకెళ్లేందుకు లబ్ధిదారులు అందుకు అవసరమైన సంచులను రేషన్ షాపు వద్దకు తీసుకెళ్లాలని ,డీలర్లు ఈ విషయాన్ని ప్రచారం చేయాలని చెప్పారు. ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేపడుతున్న విషయాన్ని రేషన్ కార్డు దారులకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద ఏర్పాటు చేయాల్సిన ఫ్లెక్సీని డీలర్లకు అందజేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అవినీతి పరుల గుండెల్లో రైళ్లు పరుగులు పెట్టిస్తున్న ఏసీపీ డిఎస్పి వై రమేష్

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 31).** ఏసీబీడిఎస్పీ రమేష్ కు నగదు రివార్డ్ అందజేసిన ఏసీబీడిజి పీ విజయకుమార్కొత్తగూడెం: ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తూ ఉమ్మడి జిల్లా లో అత్యధిక అవినీతి కేసుల్లో అరెస్టు చేసినందుకు ఏసీబీ డీజీపీ విజయ్ కుమార్ నుండి ఉమ్మడి జిల్లా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ కు క్యాష్ రివార్డు దక్కింది.



# రాణి అహిల్య బాయి హెూల్కర్ త్రి శత జయంతి వేడుకలు

**హుజురాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక)**రాణి అహిల్య బాయి హెూల్కర్ త్రి శత జయంతి ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని చేనేత సంఘాన్ని సందర్శించిన బిజెపి జమ్మికుంట పట్టణ నాయకులు కార్యకర్తలు.గొప్ప పరిపాలనాదక్షురాలు – హిందూ మందిరాల పునర్నిర్మాత 'మాతా అహిల్యాభాయి హెూల్కర్' ఆహిల్యాభాయి రాజకుటుంబంలో జన్మించలేదు, ఆమె 31 మే 1725 మహారాష్ట్రలోని అహమ్మద్ నగర్ వద్ద చోండి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె తల్లి సుశీలా షిండే, తండ్రి మంకోజీ షిండే. ఆమెకు గల భక్తి,నిర్భీకత చూసి మల్హర్ రావు హెూల్కర్ ఆమెను తన కుమారుడు ఖండేరావు హెూల్కర్ కిచ్చి వివాహం చేశాడు.అప్పుడు ఆమె వయస్సు 10 సం.లు కాగా పెళ్లి కొడుకు వయస్సు 12 సం.లు.ఆమె అలా రాజకుటుంబం లోకి ప్రవేశించింది. అయినా ఆమెలో అహంకారం ప్రవేశించ లేదు. యుద్ధ విద్యలు, ప్రజా పాలనావిద్యలు నేర్చింది.వరుసగా పిడుగుపాటు ఘటనలుభర్త ఖండేరావు 1754లో, తండ్రివంటి మామ మల్హర్ రావు 1766లో, కుమారుడు మలేరావు 1766,లో కుమార్తె ముక్తా బాయి. ఇలా ముఖ్యులందరూ అకాలంగా తనువు చాలించారు. ఈ పిడుగుపాటు ఘటనలతో తను కృంగి పోలేదు. 16యేండ్ల కుమారుణ్ణి కోల్పోయిన ఆమె 1767 లో సింహాసనం ఎక్కింది. శివ భక్తురాలుగా శివుని ప్రతినిధిగా పరిపాలన చేపట్టింది.ఉదార స్వభావం ఆమె ప్రవృత్తి అప్పుడు పేష్వా మాధ్యమంగా రాజ్యపాలన జరుగుతుండేది. వారి ద్వారా ఆమె మామగారు మాళ్వా ప్రాంతానికి సుబేదార్ గా ప్రకటింపబడ్డాడు. ఒక సమయంలో పేష్వా ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. ఆమె మామ తో, " మనం వారి వల్ల సుబేదార్ అయ్యాం. నేడు పేష్వాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. వారు అప్పుల్లో దిగబడితే మనం ఎలా బాగుంటాం?" అని వారి వద్ద గతంలో తీసుకున్న అప్పును తీర్చివేసింది. ఇదీ ఆమె ఉదారతగొప్ప సంస్కరణ వాది మహిళలకు విద్య, భర్తను కోల్పోయిన మహిళలకు భర్త ఆస్తిపై హక్కు, పునర్వివాహం చేసుకునే అవకాశం, బాల్య వివాహాల పట్ల ఆంక్షలు. ఇలా ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్య ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ప్రజారంజకంగా పాలించింది. సామాన్యులు తమ గోడు చెప్పుకోడానికి ఆమె కోట తలుపులు ఎప్పుడూ తీసే ఉండేవి.వీరవనిత తన రాజ్యం పైకి ఇతరులు దాడికి వస్తే గుర్రమెక్కి, ఖడ్గం చేతపట్టి రణరంగంలో స్వయంగా నేతృత్వం వహించిన ధీరవనిత. వారి మామ వెంట అనేక యుద్ధాలకు వెళ్లి, యుద్ధవిద్య లో నైపుణ్యం సంపాదించింది. ముఖ్యంగా గెరిల్లా యుద్ధవిద్య లో ఆరితేరింది.1783లో జైపూరు రాజ కుటుంబానికి చెందిన చంద్రావత్ ను అణిచి వేయడంలో ఆమె చూపిన యుద్ధ నైపుణ్యాలను స్వయంగా 'నానా ఫడ్నవీస్'పొగుడుతూ ఆనాడు పూనాలో గాలిలో శతఘ్నులను పేల్చాడు.హిందూధర్మ పునరుజ్జీవనానికి కృషి ప్రజా ధనంతో కాక,తన స్త్రీ ధనంతో విదేశీ పాలకుల వల్ల ధ్వంసమయిన దేశ వ్యాప్తంగా 82 చోట్ల మందిరాలను సోమనాథం, రామేశ్వరం,కాశీ, గయ, పూరి, శ్రీశైలం, నేపాల్ జనక్పూర్లో జానకి మందిర్ ఇలా అనేక మందిరాలను పునర్నిర్మాణం చేసింది. అన్నదాన సత్రాలను కట్టించింది.ఉపాధి కల్పనకు కొత్త ప్రయోగాలు ఉపాధి కల్పన,పశుపాలన, వ్యవసాయం కొరకు నూతన చెరువుల నిర్మాణం,నీటి నిల్వకు ట్యాంక్ లు,నదులపై ఘాట్ లను నిర్మించింది. ప్రజలకు నీటి వసతులు కల్పించింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు: వస్త్ర పరిశ్రమ, పట్టుపరిశ్రమ, ఉత్పత్తుల అమ్మకాలకు వ్యాపార కేంద్రాల ఏర్పాటు, ఇలా అనేక వ్యాపారాలను ముందు చూపుతో ప్రోత్సహించింది. ఆమె ముఖ్య పట్టణం మహేశ్వరం చీరలు అంటే ఇప్పటికి మంచి పేరే ఉందిగిరిజన తెగలతో స్నేహ హస్తం వారి అభివృద్ధికి నూతన ప్రయోగాలు బిల్లులు,గోండులు వంటి గిరిజనులకు భూములను ఇచ్చి వారిని వ్యవసాయం వైపు మళ్లించింది. వారితో స్నేహం చేసింది. అటవీ ప్రాంతంలో ప్రజలకు దారి చూపుతూ ఉండే బిల్లులకు ప్రజల నుండి భిల్ కావడి వంటి పన్నును వారు సేకరించుకునేట్లు ప్రోత్సహించింది.ఆ ఆదాయంతో గిరిజన ప్రాంతాల్లో రోడ్లు,అభివృద్ధి పథకాలు చేపట్టింది. గిరిజన మహిళలు చీరలు చేయడానికి ప్రోత్సహించి గిరిజన మహిళల ఆర్థిక స్వయం ఉపాధికి నూతన బాటలు వేసింది.పొగడ్తలకు ఆమడదూరం ప్రజాపాలన చేస్తున్న రాజ కుటుంబంలో ఉన్నా అత్యంత నిరాడంబర జీవితం గడిపింది.సాహిత్య కారులకు,సాహిత్య రక్షణకు అండగా సాధారణంగా కవులు రాజులను పొగిడి ధన సేకరణ చేసుకుంటూ ఉంటారు.కవులు ఆమెను పొగుడుతూ కవిత్వం రాయడాన్ని ఆమె అంగీకరించేది కాదు. నన్ను పొగుడుతూ కవిత్వం చెబితే మీకు ఆదాయం ఉండదు. ఆ శివుడిని పొగడండి లేదా దేశాన్ని కాపాడుతున్న సైనికులను పొగుడుతూ కవిత్వం వ్రాయండి. మీకు ధనం ఇస్తాను" అనేది. ఇది ఆమె స్వభావం.అనేక అరుదైన ప్రాచీన మత గ్రంథాలను, వ్రాత ప్రతులను సేకరించింది.ఆమె పాలనలో 15 నూతన చట్టాలను చేసింది.అదవుల నరికివేతను నిషేధించింది,ఆదాయం ఇచ్చే చెట్లను నాటించింది. త్రాగుడును నిషేధించింది, వరకట్నాన్ని నిషేధించింది. ఆమె పరిపాలనా వ్యవస్థలో అవినీతికి తావులేదు. న్యాయపాలనకు, ప్రజా పాలనకు ఆమె ప్రతీక. తన రాజ్యంలో అన్ని కులాలు,మతాల ప్రజల పట్ల సమ భావంతో వ్యవహరించింది. కనుకనే టిప్పుసుల్తాన్ వంటి ముస్లిం రాజులు సైతం ఆమె ధార్మిక నిర్మాణాలకు అడ్డు చెప్పలేక పోయారు. ఆమె సంస్థానంలో దేశంలోని 13 రాజ్యాలకు చెందిన ప్రతినిధులు ఉండేవారు. చుట్టు ప్రక్కల 13 రాజ్యాలలో ఆమె రాజ్యపు ప్రతినిధులు ఉన్నారు. వివిధ రాజులతో మిత్రత్వం దారి చూపింది. కనుకనే దేశ వ్యాప్తంగా వివిధ రాజుల రాజ్యాలలో 82 చోట్ల హిందూ దేవాలయాలను పునర్నిర్మాణం చేయగలిగింది. శివాజీ గొప్పయోధుడు,గొప్ప పరిపాలకుడు. వారు చిన్న వయస్సులోనే తనువు చాలించారు.శివాజీ పూర్తి చేయలేక పోయిన పనులను ప్రధానంగా విదేశీ పాలకుల వల్ల విధ్వంసం అయిన 82 మందిరాల పునర్నిర్మాణ పనులను అహల్యా భాయి పూర్తిచేసారు.ఆమె గొప్ప భక్తురాలు.సమగ్ర పట్టణ అభివృద్ధికి నమూనా మహేశ్వర్ తన ముఖ్య



పట్టణంగా ఇండోర్ కు దూరంగా నర్మదా నదీ తీరాన మహేశ్వర్ అనే ఒక గ్రామాన్ని ముఖ్య పట్టణంగా నూతనంగా నిర్మించింది. ఆ ముఖ్య పట్టణం సమగ్ర పట్టణాభివృద్ధి యోజనకు ఆమెను ధార్మిక ప్రవృత్తి కల్గిన పరిపాలకురాలి గా పాశ్చాత్య చరిత్రకారులు కొనియాడారు.ఆమె జన్మించి 300 సం.లు అయింది.అయినా ఆమెను భగవద్గీతలో పేర్కొన్నట్లు కర్మయోగిగా, మాతృత్వంతో నిండిన రాణిగా పేర్కొనడం సముచితం.మే 31, 2024 నుండి ఒక సంవత్సరం పాటు 300వ జయంతి ఉత్సవాలు ఆమె జయంతి ఉత్సవాల ద్వారా మన దేశంలోని సాధారణ మహిళలలో దాగిఉన్న అసాధారణ సామర్థ్యాలను మన ప్రజానీకానికి, ప్రపంచానికి తెలియ చేద్దాం! చరిత్రకారులు ఆమెకు చరిత్రలో తగు స్థానం కల్పించలేదు. 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె చేసిన గొప్ప పనులను ప్రజలకు తెలియచేసి చరిత్రలో ఆమెకు సరైన స్థానం మనం కల్పించాలి. ఆమెకు అనేక కలలు, లక్ష్యాలున్నాయి. పూర్తికాని ఆ లక్ష్యాలను మనం చేసి చూపడమే ఆమెకు నిజమైన నివాళి. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మహిళ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, మొట్టె అనిత, కొండ్ర సులోచన, కేశపల్లి శ్రావణి, పల్లెపు రవి, కొండ్ర నగేష్, ఎదులాపురం అశోక్, యాంసాని సమ్మయ్య, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల పట్ల గురుకుల సెక్రెటరీ వైఖరీ దుర్మార్గం

**- అనుచిత వ్యాఖ్యలు చేసిన గురుకుల సెక్రెటరీని పదవినుండి తొలగించాలి**

**-పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**

**హుజురాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక)**పేద, దళిత విద్యార్థులపై వివక్ష చూపుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సాంఘీక సంక్షేమ గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణీ ని వెంటనే గురుకుల సెక్రెటరీ పదవినుండి తొలగించాలని పిడిఎస్యుజిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల రాష్ట్ర సెక్రెటరీ అలుగు వర్షిణీ గురుకుల విద్యార్థులపై అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను బాత్రూంలు క్లీన్ చేసుకోవాలని, వంట చేసుకోవాలని, ఊడ్చుకొని తూడ్చుకోవాలని ఒక ఐఎఎస్ అధికారి గురుకుల సెక్రెటరీ వర్షిణి వ్యాఖ్యలను పిడిఎస్యు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాము . ఎవరైనా పిల్లల పక్షాన తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారి పిల్లలకు షోకాజ్ నోటీస్లు ఇస్తారా..? 40 సంవత్సరాల సోషల్ వెల్ఫేర్ గురుకుల చరిత్రలో ఇంతటి మానవత్వం లేని సెక్రెటరీని ఎక్కడ కూడా చూడలేదని దుయ్యబట్టారు. దళిత విద్యార్థులకు గతంలో కంటే మెరుగైన విద్యను అందించాలని ఐఎఎస్ అధికారిగా గురుకుల సెక్రెటరీని నియమిస్తే ఇంత వివక్షత చూపుతారా అని ప్రశ్నించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కస్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద, దళిత విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే మహనీయులు మేధావులు ఆలోచనచేసి గురుకులాలను ఏర్పాటుచేశారని కొనియాడారు. గురుకులాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కు ధీటుగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. గురుకుల సెక్రెటరీగా అలుగు వర్షిణీ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలను బ్రష్టుపట్టించే విధంగా వివాస్పద నిర్ణయాలు తీసుకోవడం, వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయన్నారు. అందులో విద్యార్థులు లేరనే సాకుతో రాష్ట్ర వ్యాప్తంగా 12 గురుకుల ఇంటర్ కళాశాలలను తొలగించి సుమారు వెయ్యిమంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. గురుకులాల్లో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న ల్యాబ్ అటెండర్స్ కు ఏప్రిల్, మే నెలల జీతాలు ఇవ్వలేదు, ఎలక్ట్రీషన్లకు జీతాలు ఇవ్వకుండానే నిర్థాక్షణ్యంగా తొలగించారు. తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్న ఏసీటీలకు ఏప్రిల్ జీతాలు ఇవ్వకుండా తొలగించారు. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపింగ్, శానిటేషన్ వర్కర్స్కు బిల్లులు ఇవ్వకుండానే తొలగించారు. తాత్కాలిక, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఏప్రిల్ నెల జీతాలు ఇవ్వలేదు. గత నాలుగు నెలలుగా కాంట్రాక్టర్లకు(స్వీపింగ్, చికెన్, మటన్, కూరగాయలు, పండ్లు, క్యాటరింగ్, కిరాణం) బిల్లులు ఇవ్వలేదు. గురుకుల విద్యార్థినులకు




గత 3 నెలలుగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా మహిళా పాఠశాలలు, ఎక్కడా లేని విధంగా కళాశాలలో పురుష సిబ్బంది ఉండొద్దని ఆదర్స్ జారీచేయడం కూడా వివాదస్పద గురుకుల సెక్రెటరీ తీసుకున్న వివాదస్పద నిర్ణయాలే వీటన్నిటికి కారణమని గురుకుల పేరెంట్స్ కమిటీలు, గురుకుల యూనియన్లు కూడా ఆరోపిస్తున్నాయని వివరించారు. వెంటనే గురుకుల సెక్రెటరీ ని తొలగించి గతంలో మాదిరిగానే గురుకుల విద్యాలయాలను కొనసాగించాలని, తొలగించిన నిరుద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు, అభిలాష్, జీవన్ రాఘవేందర్, రాజు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు సేవిస్తే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది ఇన్చార్జి జడ్జి



**సంగారెడ్డి మే 31 (తెలంగాణ పత్రిక)** న్యూస్ ప్రతి నిధి.....పొగాకు సేవించడం వల్ల సిగరెట్లు తాగడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని జిల్లా ఇన్చార్జి జడ్జి కృష్ణారెడ్డి అన్నారు. సంగారెడ్డి లోని జిల్లా కోర్టులో పొగాకు వ్యతిరేక దినోత్సవం సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పొగాకు ఎక్కువగా సేవించడం వల్ల ఊపిరితిత్తులు పాడవుతాయని తెలిపారు. ఊపిరితిత్తులతో సహా గుండె వంటి సమస్యలు మరియు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయని అలాంటప్పుడు పొగాకును నిషేధించాలని ఆయన తెలపడం జరిగినది. సమాజంలో ఎక్కువ శాతం పొగాకు తగ్గిస్తే ఈ యొక్క వ్యాధి నుంచి కాపాడుకునే అవకాశం ఉందని ఆయన తెలపడం జరిగినది. సమావేశంలో ఇన్చార్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తేజ్ కార్తీక్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# స్థానిక యువతకు ఉపాధి కల్పించని పరిశ్రమలు అవసరమా? ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నరోత్తం

**జహీరాబాద్ (ప్రతినిధి మే 31(తెలంగాణ పత్రిక)**జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం 50వరకు పరిశ్రమలు ఉన్నాయి అందులో ముఖ్యమైనవి మహీంద్రా%ద%మహీంద్రా,దిగ్వాల్ పిరామిల్,రాక్ వూల్,ఎవిస్టీ,గిరిధర్ ఎక్స్ ప్లోజన్స్,హాట్ సన్, మరియు కొత్తగా వచ్చేవి నిమ్జ్,ఇండస్ట్రియల్ పార్క్,వాలా ఉన్నాయి.ఒక ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయంటే అక్కడ ఉన్న భూముల ధరలు,ఆ ప్రాంతంలో ప్రజా జీవనానికి అవసరమయ్యే కనీస ఖర్చులు పెరిగిపోతాయి,నియోజకవర్గంలో యువతకు ఉపాధి,ఉద్యోగాలు అయితే రాలేదు కాని అన్నిటి ధరలు పెరిగిపోయాయి.ఒక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం చాలా రాయితీలు ఇస్తుంది అవి తక్కువ ధరలకు భూములు,నీరు,విద్యుత్,పెట్టుబడి పై రాయితీలు,ట్యాక్స్ మినహాయింపు,రోడ్డు రవాణా సౌకర్యం మొదలైనవి కల్పిస్తారు,అందుకు స్థానిక పరిశ్రమలలో నైపుణ్యం లేని యువతకు 70% నుండి 80% మరియు నైపుణ్యం ఉన్న యువతకు 50% నుండి 60% స్థానికులనే భర్తీ చేయాల్సి ఉంటుంది కానీ నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలలో ఎక్కడా కూడా స్థానికులకు ప్రాధాన్యత నిచ్చింది మాత్రం అంతంత మాత్రమే స్థానిక యువత ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్నారు,దిగ్వాల్ రసాయన కర్మాగారం వల్ల ప్రజలకు ఉపాధి లేదు కానీ త్రాగడానికి నీరు దొరికే పరిస్థితి లేదు,చిలమామిడి శివారులో గల గిరిధర్ ఎక్స్ ప్లోర్ వల్ల చుట్టు ప్రక్కల ఇండ్లు కూలిపోయే పరిస్థితి, గోవిందపూర్ లో గల హాట్ సన్ పరిశ్రమలో దైరీకి సంబంధించి ఉత్పత్తి అవుతాయి కానీ దానికి కావాల్సిన పాలను ఎక్కడో బయటి నుండి తెప్పించుకుంటున్నారు ఉద్యోగాలు చూస్తే నైపుణ్యం గల వారు అంతా తమిళనాడు వారే నైపుణ్యం లేని వారిని యుపి,బీహార్,వారిని తీసుకున్నారు దీనిపై ఆరా తీసుకుందామంటే అక్కడ అధికారులు కనీసం మాట్లాడటానికి కూడా సిద్ధంగా లేరు, నియోజకవర్గంలో సుమారు 2లక్షల 80 వేల మంది యువత ఉన్నారు వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది కానీ అది మర్చిపోయారు.వీటన్నిటిని బట్టి చూస్తే ఈ పరిశ్రమల వల్ల స్థానిక యువతకు ఉపాధి దొరకాలేదు కాని కాలుష్యం కనీస వసతుల ధరలు పెరిగిపోయాయి మరియు ఇక్కడి సంపదను ఇతరులు కొల్లగొట్టుకుపోతున్నారు దీనిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు/ ప్రభుత్వంపై ఉన్నది కానీ ప్రభుత్వం అది మర్చిపోయింది.పరిశ్రమల యాజమాన్యాలు ఇప్పటికైనా



స్పందించి స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ ఉద్యోగాలు కల్పించాలి లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం, స్థానిక యువత మొత్తం దీన్ని అర్థం చేసుకొని ప్రతిఘటించాల్సిన బాధ్యత యువతపై ఉన్నది త్వరలో ఉద్యమించి ఈ అన్యాయాన్ని అరికట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ శికారి గోపాల్ శ్రీనివాస్ లు ఉన్నారు

## సీపీఐ ఊరుకొండ మండల కార్యదర్శిగా దార దాసు ఎన్నిక

**ఊరుకొండ మే 31 (తెలంగాణ పత్రిక)** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఊరుకొండ మండల కార్యదర్శిగా దార దాసును ఏక గ్రీవంగా ఎన్నిక చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 29న కల్వకుర్తి పట్టణంలో జరిగిన సీపీఐ 3వ మహాసభల్లో ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఊరుకొండ మండలంలో



సీపీఐ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేసి గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగుర వేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో మండల కార్యదర్శి పదవి ఇచ్చిన సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొన్న

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- పొంగులేటి,మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన కొత్వాల**

**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదవరోజు కార్యకర్తల సమ్మేళన్, కార్యక్రమాన్ని శనివారం,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి,పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో,ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు కొత్వాల, పాల్గొన్నారు. మంత్రి పొంగులేటిని,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన కొత్వాల, పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి



ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, లను శాలువా బొకేలతో కొత్వాల, తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి,వైఎంకటేశ్వర్లు( ఏడీఈ), కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత రెడ్డి, మాలోత్ కోటి నాయక్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ మహోత్సవం





**యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక)**యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహిళా శిశు,వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.నరసింహ రావు ఆధ్వర్యం లో బాలసదనము నందు ఉన్న అనాథ బాలికకు నూతన నూతన వస్త్ర అలంకరణ శుభకార్యమును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి ఆర్ డి ఓ కృష్ణారెడ్డి రెడ్డి సి డబ్ల్యు సి చైర్మన్ బండారు జయశ్రీ ,సభ్యులు ,మల్లేశం,శివరాజు,ఇస్తారి,ఆశ ప్రోగ్రాం ఆఫీసర్ వీణ,కోఆర్డినేటర్ సత్యవతి సీడీపీఓ లు శైలజ వెంకటరమణ .స్వరాజ్యం. జ్యోత్స్న, బి ఆర్ బి కో–ఆర్డినేటర్ అనంత లక్ష్మీ ,డి సి పి ఓ కవిత .యశోద.బాలసదనం సుపరిండెంట్ సరిత సఖి సిబ్బంది,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది,జిల్లా విద్యా శాఖ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొని చిరంజీవి రేణుకను ఆశీర్వదించారు.

# జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



**- జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.**

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 31జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు..



వీణవంక ప్రతినిధి, మే 31( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలోఅర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అతిథి డెవలపర్స్ అధినేత కాంగ్రెస్ పార్టీ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అన్నారు. వీణవంక మండలంలోని ఎల్బాక, గ్రామానికి చెందిన నల్లగొండ భాగ్యమ్మ, పిల్లి పద్మ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల హేమత్, ఉండాడి పోచమ్మ వీరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, శనివారం రోజున భూమి పూజ చేశారు విడుదలవారీగా ఇందిరమ్మ ఇల్లు అర్హులకు అందుతాయని, ఎవ్వరు అధర్యపడొద్దన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, వీణవంక యూత్ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, ఎల్బాక గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లోకమాత అహిల్యా బాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు



ఇల్లంతకుంట మే 31 తెలంగాణ పత్రికహోఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలోహోలోకమాత అహిల్యా బాయ్ హెూల్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ భారత దేశంలో మహిళల కు ఇచ్చే ప్రాధాన్యత మహిళా శక్తిహోలోకమాత దేవి అహిల్యా బాయి హెూల్కర్ద్వారా నిరూపితమైందని అన్నారు.విదేశీ పాలకుల చేతిలో ధ్వంసమైన దేవాలయాలను పునర్నిర్మించారని, ఆమె గొప్ప పరిపాలనదక్షురాలితో పాటు గొప్ప దైవ భక్తురాలని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలోహోజిల్లా కౌన్సిల్ నెంబర్ బత్తిని సాయ గౌడ్ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ మామిడి హరీష్ భూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్ క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్హోలంకోజి చంద్రం కార్యకర్తలు ఏగుర్ల మల్లేశం అక్షయ్ పాల్గొన్నారు

# ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**- ఆరోగ్యమే మహాభాగ్యం మత్తు పదార్థాలకు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి...**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 31 :- అదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ క్యాంపు నిర్వహించారు ఇందులో పాల్గొన్న 15 మంది దంత వైద్యులు ఉన్నారు.పొగాకు, గుట్కా, ఖైనీ, సిగరెట్ లాంటి టొబాకో ఉత్పత్తుల వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంది.వైద్య పరీక్షలను చేయించుకున్న 200 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు.ప్రపంచ టొబాకో నిరోధక దినోత్సవం లో భాగంగా... శనివారం రోజునా ఉదయం స్థానిక పోలీస్ హెడ్ కోటర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సమక్షంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆదిలాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు దంత వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ టొబాకో వల్ల జీవితాలు నాశనం అవుతాయని తెలియజేస్తూ, టొబాకో మరియు వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల మరియు సిగరెట్, గుట్కా, జర్దా వంటి ఉత్పత్తులు వల్ల క్యాన్సర్, గుండెపోటు, శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతాయి. సిబ్బంది స్వీయ నియంత్రణ క్రమశిక్షణను కలిగి ఉంటూ టొబాకో ఉత్పత్తులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ దంత వైద్య పరీక్షలు నందు జిల్లా లోని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో 15 మంది డాక్టర్ల బృందం ఉదయం ఏడు గంటల 15 నిమిషాల నుండి వైద్య పరీక్షలను 200 మంది సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు నిర్వహించడం జరిగింది. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు సూచించినటువంటి మందులను సిబ్బందికి ఉచితంగా అందజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి వారం రిమ్స్ ఆసుపత్రి రెండు నుండి మూడు వ్యక్తుల నోటి క్యాన్సర్ సర్జరీలు జరుగుతాయనే విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. యువత ప్రజలు టొబాకో ఉత్పత్తుల మోసపూరిత ప్రకటనలో, వివిధ రకాల ఫ్లేవర్లతో ప్రజలను ఆకర్షించే విధంగా ఉండే ఉత్పత్తులను తయారు చేస్తూ ఉన్నందున ప్రజలు మోసపోకుండా జాగ్రత్తలు వహిస్తూ ఉత్పత్తులను నిషేధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐ లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సభ్యులు డాక్టర్లు అధ్యక్షుడు: డా. జి. సాయిరామ్, ప్రధాన కార్యదర్శి: డా. చిన్మయ్ వాజే, కోశాధికారి డి. సజీవ్, సభ్యులు డాక్టర్లు దీపికా, అమూల్య, భావన, కావ్య నాయక్, ఆనంద్, సమియుద్దీన్, విశాల్ అడే, నిఖిల్ రెడ్డి, ఈ. భర్గవ్ కృష్ణ, రామకృష్ణ రెడ్డి, అరుణ్ బడవత్, రాహుల్ నాయక్ ,కిరణ్ పవార్డా, సంతోష్ పోలీసు సిబ్బంది తదితరులు



పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అభినయకు గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం అందజేత

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రికగ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ నిర్మల్ వారు ,లక్ష్మణచాంద మండలం లోని నర్సాపూర్ చందిన అభినయన ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినయనుజాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అభినయకు గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం అందజేతగ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ నిర్మల్ వారు ,లక్ష్మణచాంద మండలం లోని నర్సాపూర్ చందిన అభినయన ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినయను ఘనంగా సన్మానించారు ఆమె కస్తూర్బాపాఠశాల సోన్ పదవ తరగతి పూర్తిచేసింది. జూన్ 4 నుండి 7 వరకు గోవా లో జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్ - 17 బాలికల బాక్సింగ్ పోటీల్లో అభినయ ప్రాతినిధ్యం వహించనుంది.గోవా వెళ్ళాడని ప్రయాణ ఖర్చులను విద్యార్థిని అభినయకు గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ డైరెక్టర్ కదరి నరేష్, శ్రీనివాస్. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి తల్లి దండ్రులకు మరియు మన నిర్మల్ జిల్లాకు మంచి పేరు తేవలని మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్ సి ఆర్ పి సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు ఘనంగా సన్మానించారు. జూన్ 4 నుండి 7 వరకు గోవా లో జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్ - 17 బాలికల బాక్సింగ్ పోటీల్లో అభినయ ప్రాతినిధ్యం వహించనుంది.గోవా వెళ్ళాడని ప్రయాణ ఖర్చులను విద్యార్థిని అభినయకు గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ డైరెక్టర్ కడారి నరేష్ . 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ



కనబరచి తల్లి దండ్రులకు మరియు మన నిర్మల్ జిల్లాకు మంచి పేరు తేవలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్ సి ఆర్ పి ఎస్ సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన రూరల్ ఎస్సై మారుతి

**- సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకం.**

వేములవాడ రూరల్, మే,31, తెలంగాణ పత్రిక.42 సంవత్సరాల విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని ఈ రోజు పదవీ విరమణ పొందుతున్న వేములవాడ రూరల్ స్టేషన్ ఎస్.ఐ మారుతి శాలువా పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసి శు భాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో అందించిన సేవలు భవిష్యత్ తారాల వారికి స్ఫూర్తిదాయకమని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# శోభాయమానంగా శ్రీనివాసుడికి వసంతోత్సవ సేవ







**- అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక)అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశు లైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి...



**- యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె కిష్టన్న, వి అశోక్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 31 :-తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె కిష్టన్న, వి అశోక్ లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుటకై టిఎస్ యూటీఎఫ్ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచార జాతాలో భాగంగా శనివారం రోజు ఇచ్చోడ మండల కేంద్రములో వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలకు అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా అవసరమైన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇ శివన్న, యం శ్యాం సుందర్, సోషల్ మీడియా కన్వీనర్ కె శంకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ గణేష్, యం మహెందర్, ఓ అశోక్, ఎ శివన్న, యం రాజెందర్ తదితరులు పాల్గొన్నారు...

# నో టొబాకో పై అవగాహన ర్యాలీ తీసిన జిల్లా వైద్యాధికారి

ఏటూరునాగారం(ములుగు) మే31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్బీతెలంగాణ రాష్ట్ర కుటుంబ సంక్షేమ మరియు నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కమిషనర్ ఆదేశానుసారం రోజు వరల్డ్ నోటుబాకో ర్యాలీని ప్రధాన ఆస్పత్రి ములుగు నుండి బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ప్రజలలో "నోబిటుబాకో" ఆలోచన కలిగించి గుట్కా, తంబాకు, సిగరెట్ బీడీ లాంటివి కి ప్రజలను దూరంగా ఉంచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని, భారతదేశంలో మూడు లక్షల పైచిలుకు మరణాలు కేవలం పొగ త్రాగడం వలనె సంభవిస్తున్నాయని, పొగాకులో ఉండే నికోటిన్ అనే పదార్థము మెదడుపై పనిచేసి మత్తు బానిసలుగా గురవుతున్నారని తెలిపారు. గుట్కా, తంబాకు ,సిగరెట్, బీడీ పొగ ఉత్పత్తులలో ఉత్పత్తులలో 69 రకాల క్యాన్సర్ కారక రసాయనాలు ఉంటాయని అవి వాడడం వలన లంగ్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్ లు వస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం వలన తాగే వ్యక్తితో పాటు ఇతరులకు కూడా ఈ అనర్థాలు సంభవిస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో బస్టాండ్లలో రైల్వేస్టేషన్లో సినిమా హాల్లో మార్కెట్లలో విద్యాసంస్థలలో మరియు



ఆసుపత్రుల వంటి ప్రదేశాలలో పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు వాడడం చట్టరీత్యా నేరమని అది ఉల్లంఘించిన వారిపై రెండు వేల రూపాయల జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని తెలిపారు. అనంతరం పొగాకు దూరంగా ఉందాంబి ఆరోగ్యంగా జీవిద్దాం, గుట్కాలు తినొద్దుబి ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు ,పొగాకు వాడొద్దుబి క్యాన్సర్కు గురి కావొద్దు, అనే నినాదాలతో పాటు సమాజంలో ని ప్రజలను పొగాకు దూరంగా



ఉంచుతామని ప్రతిజ్ఞ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నాగ్ అన్వేష్ డెమో సంపత్ డిపి ఏమో సాంబయ్య, ఎన్సిడి కోఆర్డినేటర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు రాయిని గూడెం దేవేందర్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య మరియు వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంపై అవగాహన సదస్సు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక )జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యదాద్రి- భువనగిరి ఆధ్వర్యములో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యాక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి,ఇంచార్జి అధ్యక్షులు,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముక్తిదా మాట్లాడుతూ..అందరూ ముఖ్యంగా యువత పొగత్రాగుడుకు బానిసలు కాకూడదని,వారి శక్తి, విజ్ఞానం దేశ సంపదని,సరదాగా అలవాటు చేసుకుంటే అది ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపి బహిర్గత ధూమపానం నిషేధింపబడిందని, దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమే అని,పొగాకును అందరు విడనాడాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలి అని తెలిపారు.అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జి కార్యదర్శి ఎన్. శ్యామసుందర్ మాట్లాడుతూ పొగ త్రాగటం ఒక మానసిక రుగ్మతని, దీనిని మానివేయాలంటే తమకు తామే కౌన్సిలింగ్ చేసుకొని పొగ త్రాగే అలవాటు స్వయంగా మానుకోవాలని,పొగ త్రాగుట వలన అనారోగ్యం పాలై తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని జీవితమే నష్ట పోవాల్సి వస్తుందని తెలిపారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి. స్వాతి మాట్లాడుతూ పొగాకుకు బానిసలు కాకూడదని ముఖ్యంగా కాలేజీ విద్యార్థులకు,గ్రామీణ, పట్టణ వాసులలోని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి పొగాకు మాన్పించటంలో కృషి చేయాలని తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లా మానసిక ఆరోగ్య కార్యాక్రమ అధికారి డా. ప్రీతి స్వరూప్ మాట్లాడు తూ..పొగ త్రాగటం,హుక్కా,పొగాకు నమలడం వంటి వాటికి బానిసలైతే ఎలాంటి అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ బాధితులుగా మారే విషయాలపై అవగాహన కల్పించి,జిల్లా ఆరోగ్య మరియు వైద్య శాఖ ద్వారా జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వి.వి.గౌడ్ మరియు జనరల్ సెక్రటరీ బొల్లేపల్లి కుమార్ మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.శంకర్ లు పొగ త్రాగుట విడనాడాలని మరియు సంబంధిత చట్టాలను ప్రతి ఒక్కరు పాటించాలని



తెలిపారు.కార్యాక్రమములో న్యాయమూర్తులు పొగాకు నిర్మూలనకై అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి, కార్యాక్రమములో పాల్గొన్న పారా లీగల్ వాలంటీర్లకు తగిన ప్రచారం కోసం అందచేశారు.కార్యాక్రమములో భువనగిరి కోర్ట్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ , కక్షిదారులు పాల్గొన్నారు.

# నిజాయతి కి మరోపేరు అబ్దుల్ రెహమాన్



**- స్వంత జీతం తో పేద విద్యార్థులకు సేవ.**

ఏటూరునాగారంమే31(ములుగు) జిల్లా స్టాపర్:అబ్దుల్ రెహమాన్ పుట్టింది,ఖమ్మం జిల్లా, రెహమాన్ తల్లి తండ్రులు వ్యవసాయ కుటుంబం. ఇతను చిన్నపాటి నుండే సమాజం లో జరిగే కుల వివక్ష పట్ల అసహనము కలిగిన వ్యక్తి. కులాల పేరుతో జరిగే విబేధాలా పట్ల అసహనం పొందే వారు. చదువు కుంటే సమాజం లో మార్పు తేవచ్చు అని, ఉన్నతమైన చదువు ఎమ్మెసి బీఈడీ చదివి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సెక్షన్ ఆఫీసర్ గా 2005 ఉద్యోగం పొందరు. తర్వాత రెంజర్ గా 2022 ప్రమోషన్ పొందరు. ఆ తర్వాత2024లోఏటూరునాగారం లో సౌత్ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోని, అడవిలో ఎలాంటి ఆసంగిక కార్యక్రమం లు జారకుంట, యువత పైన ప్రత్యేక ద్రుష్టి సారించి అలాగే ప్లాస్టిక్ నిషేధం చేస్తూ, ఆదివాసుల ను చైతన్య పరుస్తూ, చదువు మాత్రమే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయి అని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం లు కల్గిస్తూ, జీతం కోసం కాకుండా, ఆశయం కోసం పని చేస్తూ తన దైన ముద్ర వేసుకుంటున్న ఏటూరునాగారం సౌత్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**- నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

వెల్దుర్తి, మే 31, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలంలోని పలువురు లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకున్న దామరంచ గ్రామానికి చెందిన కర్రోళ్ల పోచమ్మ కు 24000, ఆరెగూడెం గ్రామం చెందిన కౌడి అనూష కు 25500 నిధులు మంజూరు కాగా వారికి చెక్కులు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదల వైద్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పార్టీ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడిగే నరసింహులు మాజీ సర్పంచులు శేఖర్ మల్లేష్ గౌడ్ పాండు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పంచాయతీనే ముద్దు.. మున్సిపాలిటీ వద్దు..

**- మేధావులారా మేలుకోండి..!యువకుల్లారా ఆలోచించండి**

**- కార్మిక, కర్షిక సోదరులారా కదలిరండి**

**- ప్రజలారా ముందుకు సాగుదాం రండి**

**- రాజకీయ గ్రహణాలను తొలగిద్దాం**


**- మణుగూరు అభివృద్ధికై ముందుకు కదులుద్దాం**

**- మున్సిపాలిటీ ఏర్పడి 20 ఏళ్లు**

**- అయినా అభివృద్ధి, ప్రగతి జాడేది.**

**- రాజకీయ నాయకుల స్వార్థం. ప్రజలకు శాపం**

**- సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి**


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
ORDER
NOTIFICATION
BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH
SECRETARY TO GOVERNMENT

పినపాక, మే 31(తెలంగాణ పత్రిక)నిర్మాణాత్మక, శాశ్వత ప్రజా ప్రయోజనాల కోసం తీసుకొనే నిర్ణయాలను మాత్రమే ప్రజలు హర్షిస్తారని, తమ తాత్కాలిక రాజకీయ భవిష్యత్ కోసం కొందరు రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించి వ్యవస్థలను, సంస్థలను నిర్వీర్యం చేసి మణుగూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని,అదే ఇక్కడి ప్రజలకు తీరని శాపంగా మారిందని, అలాంటి నాయకులు స్వార్థపు ఆలోచనలతో చేసే పనులతో ప్రజాగ్రహానికి గురి కాబడతారన్నది నేటి పాలకులలు గుర్తెరగాలని ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ ఏర్పడి నేటితో 20 సంవత్సరాలు పూర్తయిందని, అయినా పట్టణంలో ని వార్డులలో ప్రగతి అభివృద్ధి జాడ మచ్చుకైన కనిపించడం లేదని, మున్సిపాలిటీ వద్దు పంచాయతీ ముద్దు అంటూ ప్రజలు భావిస్తున్నారని, శనివారం ఆయన మీడియాకు ఓ బహిరంగ ప్రకటన విడుదల చేశారు. 2018లో అనాటి పాలకులు మణుగూరు మున్సిపాలిటీలో రేగుల గండి, చెరువు ముందు సింగారం అశోక్ నగర్ ఇప్పల సింగారం కూనవరం మద్దలగూడెం గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయాలని, ఆనాటి కలెక్టర్ వినతి పత్రం అందజేశారని, 2017 వ సంవత్సరంలో జీవో నెంబర్ 200 ద్వారా నాటి గవర్నర్ నరసింహన్ ద్వారా మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నించారని, నేడు ఆనాటి పాలకులే తిరిగి ఈనాటి పాలకులుగా మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం, రాయి గూడెం, కుంకుడు చెట్ల గుంపు, కమలాపురం గ్రామాలను తిరిగి పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ 2025 మార్చి 12న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారని, ఆనాడు మేజర్ పంచాయతీ గా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినరే తిరిగి మున్సిపాలిటీ వద్దు పంచాయతీ కావాలంటూ ఎలా ప్రతిపాదనలు పంపుతారు అంటూ రవి ప్రశ్నించారు. పాలకుల రెండు నాలుకల ధోరణి ఇది నిదర్శనంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు. 2005 సంవత్సరంలో ఏర్పడిన మణుగూరు మున్సిపాలిటీ నేటితో 20 సంవత్సరాలు గడిసాయని, ఏ ఒక్క పక్క సమగ్ర అభివృద్ధి జాడలే లేవన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో అన్నారం, చిన్నరాయి గూడెం, గ్రామాల ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. భారీగా పనులు వసూలు చేస్తున్న అందుకు తగ్గ అభివృద్ధి ఎందుకు జరగడం లేదన్నారు. మున్సిపాలిటీలో కొందరు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందరే తప్ప సాటి గిరిజన ప్రజా నికం లో మాత్రం ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. యువకులు,కార్మిక, కర్షిక ప్రజలందరూ ఆలోచించి రాజకీయ గ్రహణాలను తొలగించి,ఓట్ల కోసం, రాజకీయ ఉనికి కోసం పాటుపడే నాయకులకు బుద్ధి చెప్పాలని కోరారు. 20 సంవత్సరాల మున్సిపాలిటీగా అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఉపాధి హామీ పథకానికి దూరమయ్యారని, అలాగే రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక అనర్హులుగా మిగిలిపోయారన్నారు. మున్సిపాలిటీ ఏర్పటుతో సరాసరి ఒక్కొక్క కుటుంబానికి ఉపాధి హామీ పథకం మరే ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను అందుకోలేక 20 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇటీవల ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఏజెన్సీ మండలం లోని చుంచుపల్లి మండలం ను తొలగించి కార్పొరేషన్ ఏర్పాటు చేసారని, పూర్తిగాఏజెన్సీ ప్రాంతమైన



మణుగూరు లో మున్సిపాలిటీనితో ప్రజలు ఆర్థిక స్థితిగతులను కోల్పోయినా రాని విమర్శించారు. గతంలో 2022 లో 200రూ. ఉన్న నల్ల బిల్లును న్యాయ పోరాటం ద్వారా 100/ మార్పించి ప్రజలకు న్యాయంచేసానని,2020 లో మున్సిపాలిటీలో పన్నుల మీద పోరాడి ,బార్ అండ్ రెస్టారెంట్ అనుమతులను అడ్డుకున్నాననతెలిపారు. అలాగే నాటి హైకోర్టు న్యాయ వాది నేటి హైకోర్టు న్యాయ మూర్తి ద్వారా మణుగూరుమున్సిపాలిటీని తొలగించి పంచాయతీ గా మార్చేందుకునాయ్య పోరాటం చేస్తున్నామనిత్వరలోనే విజయం సాధిస్తామనిచెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు అవకాశం కలిపిస్తే పోటీలో నిలిస్తానని, ప్రతిఒక్కరికి అండగా నిలిసి విద్య, వైద్యం,ఉపాధి, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కోసం పనిచేస్తానని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యధిక ప్రజల భాగస్వామ్యానికి ఆనవాలు మన పంచాయతీలు. ఇవి పరిపాలనా వికేంద్రీకరణ నమూనాలని,అంతే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అత్యంత చేరువగా ఉండే ప్రజాప్రతినిధి వ్యవస్థ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెల ప్రగతే, దేశ ప్రగతి అని మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఎన్ని చట్టాలు చేసినా, నేటికీ అది కలగానే మిగిలిపోయిందని కానీ దానిని సాధించేందుకు ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.నిరంతర శాఖాపరమైన అధికారుల సమీక్షలతో స్థానిక సంస్థలను స్థానిక ప్రభుత్వాలుగా గుర్తించిన నాడే నిజమైన ప్రజాస్వామ్యం గ్రామ స్థాయికి చేరుతుందన్నారు. అప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, యువకులు మేధావులు, కార్మికులు, కర్షకులు, జర్నలిస్టు సోదరులు అంతా కలిసి ముందుకు కదలాలని, 20 ఏళ్ల మున్సిపాలిటీ ప్రగతిని, ప్రతి గ్రామానికి చేర్చాలని, మున్సిపాలిటీ వద్దు.. పంచాయతీ ముద్దు అంటూ ముందు రావాలని కోరారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**- ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక) భద్రాచలం : ఐటిసి మరియు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని 18 నుంచి 30 సంవత్సరాల వరకు నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము. పురుషులకు బూర్గంపాడు లో ఎలక్ట్రిషన్ మరియు సోలార్ రంగంలో శిక్షణ కల్పిస్తున్నాము. మహిళలకు భద్రాచలంలో బ్యూటీ పార్లర్ రంగంలో శిక్షణ కల్పిస్తున్నాము. శిక్షణ కాల వ్యవధి 45 రోజులు మాత్రమే 8 తరగతి 9 తరగతి 10 తరగతి మరియు ఇంటర్ ఐటిఐ డిగ్రీ డిప్లమో చదువుకున్న అటువంటి అన్ని కులాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్ మరియు భోజనం కూడా కలదు అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ డ్రెస్ మెటీరియల్ షూస్ బాక్స్ కూడా కల్పిస్తున్నాము ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ జిరాక్స్ సర్టిఫికెట్తో ఐటిసి ఎంఎస్కె మరియు రథం సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకటరత్నం 9177641543 నెంబర్ కి సంప్రదించి తమ యొక్క సీట్లు కన్ఫర్మ్ చేసుకోగలరని మనవ ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ



యువకులు సద్వినియోగం చేసుకోగలరని మనవి జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రామ్ ఐ టి సి- భద్రాచలం.

# పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**- అక్రమ రవాణా పాల్పడే వారి పై కఠిన చర్యలు**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ప్రతినిధి మే31 (తెలంగాణ పత్రిక) బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని ,ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీజేయు లక్ష్యం

**- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలి**

**- రాష్ట్ర కార్యదర్శి బాపురావు**



కామారెడ్డి ,మే 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) జర్నలిస్టుల సంక్షేమమే టీజేయు లక్ష్యమని అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు ప్రభుత్వం వెంటనే కేటాయించాలని టీజేయు రాష్ట్ర కార్యదర్శి బాబురావు అన్నారు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బాపురావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ జర్నలిస్టు యూనియన్ లక్ష్యంగా పోరాడుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, ప్రైవేట్ పాఠశాలలలో జర్నలిస్టుల పిల్లలకు పూర్తిగా 100% ఉచిత విద్యను అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, గతంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉన్నటువంటి, మహేష్ గౌడ్ కి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కి, ఎటువంటి సంబంధం లేదని, ఇకనైనా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ పేరు వాడిన యూనియన్ తరపున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి టి రాజు, ఉపాధ్యక్షులు సంతోష్, గోపాల్, నారాయణ, ముఖ్య సలహాదారులు రవి, శ్రీకాంత్, జిల్లా కమిటీ మెంబర్లు హరీష్, శ్యామ్ రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

# అయ్యో.... పాపం వ్యవసాయ భూమిలో పడిన ఎలుగుబంటి...

**- ఎలుగుబంటిని ఒడ్డుకు చేరేందుకు నానాతంటాలు .....**

**- సరైన సమయానికి చేరుకున్న అధికారులు...**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 31 :-బోథ్ నియోజకవర్గం లోని సోనాల మండలంలోని పెద్ద సాకేర శివారంలోని వ్యవసాయ బావిలో పడిపోయిన ఎలుగు బంటిని బయటకు రప్పించడంలో చాకచక్యంగా వ్యవహరించారు. స్థానికులవివరాలు ప్రకారంపడిందో తెలియదు కాని అనుకోకుండా బావిలో పడింది. ఒడ్డుకు చేరేందుకు నానాతంటాలు పడింది. బావిలో పడిపోయిన ఎలుగు బంటిని రక్షించారు. దాన్ని బయటకు రప్పించడంలో చాకచక్యంగా వ్యవహరించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్, సోనాల మండలం లోని పెద్ద సాకేర గ్రామశివారంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించినా సమాచారం.. పంట పొలం కోసం నూతనంగా తీసిన బావి అది సిమెంట్తో నిర్మించి ఉంది. దాహం తో తహతాలాడుతున్న నీరుని చూసి హఠాత్తుగా అందులో దిగాలని చూసి పడిపోయింది. ఎలుగుబంటిని ( గుడ్డేనుగు) ను చూసే సంబంధిత అధికారుల కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్, అటవీశాఖ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, రక్షించేందుకు అధికారులు మొదట మంచం కు తాడును కట్టి దానితో బావి సగం వరకు లాగి ఆ తర్వాత నిచ్చెన జార విడిచారు. అయితే, అది బయటకు వచ్చి తమపై దాడి చేయకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా.... అక్కడ ఉన్న స్థానికులను దూరంగా పంపించారు. దీంతో బయటకు వచ్చిన ఎలుగు అక్కడి నుంచి అడవిలోకి పారిపోయింది...

# ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు యూజీసీ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి హెూదా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 31:తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థ ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ),న్యూ ఢిల్లీ వారు స్వయం ప్రతిపత్తి హెూదాను కల్పించారు.ఈ గుర్తింపు ద్వారా కళాశాల విద్యా ప్రాముఖ్యత, సృజనాత్మకత,సమగ్ర విద్యా అభివృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణంలో ఓ కీలక మైలురాయిగా నిలిచింది.స్వయం ప్రతిపత్తిలో,కళాశాలకు స్వంత పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవడం,కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, అధునిక విద్యా అవసరాలు,పరిశ్రమ అవసరాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం స్వయంగా కళాశాల పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విదానాలను స్వేచ్ఛగా అమలు చేసే అవకాశం లభిస్తుంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.ఎం.మరయ్య గౌడ్ మాట్లాడుతూ.. “స్వయం ప్రతిపత్తి హెూదా మా గత 33 సం॥ల నిరంతర కృషికి గౌరవ సూచకమే కాక, భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతను సూచిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులలో మెరుగైన నైపుణ్యా కల్పిచడం,జ్ఞానం కల్పించే దిశగా వినియోగించుకుంటాం” అని గర్వంగా పేర్కొన్నారు.ఈ హెూదా కళాశాల స్థిరమైన విద్యా ప్రదర్శన,అధిక నాక్ రేటింగ్ (స్కోరు), పరిపాలన,అధ్యాపక అభివృద్ధిలో నిరూపితమైన ట్రాక్ రికార్డు ఆధారంగా లభించింది.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు యూజీసీ,తెలంగాణ విశ్వ విద్యాలయం,ఈ ప్రయాణంలో మద్దతు ఇచ్చిన అందరు భాగస్వాములకు ఎస్ ఎస్ ఆర్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# పేదల పక్షాన నిలబడి పోరాడే ఏకైక పార్టీ సిపిఐ





**- మండల కార్యదర్శి విట్టల్ గౌడ్**

కోటగిరి తెలంగాణ పత్రిక మే 31. కోటగిరి మండలంలోని సిపిఐ మండల పార్టీ కార్యదర్శి విట్టల్ గౌడ్ ఆధ్వర్యంలో సుద్దులం గ్రామంలో సిపిఐ పార్టీ శాఖ మహాసభ నిర్వహించారు. ప్రతి గ్రామంలో శాఖ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ తెలిపారు. సుదులం గ్రామంలో ఉదయం 10 గంటలకు గ్రామ శాఖ సమావేశం గ్రామ కార్యదర్శి గోపాల్ రావు అధ్యక్షతన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. శాఖ మాహాసభను ఉద్దేశిస్తూ ఏ. విట్టల్ గౌడ్ సిపిఐ నాయకులు నల్లగంగాధర్ మాట్లాడుతూ..... పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ ఎర్రజెండా సిపిఐ పార్టీ ఒకటేనని అన్నారు. ఆ రోజులలో సుదులం గ్రామంలో పేదల పక్షాన భూ పోరాటాలు చేసి వందల ఎకరాలు పేదలకు భూ పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకే ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీలు రాజకీయ కమిటీల్లాగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ పని చేసిన డబ్బులు సమయానికి రావడం లేదని గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సభ్యులు బి.శంకర్ బాబురావు గోపి లక్ష్మణ్ గోపి సాయిలు దిగంబర్ సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు”



ఎల్లారెడ్డి, మే31(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండల కేంద్రంలోని విత్తనాల దుకాణంలో వ్యవసాయ శాఖ,పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.విత్తనాల దుకాణాలకు సంబంధించిన లైసెన్స్,సరైన పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి సీఐ సంతోష్ కుమార్ తో కలసి మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం,సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.స్కీంల పేరుట,బంపర్ డ్రా ల పేరుట అమ్మే విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు.విత్తనాల దుకాణం నుండి విత్తనాలు కొనుగోలు చేసి మ్నైలక శాతంలో ఇబ్బంది ఉంటే పంట విత్తిన ఏడు రోజుల్లోనే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో ఎస్సై రంజిత్,పోలీసు సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ అవతరణ వేడుకలకు హాజరు కానున్న మంత్రి దామోదర రాజనర్సింహ.



సంగారెడ్డి మే 31 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా పర్యటి గ్రామంలో జూన్ రెండవ తేదీన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. అదే రోజు పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రివర్యులు రావడంతో సంగారెడ్డిని కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



వీపనగండ్ల మండలం మే 31 తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పుల్గర్ చర్ల గ్రామంలో ప్రవేట్ హాస్పిటల్ లో వైద్య చేయించుకున్న నిరుపేదలకు సీఎం సహాయకనేది ఓ గొప్ప వరంగా ఉంది. పుల్గర్ చర్ల గ్రామంలో సీఎం సహాయకు అనేది కింద ముగ్గురికి గాను రూపాయలు 101,500 మంజూరు అయింది, నాగర్ల రఘునాథ్ రెడ్డి కృషితో పుల్గర్ చర్ల గ్రామంలో బీజ్జ వెంకటేష్ తండ్రి శ్రీనివాసులు, రూ. 24,000/- లు మంజూరు అయింది. గురుక మద్దిలేటి తండ్రి గురుక జమ్ములయ్య రూ. 17,500/- లు మంజూరు అయింది. మరియు కోట్ల సాయి రాముడు తండ్రి చిన్న వెంకటయ్య రూ 60,000/- లు మంజూరు అయింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుభాన్, పర్యటన శాఖ అధికారి కల్వరాల నరసింహ, రామచంద్రయ్య, గురక కురుమయ్య, కోట్ల మైబు, గురక మద్దిలేటి, కోఠి రెడ్డి, బీజ్జ వెంకటేష్, బీజ్జ శ్రీనివాసులు, నరసింహ రెడ్డి, కర్రే బాలస్వామి, పోతుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అభినయకు గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం అందజేత



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రికగ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ నిర్మల్ వారు ,లక్ష్మణచాంద మండలం లోని నర్సాపూర్ చందిన అభినయన ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినయనుజాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అభినయకు గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం అందజేతగ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ నిర్మల్ వారు ,లక్ష్మణచాంద మండలం లోని నర్సాపూర్ చందిన అభినయన ఇటీవల జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినయను ఘనంగా సన్మానించారు ఆమె కస్తూర్బాపాఠశాల సోన్ పదవ తరగతి పూర్తిచేసింది. జూన్ 4 నుండి 7 వరకు గోవా లో జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్ - 17 బాలికల బాక్సింగ్ పోటీల్లో అభినయ ప్రాతినిధ్యం వహించనుంది.గోవా వెళ్ళాడని ప్రయాణ ఖర్చులను విద్యార్థిని అభినయకు గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ డైరెక్టర్ కదరి నరేష్, శ్రీనివాస్. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి తల్లి దండ్రులకు మరియు మన నిర్మల్ జిల్లాకు మంచి పేరు తేవలని మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్ సి ఆర్ పి సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు ఘనంగా సన్మానించారు. జూన్ 4 నుండి 7 వరకు గోవా లో జరుగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్ - 17 బాలికల బాక్సింగ్ పోటీల్లో అభినయ ప్రాతినిధ్యం వహించనుంది.గోవా వెళ్ళాడని ప్రయాణ ఖర్చులను విద్యార్థిని అభినయకు గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ డైరెక్టర్ కదారి నరేష్ . 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి తల్లి దండ్రులకు మరియు మన నిర్మల్ జిల్లాకు మంచి పేరు తేవలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో మేనేజర్ శ్రీనివాస్ సి ఆర్ పి ఎస్ సుధాకర్ గ్రామస్థులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట మహెూత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : మే 31 తెలంగాణ పత్రిక ) అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండ గ్రామంలో శ్రీ మహాగణపతి, శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ, ఆంజనేయ, శ్రీ బాలాజీ, శిఖర ద్వారపాలక శ్రీ దసాంజనేయ కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట స్వాముల వారి విగ్రహ ప్రతిస్టాపన ఉత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బొజ్జగూడెం తండా గ్రామం అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దంపతుల కోసం రామాలయంలో ప్రత్యేక పూజలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 31రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అపర్ణ వివాహ దినోత్సవ సందర్భంగా గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని అతి ప్రాచీనమైన పురాతన దేవస్థానంగా పిలవబడే పుణ్యక్షేత్రం శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కోడె రమేష్ మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర ఆశీస్సులతో బండి సంజయ్ కుమార్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మరింత ఉన్నత పదవులు పొందాలని శ్రీ రాముని యొక్క ఆశీస్సులు సంజయ్ పై ఉండాలని మనసారా కోరుకుంటు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు పత్తి స్వామి, డాక్టర్ సత్యనారాయణ, చంద్రం యాదవ్, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మల్లాపూర్ తాహసిల్దార్‌కు ఘన సన్మానం

మల్లాపూర్ మే 31 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగురామా గౌడ్ జాతీయ సంఘం గౌడ సంఘం సలహాదారుడు పొన్నం రామ గౌడ్, ముద్దం సత్యనారాయణ గౌడ్, మల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు ముద్దం శరత్ పాపన్న కమిటీ మండల అధ్యక్షులు బండి లింగస్వామి గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుండు రాజేష్, మాజీ సర్పంచులు రంగురామా గౌడ్ ఆనంద్ గౌడ్ నాయకులు వీరేశం సుద్దాల కార్తీక్ గౌడ్ పొన్నం రామ గౌడ్, పెరుమల అర్జున్ గొట్టిపర్తి రమేష్ శ్రీనివాస్ గౌడ్ రమేష్ ఆకుల గంగాధర్ చిన్ను నరసయ్య గౌడ్ రాజా గౌడ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, మే 31 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి జాతి గొప్పతనం,వారి జీవన శైలి, వారి జీవన మనుగడలో వచ్చిన మార్పులు, ఆనాడు, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలకు చేసిన సహాయ సహకారాలు, ఆదివాసీల హక్కుల గురించి ఏర్పాటు చేసిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి కార్యకర్త సమ్మేళనం కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి జాతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారు ఇంకా ఎంతో అభ్యున్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ సమ్మేళనంలో లంబాడీల, కోయ డాన్స్ కళాకారులతో అలరించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొత్తగూడెం భద్రాద్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సహచర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు పాల్గొన్నారు.



# లోకేశ్వరంలో ఘనంగా 'అహల్యాబాయి హెూల్కర్' జయంతి వేడుకలు...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 31 (తెలంగాణ పత్రిక):మరాఠా సామ్రాజ్య మహారాణి అహల్యాబాయి హెూల్కర్ 300వ జయంతి వేడుకలను లోకేశ్వరం మండల బీజేపీ మహిళా అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం మహిళలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మండల మహిళలు అహల్యా బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం సరస్వతి మాట్లాడుతూ... భారతదేశ తత్వమే స్త్రీ, పురుషులు సమానంగా ఉండటమేనని తెలిపారు. అన్నింటా పురుషులకు దీటుగా మహిళలు రాణించారని గుర్తు చేశారు.దేశాన్ని ఆధ్యాత్మికంగా కలిపే 12 జ్యోతిర్లింగాలలో ఎనిమిదింటి ఆలయాలను పునరుద్ధరించిన పుణ్య రామనాథస్వామి, కాశీ విశ్వనాథర్కు నిత్యం కాశీ తీర్థం, అభిషేకాలకు కోటి తీర్థం చేర్చిన రాణి అహల్యాబాయి హెూల్కర్ జయంతిలో పాల్గొనటం సంతోషకరంగా ఉందన్నారు.ప్రజలకు ఉపాధి కల్పించేందుకు దేవి అహల్యాబాయి అనేక పరిశ్రమలను అత్యంత పకడ్బందీగా నెలకొల్పారని ఎంత పక్కాగా అంటే.. మహేశ్వర్ వస్త్ర పరిశ్రమ అనేది నేటికీ నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని నేటికీ అనేకమందికి ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. అహల్యా బాయి తన రాజ్యంలోని అన్ని వర్గాల ప్రజలపై దృష్టి సారించారు. ముఖ్యంగా బలహీన, వెనుకబడ్డ వర్గాలపై ఎక్కువ శ్రద్ధ వహించారన్నారు. అలాగే తన రాజ్యంలో పన్నుల విధానాన్ని పూర్తిగా అదుపులో ఉంచి. రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. దీంతో ఆమె రాజ్యం అన్ని రకాలుగా సుభిక్షంగా వుండేదని ప్రజలను తన సొంత పిల్లల్లాగే చూసుకున్నారు. అందుకే ఆమెకు "దేవి అహల్యా బాయి" అన్న బిరుదు వచ్చిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రశేఖర్ జువెల్లర్ వర్క్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఇల్లంతకుంట మే 31 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వెనకాల నూతనంగా ఏర్పాటు చేసిన చంద్రశేఖర్ జువెల్లరీ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని షాప్ యజమాని ఎర్రోజు చంద్రశేఖర్ ను అభినందించిన మాజీ ఎంపీపీలు శ్రీ ఉట్కూరు వెంకట రమణారెడ్డి గుడిసె ఐలయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# నూతన ఆలయాలు ప్రారంభోత్సవం....





కోటగిరి తెలంగాణ పత్రిక మే 31. కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి అమ్మవారు, పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున మహాలక్ష్మి ఆలయానికి చేరుకొని భాజా భజంత్రీలతో విగ్రహ మూర్తుల ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ... నూతనంగా నిర్మించిన ఆలయాలు పూర్తయినందున మూడు రోజులపాటు నిర్వహించే విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన నేడు గణపతి పూజ, పుణ్యాహవాచనము, విగ్రహాల ఊరేగింపు, నవగ్రహ పూజ, వాస్తు పూజ, యాగశాల ప్రవేశము, అమ్మవార్లకు జలాధివాసము కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు విగ్రహమూర్తులకు దాన్యాధివాసము, క్షయాధివాసము కార్యక్రమం ఉంటుందన్నారు. మూడవరోజు అమ్మవార్లకు సుప్రభాత సేవ, ప్రాణ ప్రతిష్టాపన మహెూత్సవము, శికర స్థాపన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. గ్రామంలో మూడు రోజులపాటు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సేవకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్కంటి కిష్టయ్య, గడ్డం కృష్ణకుమార్, పాపయ్య,సింపాలం లక్ష్మణ్,ఒడ్డయ్య, మేత్రి సాయిలు, సంగెం లక్ష్మణ్, టాక్లి లాలయ్య, గడ్డం లాలు, ముత్తయ్య, సాయగౌడ్, మహేష్ గౌడ్, దొడ్ల కిష్టయ్య, శ్రీధర్, కాశీరామ్, ప్రశాంత్,కృష్ణ, భూమేష్, శ్యామ్, శ్రీనివాస్,మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా అలకుంట రాజు...

**- జిల్లా నాయకులు నాగర్ల రఘునాధ్ రెడ్డి**

వీపనగండ్ల మండలం మే 31 తెలంగాణ పత్రిక: పుల్గర్ చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నిక. ఎక్సైజ్'శాఖ, పర్యాటకశాఖ సంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం, జిల్లా నాయకులు నాగర్ల రఘునాధ్ రెడ్డి ఆధ్వరంలో పుల్గర్ చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు ఎకగ్రీవంగా నియమించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు గుర్క కురుమయ్యను నియమించారు, ఉపాధ్యక్షుడు బి. జగదీశ్'ను ఏనుకున్నారు. అదేవిదంగా పుల్గర్ చర్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నియమాకం జరిగాయి, ఏకగ్రీవంగా పింజారి సుభాన్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు అలకుంట రాజు మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామంలో అభివృద్ధికై పాటుపడుతూ పార్టీ మొనగాడు కాపాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేసుకోవడానికి నాకు ఈ ఒక మంచి అవకాశం గా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి, పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, రామచంద్రయ్య, నరేష్, ఆలకుంట రాజు, నరసింహారెడ్డి, బత్తుల కరుణాకర్, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ తిరుపతి





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక):ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఎస్ తిరుపతి లు ఎన్నికయ్యారని రాష్ట్ర తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి బి. శ్యామ్, జిల్లా ఒలంపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ . నారాయణ రెడ్డిలు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీ నీ ఈ నెల 30న రెబ్బేన మండలం గోలేటి గ్రామం సి ఈ. ఆర్ క్లబ్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఎలక్షన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది. ఎలక్షన్ అబ్జర్వడ్ తెలంగాణ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ సంయుక్త కార్యదర్శి బి శ్యామ్, ఉమ్మడి ఆదిలాబాద్ ఒలింపిక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ నూతన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ నాలుగు సంవత్సరాలు ఉంటుంది. 2025 నుండి 2029 వరకు ఈ నూతన కమిటీ లో జిల్లా బాల్ బాడ్మింటన్ సెలక్షన్ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ సెలక్షన్ జరుపబడుతుంది. జిల్లా నూతన బాల్ బాడ్మింటన్ అధ్యక్షులుగా కొత్తపల్లి. శ్రీనివాస్ (డాక్టర్). కాగజ్ నగర్, జిల్లా బాల్ బాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి గాఎస్. తిరుపతి(,గోలేటి ) కోశాధికారి గా యూ. శంకర్ (మంచిర్యాల) ఎన్నిక అయినారు అని తెలిపారు.ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ బాల్ బాడ్మింటన్ నూతన కమిటీ సభ్యులు చీఫ్ ప్యాట్రాన్స్ గా,ఆర్. నారాయణ రెడ్డి, జి. జగనతాం,కె. వి. ప్రతాప్జి. బీమ్లా నాయక్, వైస్ ప్రెసిడెంట్స్. కె. భాస్కర్బి. గోవర్ధన్ రెడ్డి,జి. ఈశ్వర్,వి. మహేందర్ రెడ్డి.ఎమ్. శృతి, జిల్లా సంయుక్త కార్యదర్శులుఎమ్. వెంకటేశ్వర్లు. ఆర్. గోపాల్,సాంబ శివరావుఎల్. హరిలాల్, ఏ. సరిత, ఆర్గనైజషన్ సెక్రటరీ గా పి. బాణయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్. ఎమ్. చందర్ జి. మల్లేష్, ఆర్. వి. రామకృష్ణ, కే. మల్లేష్, వి. సతీష్ థౌఫీక్ అహ్మద్ఆర్. సతీష్, జి. శ్రీధర్ పి. శ్రీనివాస్. ఏ. జ్యోతి,జి. వెంకన్న,బి. క్రాంతి కుమార్, కె. శరత్ యాదవ్అడ్వైసర్లు.ఎమ్. లక్ష్మణ్, ఆర్. శ్రీనివాస్ రెడ్డి.పి. సాంబయ్య, పి. సదానందం,ఏ. వెంకటేశ్వర్లు. ఎన్నిక అయినారు. ఈ ఎన్నిక అయినా బాడిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ మాజీ అధ్యక్షులు. ఎస్ నర్సింగం.ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు,బి. గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి. రఘునాథ్ రెడ్డి అభినందనలు తెలిపారు

# మల్లాపూర్ గౌడ సంఘం మండల స్థాయి సమావేశం

మల్లాపూర్ మే 31 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలోని కె. ఎం ఆర్ గార్డెన్ లో మల్లాపూర్ మండల గౌడ సంఘం ఏర్పాటు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సర్వాయి పాపన్న ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు హాజరైనట్లు ఏ గ్రామంలో సమస్యలు వచ్చిన అందరం కలిసికట్టుగా ఎదుర్కొని సమస్యలు పరిష్కార దిశగా పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగురామ గౌడ్ సలహాదారులు పున్నం రామ గౌడ్, ముధం సత్రాన్న గౌడ్ మల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు ముధం శరత్ గౌడ్ పాపన్న కమిటీ మండల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్ మాజీ సర్పంచులు రంగురామ గౌడ్ ఆనంద్ గౌడ్, హనుమంత్ గౌడ్, గుండు రాజా గౌడ్, రమేష్ గౌడ్ సుద్దాల కార్తీక్ గౌడ్ పొన్నం రామ గౌడ్, పెరుమల్లా అర్జున్ గొట్టిపర్తి రమేష్, గుర్రం రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ రాజేష్ ఆకుల గంగాధర్ నరస గౌడ్ రాజు సందీప్ గొట్టిపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి...

**-మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**
**-ఆరుట్లలో స్కై ఫైవ్ ఫోటో స్టూడియో ప్రారంభం**



మంచాల మే 31 (తెలంగాణ పత్రిక):-యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో బైకని శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన స్కై ఫైవ్ ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఏదైనా రంగాన్ని ఎంచుకొని ఆయా రంగాల్లో ఉన్నతంగా రాణించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, గ్రామస్తులు మాడ్గుల కృష్ణ, మార సురేష్, ఎన్నిదుల సురేష్, వస్పరి కుమార్, దాసరమోని రమేష్, చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్, బైకని జంగయ్య, బైకని ఐలయ్య, సిద్దగోని రమేష్, నూకం జంగయ్య, బైకని అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి వాలీబాల్ క్రీడ ఉచిత శిక్షణ శిబిరం



గొల్లపల్లి మే 31(తెలంగాణా పత్రిక) గొల్లపల్లి మండలం కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ కేంద్రం నేటితో పూర్తయిన సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగిన శిక్షణ మండలంలోని వివిధ గ్రామాల నుండి మరియు పట్టణం నుండి 7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల 62 మంది బాల బాలికలు ఇట్టి శిక్షణ శిబిరంలో నెలరోజుల పాటు శిక్షణ పొందారు అదేవిధంగా ఇట్టి శిక్షణ శిబిరంకు సహకరించిన డివై ఎస్ ఓ రవికుమార్ ,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురిజాల బుచ్చిరెడ్డి పిల్లల యొక్క తల్లిదండ్రులకి, మార్నింగ్ వాకర్స్ ఆశావర్కర్లకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఈ ముగింపు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురజాల బుచ్చిరెడ్డి గొల్లపల్లి మండలం వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు మండల జగన్ శిక్షకులు తాండ్ర పవన్ క్రీడాకారుల ,చెవులమద్ది గంగాధర్, నేరెళ్ళ మహేశ్, మార్నింగ్ వాకర్స్ కానిస్టేబుల్ తిరుపతి, ఏనగందుల రమేష్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ : మే 31 తెలంగాణ పత్రిక )అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండ గ్రామంలో శ్రీ మహాగణపతి, శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ, ఆంజనేయ, శ్రీ బాలాజీ, శిఖర ద్వారపాలక శ్రీ దసాంజనేయ కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ట స్వాముల వారి విగ్రహ ప్రతిస్టాపన ఉత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బోజ్జగూడెం తండా గ్రామం అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్, తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష

**- ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం**
**- ప్రమాదాన్ని అరికడదాం -**
**- కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ -**




కోదాడ : మే 31 ( తెలంగాణ పత్రిక )జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నిర్వహించిన రహదారి ప్రమాదాల నియంత్రణ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్ టాక్సీ స్టాండ్ నందు ట్రాఫిక్ నియమ నిబంధనల ఆంక్షలు అంశాల గురించి ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ వాహనదారులు రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వాహనాల రద్దీ దృష్ట్యా రోజు రోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా జరిమానా తప్పదన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి. బైకులకు సైలెన్సర్లు తీసేసి నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే చట్టరీత్య చర్యలు తీసుకొని జరిమానతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష. ప్రతి ఒక్క వాహనదారునికి ఆర్సి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వారి ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# శనివారం సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 31 సదాశివపేట మండలానికి 22 మందికి పట్టణానికి12 మందికి తొమ్మిది లక్షల అరువేయులు 9,06,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు సదాశివపేటలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పట్టణ పార్టీ కార్యదర్శి పెద్దగొల్ల ఆంజనేయులు పిల్లిగుండ్ల వీరేశం మాట్లాడుతూ అహర్నిశలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి పేదలకు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే నా దృష్టికి తీసుకువచ్చిన అందరికి కూడా గత పది సంవత్సరాల నుంచి అహర్నిశలు కృషి చేస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులను పంపిస్తున్నారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారెనని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుధీర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అల్లం లలిత కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి శమీ నసీర్ మోబిన్ జున్ను కళింపటేల్ మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ సిద్దన్న మానిక్ నరేష్ గౌడ్ రాములు నాయకులు నాగేష్ రవి గణేష్ సాయి వాదోని శేఖర్ రాధాకృష్ణ ప్రసాద్ గౌడ్ విజయ్ శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక)ఆలేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేట నందు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరం,జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ ఉచిత శిబిరం ముగిసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పరి జ్యోతి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే.ధనుంజయులు విచ్చేసి మాట్లాడుతూ...క్రీడలు మానసిక శారీరక వికాసానికి దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు రెండు శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తుందని క్రీడాకారులు అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఉచిత వేసవి క్రీడా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ రచ్చ కావ్య రామ్ నర్సయ్య అందరికీ క్రీడా దుస్తులను అందిస్తానని తెలిపారు. ఈ ార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత అధికారి నిఖిత, పుష్ప, మార్కెట్ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, మాజీ సర్పంచ్ బండ పద్మా పర్వతాలు, స్కూల్ చైర్మన్ పుట్టల జ్యోతి, రామ్ నరసయ్య, ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్, దివాకర్ రాకేష్ ప్రణయ్ ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రైతులకు శిక్షణా కార్యక్రమం..



వీణవంక ప్రతినిధి, మే 31( తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా తేదీ 31.05.2025 శనివారం రోజున ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మన చల్లూరు, ఎలుబాక, మామిడాలపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా.సునీత,డా. శివకుమార్ , కేవికే నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త కేవిఎల్ మహేష్, మత్స్య శాస్త్రవేత్త ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి గణేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్, పశు వైద్యాధికారి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# పులిగుండాల ప్రాజెక్టును ఏకో టూరిజంగా అభివృద్ధి పరుస్తాం...

**- మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా,**



పెనుబల్లి, మే 31 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో ఏకో టూరిజం గా మూడు జిల్లాల్లోని ప్రాంతాలను ప్రభుత్వం గుర్తించిందని వాటిని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలిసి శుక్రవారం పులిగుండాల ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నిజామాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాలో ఏకో టూరిజంగా అభివృద్ధి పరచటానికి ఈ ప్రాంతాలు అరువుగా ఉన్నాయని మంత్రి తుమ్మల అన్నారు. అన్నిటికన్నా పులిగుండాల ప్రాంతంలో కనిగిరి గుట్టలకి ఆనుకొని సుమారు 30 వేల హెక్టార్ల అటవీ ప్రాంతం ఉందని చుట్టూ ఎతైన కొండలు గుట్టలు ఉన్నాయని ఈ ప్రాంతంలో ఎన్నో రకాల జంతువులు పక్షులు స్వేచ్ఛగా తిరుగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ ప్రాంతాన్ని ఏకో టూరిజం గా అభివృద్ధి చెందితే ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని అదే విధంగా పరోక్షంగా ఎంతోమంది వ్యాపారాల ద్వారా అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో పోడు భూములు పేరు చెప్పి అడవులు నరికితే సహించేది లేదని అందుకు తగిన విధంగా అటవీశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అడవులను నరికితే అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని అటవీశాఖ అధికారులను ఆయన హెచ్చరించారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పులిగుండాల ప్రాంతం ఆహ్లాదకరంగా ఉందని పర్యాటకులు వీక్షించే విధంగా అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పర్యాటకులకు అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలో పర్యటించేందుకు రోడ్లు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం సిపి సునీల్ దత్, అటవీశాఖ, రెవిన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ధూమపాన నిషేధ దినోత్సవం



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 31 (తెలంగాణ పత్రిక) ప్రపంచ ధూమపాన నిషేధ దినోత్సవం సందర్భంగా భీమదేవరపల్లి గ్రామంలో ప్రజలకు ధూమపానం వల్ల కలిగే ఆరోగ్యపరమైన హానులపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) మరియు వంగర ఎస్సై మరియు కానిస్టేబుళ్ల , ముల్కనూర్ ఎస్సై ఏఎస్ఐ, మరియు కానిస్టేబుల్ సహకారంతో నిర్వహించబడింది. ముఖ్య కార్యక్రమాలు:అవగాహన సదస్సు: ధూమపానంతో కలిగే ఆరోగ్య సమస్యలపై, ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ మరియు అలవాటు సమస్యలపై ప్రజలకు వివరంగా తెలియజేయబడింది. సాంస్కృతిక కార్యక్రమం: ఆశావర్కర్లు ధూమపానం పై ప్రభావాన్ని తెలియజేస్తూ ఒక పాటను పాడారు, ఇది గ్రామస్తులను ఆకట్టుకుంది. (ర్యాలీ): గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, పోలీస్ శాఖ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వారు నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధూమపానానికి వ్యతిరేకంగా సందేశం పంపారు. సహకారం: ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై, ఏఎస్ఐ మరియు కానిస్టేబుళ్లు పాల్గొని ప్రజలను చట్టపరమైన అంశాల గురించి చైతన్యం కల్పించారు.

# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తేజావత్ రవి నాయక్



డోర్నకల్ మే 31(తెలంగాణ పత్రిక )ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (%ఔజీూ% ) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తేజావత్ రవి నాయక్ ను శుక్రవారం హన్మకొండ లోని హరిత కాకతీయ హొటల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభ ల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ మండలంలోని మాధవపురం తేజావత్ తండకు చెందిన తేజావత్ రవి నాయక్ ట్రైబల్ జర్నలిస్టుల హక్కుల కోసం వారిని ఏకతాటిపై తీసుకురావడానికి సంఘం బలోపేతం కోసం మొదటి నుండే అహర్నిశలుగా కృషి చేస్తున్నారని. ఆయన సేవలను గుర్తించి, భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు నాయకత్వం వహించేందుకు తేజావత్ రవి నాయక్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బాధ్యతలు అప్పగించారు. ఈ పదవి దక్కడం తో మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వహక అధ్యక్షులుగా నియమితులైన రవి నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను వమ్ము చేయకుండా ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తానన్నారు.. తన నియామకానికి కృషిచేసిన జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులకు సహకరించిన సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చిట్యాలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

**- క్రీడాకారులతో కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ ఆడి సందడి చేసిన ఎమ్మెల్యే..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,31,(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు అసోసియేషన్ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్ కోర్టు వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించేందుకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యే కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# చిన్నకోడెపాకలో భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,31(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చిన్నకోడెపాక గ్రామంలో శ్రీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో ఈరోజు శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాల, బొడ్రాయి వద్ద టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. చిన్నకోడెపాక గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ..**




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,31(తెలంగాణ పత్రిక):రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు . ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేసి అత్యధిక దిగుబడులు పొందాలని సూచించారు. భూసారాన్ని కాపాడటం కొరకు సేంద్రీయ పద్ధతిలో లాభసాటి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# పాక్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ షీల్డ్'..

దేశ భద్రతా సన్నద్ధతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. పాకిస్థాన్ తో సరిహద్దులను పంచుకుంటున్న పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో శనివారం 'ఆపరేషన్ షీల్డ్' పేరిట పౌర రక్షణ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. ఈ విన్యాసాలు సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.ముఖ్యంగా పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, జమ్మూకశ్మీర్, హర్యానా మరియు చండీగఢ్‌లలోని సరిహద్దుకు సమీప ప్రాంతాలు, పరాయి దేశాల నుంచి ముప్పు ఎక్కువగా ఉండే ప్రదేశాలపై దృష్టి సారించి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఈ డ్రిల్స్‌ను మే 29న నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, పరిపాలనాపరమైన కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఇలాంటి మాక్ డ్రిల్‌లో గుర్తించిన కొన్ని కీలక లోపాలను సరిదిద్దడం, సంసిద్ధతను పెంచడం ఈ తాజా విన్యాసాల ముఖ్య ఉద్దేశమని మే 29న విడుదల చేసిన ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేసింది.'ఆపరేషన్ షీల్డ్' ద్వారా శత్రువుల దాడులు జరిగినప్పుడు అనుసరించాల్సిన పద్ధతులను పరీక్షిస్తారు. ఇందులో భాగంగా వైమానిక దాడి సైరన్‌లు మోగించడం, బ్లాక్‌అవుట్ నిబంధనలు పాటించడం, వివిధ అత్యవసర ప్రతిస్పందన చర్యలను అమలు చేయడం వంటివి ఉంటాయి. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి), అంతర్జాతీయ సరిహద్దు (ఐబి) సమీపంలోని సున్నితమైన జిల్లాల్లో బాహ్యశక్తుల నుంచి ముప్పు ఎదురైతే ఎలా స్పందించాలో నిజ

# కేంద్రం షరతులు.. రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు...



రాష్ట్రంలో కూటమి పాలనకు సంవత్సరం పూర్తయి తొలి వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది. 123 నగరాలు, పట్టణాల్లోని కోటి 50 లక్షల మంది ప్రజలకు రూ.784 కోట్ల ఇంటి పన్నుల పెంపుతో వార్షికోత్సవ 'కానుక'ను పాలకులు అందిస్తున్నారు. ఈ ఏప్రిల్ నుండి గుట్టుచప్పుడు కాకుండా 15 శాతం (రూ.320 కోట్లు) ఇంటి పన్ను (ఆస్తి పన్ను) పెంచేశారు. మళ్లీ మొత్తం 40 లక్షల ఇళ్లు, కట్టడాలకు కొలతలు వేసి మరో 20 శాతం (రూ.464 కోట్లు) పన్నులు పెంచడానికి ఆగమేఘాలపై సర్వే చేస్తున్నారు. మొత్తం కలిపి 35 శాతం (రూ.784 కోట్లు) భారం పట్టణ ప్రజల నెత్తిన పడుతుంది. ఈ పన్ను భారం రూ.1500 కోట్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. విశాఖలో రూ.112 కోట్లు, విజయవాడలో రూ.40 కోట్లు, తిరుపతిలో రూ.18 కోట్లు ఇలా 123 పట్టణాల వారీగా పన్నుల పెంపుకు ముందస్తుగానే లక్ష్యాలు నిర్ణయించి ఆదేశాలు పంపారు.గతంలో పట్టణాలలో అద్దె విలువను బట్టి ఇంటి పన్ను వేసేవారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పెంచేవారు. కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో రాష్ట్రాలకు రుణ పరిమితిని పెంచడానికి షరతులు విధించింది. పట్టణ సంస్కరణల ముసుగులో అద్దె విలువ కాకుండా ఆస్తి విలువ (భూమి, కట్టడం మొత్తం విలువ) ఆధారంగా ఆస్తి పన్ను (ఇంటి పన్ను) విధించాలని ఆదేశాలు ఇచ్చారు. నాటి వైసిపి ప్రభుత్వం అప్పుల కోసం లొంగిపోయి ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని అంగీకరించింది. 2020లో తొలుత ఆర్డినెన్స్, ఆ తర్వాత చట్టం, ఆపై జీవోలు (నెంబర్ 198) విడుదల చేసింది. భారీగా పన్నులు పెరగనున్నందున జనం, సంఘాలు, సిపిఎం ఆందోళనలు చేశాయి. ప్రజల కళ్ళు కప్పటానికి వైసిపి సర్కార్ ప్రతి సంవత్సరం 15 శాతం మించి పన్ను పెంచబోమని నమ్మబలికింది. కొన్ని ఆదేశాలు ఇచ్చారు. ఆస్తి విలువ ఆధారిత విధానాన్ని మాత్రం రద్దు చేయడానికి మొండిగా నిరాకరించింది.ఈ విధానం ప్రకారం ఆస్తి విలువపై నివాస గృహాలకు ప్రతి సంవత్సరం 0.1 నుండి 0.5 శాతం వరకు, నివాసం కాని ఇతర నిర్మాణాలపై (వ్యాపార, ఇతర సంస్థలు) 0.2 నుండి 2 శాతం వరకు, ఖాళీ స్థలాలపై 0.25 నుండి 0.5 శాతం వరకు పన్ను విధిస్తారు. ప్రభుత్వాలు ఆదాయం కోసం ప్రతి సంవత్సరం అధికారయుతంగా భూములు, కట్టడాల విలువను ఇష్టం వచ్చినట్లు పెంచుతాయి. ఈ విధానంతో ప్రతి సంవత్సరం శాశ్వతంగా పన్నులు పెరుగుతూనే ఉంటాయి. గతంలో అద్దె విలువ ఆధారంగా వేసే పన్నులకు, ఆస్తి విలువ ఆధారంగా వేసే పన్నులకు భారీ తేడా ఉంటున్నది. 2021 నుండి 5 సంవత్సరాలలో ఇంటి పన్ను రాష్ట్రంలో సంవత్సరానికి రూ.1188 కోట్ల నుండి రూ. 2137 కోట్లకు పెరిగిపోయింది. దాదాపు ప్రతి సంవత్సరం రూ.948 కోట్ల అధికంగా పన్ను భారం పడుతున్నది.ఎన్నికల సమయంలో తెలుగుదేశం, కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, ఇంటి పన్ను భారాలు వేయబోమని హామీ ఇచ్చాయి. మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15 శాతం ఇంటి పన్ను పెరిగింది. మళ్లీ 2025 ఏప్రిల్ నుండి ప్రజల కళ్ళు కప్పి 15 శాతం పెంచేశారు. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు మళ్లీ సర్వే ప్రారంభించి, 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచాలని ఈ నెల 14వ తేదీన రాతపూర్వకంగా మున్సిపల్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పన్నులు లేని ఇళ్లకు పన్ను వేస్తామని, పన్నులలో తేడాలు సరిచేస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతున్నది. పన్ను లేని ఇళ్లకు పన్ను వేయటానికి అన్ని ఇళ్లకూ ఎందుకు సర్వే చేయాలి? కొలతలు వెయ్యాలి? సర్వే చేయకుండానే ఏ మున్సిపాలిటీలో, ఎంత పన్ను పెంచాలో ముందుగానే కోటాలు ఎందుకు ఇచ్చారు? దీనినిబట్టి ఏదో ఒక వంకతో పన్నులు పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే చేస్తున్నదని అర్థమవుతున్నది. అధికారులు ప్రతి ఇంటికి వస్తున్నారు. సర్వే చేస్తున్నారు. కొలతలు వేస్తున్నారు. ఇంటిలో అదనపు గది కట్టినా, బాత్రూమ్ కట్టుకున్నా, అదనపు అంతస్తు నిర్మించుకున్నా, వరండా రేకుల షెడ్డు వేసుకున్నా, చిరు వ్యాపారం పెట్టుకున్నా%ౌ%ఒక్క గజం కట్టడం పెరిగినా దీనిని అదనపు కట్టడంగా, వినియోగ మార్పిడిగా గుర్తించి మొత్తం పన్ను మార్చేస్తారు. కొత్త పన్నుగా పరిగణిస్తారు. గతంలో ఉన్న పన్నుపై 15 శాతం మించి పన్ను పెంచకూడదనే నిబంధనను పక్కన పెట్టేస్తారు. మొత్తం ఆస్తి విలువ ఆధారంగా మొత్తం విస్తీర్ణానికి పన్ను వేస్తారు. దీనివలన పాత పన్నులతో సంబంధం లేకుండా అడ్డగోలుగా పెరిగే ప్రమాదం ఉంది.పాత ఇళ్లకు ప్లాన్లు లేవు. చిన్న ఇళ్లకు ప్లాన్లు ఉండవు. ప్లాన్ తీసుకుని ఇల్లు నిర్మించుకున్నా, చిన్న మార్పులు ఉంటాయి. అదనపు గదులు కట్టుకుంటారు. అధికారుల సర్వేలో ప్లాన్ లేనివి, ప్లాన్‌లో లేకుండా అదనంగా కట్టినవి గుర్తించి, వాటిని అక్రమ కట్టడాలుగా ముద్ర వేస్తారు. పది శాతం లోపు ప్లాన్‌కి మించి నిర్మాణాలు ఉంటే 25 శాతం వరకు, 10 శాతం మించిన అదనపు కట్టడం ఉంటే 50 శాతం వరకు, మొత్తం అంతస్తుకు ప్లాను లేకపోతే 100 శాతం వరకు పెనాల్టీ విధించడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఒక్క సంవత్సరం కాదు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతో పాటు కలిపి దీనిని అదనంగా వసూలు చేస్తారు. మరోవైపు పలు చోట్ల దశాబ్దాల నుండి పేదలు ప్రభుత్వ స్థలాలలో ఇళ్ళు వేసుకుని జీవిస్తున్నారు. వారికి పట్టాలు ఉండవు. ప్లాన్లు ఇవ్వరు. ఇప్పుడు మొత్తం ఆ ఇళ్ళు అన్నింటిని అక్రమ కట్టడాలుగా పరిగణిస్తారు. వారందరికీ ఇంటి పన్నుతో పాటు 100 శాతం ప్రతి సంవత్సరం పెనాల్టీ వసూలు చేస్తారు. అప్పులు చేసి స్థలాలు కొని, ఇళ్ళు కట్టుకున్న పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నులు పెంచి, పెనాల్టీలు వేసి శిక్షించడం తగునా? పలు గ్రామాలను%ౌ%మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు. దీనితో పంచాయితీలలో కంటే అధికంగా పన్నులు పెరిగి విలీన గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఇళ్లకు అత్యధిక భాగం ప్లాన్లు ఉండవు. ఇప్పుడు వాటిని అనధికార కట్టడాలుగా గుర్తిస్తే, విలీన ప్రాంతాలలో ప్రతి ఒక్కరి పైన 100 శాతం పైన పెనాల్టీ పడే ప్రమాదం ఉంది. ఇంటి పన్నుపై అదనంగా 8 శాతం గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నారు. ఇంటి పన్ను పెరగగానే గ్రంథాలయ సెస్ పెరుగుతుంది. ఇంటి పన్నుపై సంవత్సరం పూర్తి కాకుండానే, రెండు నెలల నుండే 24 శాతం వడ్డీ వసూలు చేయటం దుర్మార్గం. పన్ను సకాలంలో చెల్లించలేదని మంచినీటి కనెక్షన్లు తొలగిస్తున్నారు ఇళ్లకు సీళ్లు వేస్తున్నారు.

# సే సూత్రంతో జరిగిన విధ్వంసం...

జీన్ బాప్టిస్ట్ సే అనే ఫ్రెంచి ఆర్థికవేత్త 18వ శతాబ్దానికి చెందినవాడు. అతను ఒక సూత్రాన్ని ప్రతిపాదించాడు. "సరుకుల సరఫరాయే దానికి సరిపడా డిమాండ్‌ను సృష్టిస్తుంది" అన్నదే ఆ సూత్రం. దాని ప్రకారం ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా, మొత్తంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు సరిపడా డిమాండ్ ఉండి తీరుతుంది. డిమాండ్ కొరత ఉండే ప్రసక్తే రాదు. ఈ సూత్రాన్ని సమర్ధిస్తూ అతడి వాదన ఇలా సాగింది: ఏ సరుకు ఎంత ఉత్పత్తి అవుతుందో దాని విలువకు సమానంగా దాని ఉత్పత్తితో సంబంధం కలిగివున్నవారి ఆదాయాలు కూడా సమకూరుతాయి. ఈ ఆదాయాన్ని వారు ఖర్చు చేయనూవచ్చు లేదా దాచుకోవచ్చు (పొదుపు చేయవచ్చు). ఏ మేరకు ఖర్చు అవుతుందో ఆ మేరకు ఆ సరుకులకు మళ్ళీ డిమాండ్ ఏర్పడుతుంది. ఏ మేరకు దాచుకుంటారో, ఆ మేరకు దాచుకున్న సొమ్ముతో పెట్టుబడికి అవసరమయ్యే సరుకులనైనా కొంటారు లేదా పెట్టుబడి పెట్టేవారికి రుణాల రూపంలోనైనా ఇస్తారు. అంటే ఎంత మొత్తాన్ని దాచుకుంటారో దానికి సరిసమానంగా ధనం పెట్టుబడి రూపంలో మార్కెట్‌లోకి ప్రవేశిస్తుంది. ఆ రుణాల మీద వడ్డీ కూడా మార్కెట్ లోకి ఖర్చు రూపంలోనో, పెట్టుబడి రూపంలోనో తిరిగి ప్రవేశిస్తుంది. అందుచేత పెట్టుబడిదారీ వ్యవస్థలో పూర్తి స్థాయిలో అందరికీ ఉపాధి కల్పించి తీరాల్సిన ఆగత్యం ఏమీ లేదు. ఉత్పత్తి అయిన సరుకుల విలువకు సమానంగా ఆదాయాలు కూడా సమకూరుతాయి కనుక సరుకుల డిమాండ్ అనేది తప్పకుండా ఉంటుంది. కొన్ని సరుకుల విషయంలో సప్లైకి డిమాండ్ సరిపోకపోవచ్చు కాని మొత్తంగా ఆర్థిక వ్యవస్థను చూసినప్పుడు ఆ విధంగా ఉండదు. సప్లై ఎంత ఉంటుందో, డిమాండ్ కూడా అంతే ఉంటుంది."-ఇదీ సే చేసిన వాదన.సే సూత్రంతో ఒక సమస్య ఉంది. ప్రస్తుత కాలంలో ఎంత ఆదాయం సమకూరిందో ఆ ఆదాయమంతా ప్రస్తుత కాలంలో ఉత్పత్తి అయిన సరుకుల వినిమయం కోసమే ఖర్చు చేయబడుతుందని ఆ సూత్రం భావిస్తుంది. లేదా ఆ ఆదాయంలో కొంత భాగం దాచుకుంటే అలా దాచుకున్న మొత్తం కూడా ప్రస్తుత కాలంలోనే పెట్టుబడిగా తిరిగి మార్కెట్ లోకి వస్తుందని భావిస్తుంది. ఐతే ఆదాయాన్ని పొందినవారు దానిని డబ్బు రూపంలోనే దాచుకున్నప్పుడు ఏం జరుగుతుందన్నది సే సూత్రం వివరించలేదు. అలా కొంత ధనాన్ని దాచుకున్నప్పుడు మార్కెట్‌లోకి ప్రవేశించిన సరుకుల విలువకు సమానంగా డబ్బు మార్కెట్‌లోకి రాదు. అప్పుడు సప్లైకి సరిపడా డిమాండ్ ఉండదు. అటువంటప్పుడు తగ్గిన డిమాండ్‌కు అనుగుణంగా సరుకుల ధరలను గనుక తగ్గిస్తే అప్పుడు డబ్బు విలువ పెరుగుతుంది. దానిని మరింత ఎక్కువగా దాచుకోవాలన్న ట్రెండ్ పెరుగుతుంది.పెట్టుబడిదారీ ఆర్థిక సిద్ధాంతాన్ని సమర్ధించే ఆర్థికవేత్తలు సే సూత్రాన్ని ఆమోదిస్తారు. దానిని సమర్ధిస్తూ వారిలా వాదిస్తారు: పెట్టుబడిదారులు ఎప్పుడూ తమ సంపదను డబ్బు రూపంలో దాచుకోడానికి సిద్ధపడరు. డబ్బును వారు ఒక మారకపు సాధనంగానే పరిగణిస్తారు. అందుచేత సప్లై-డిమాండ్ సమతూకానికి ఎటువంటి ఇబ్బందీ తలెత్తదు". ఇది పూర్తిగా అర్థం లేని వాదన. అంతే కాకుండా, అనుభవాన్ని చూసినా ఇది చెల్లదు. అసలు సే సూత్రమే పెట్టుబడిదారీ వ్యవస్థకు అతకని సూత్రం. కార్ల్ మార్క్స్ అందుకే సే సూత్రాన్ని తూర్పారబట్టాడు. పెట్టుబడిదారీ సమాజం అధికోత్పత్తి దిశగా సాగుతుందని రుజువు చేశాడు.ఇంతకీ ఎప్పుడో పాత రోజుల్లోనే సే సూత్రం చెల్లుబాటు కాదని తేలిపోయిన తర్వాత ఇప్పుడు ఈ చర్చ దేనికి అన్న ప్రశ్న తలెత్తవచ్చు. సే సూత్రం చెల్లదని చెప్పినది మార్క్స్ ఒక్కడే కాదు. పెట్టుబడిదారీ ఆర్థికవేత్త అయిన కీన్స్ కూడా 1930 దశకంలో తెలత్తిన మహా మాంద్యం సందర్భంగా సే సూత్రం చెల్లదని తేల్చాడు. అప్పటికి పశ్చిమ దేశాలలోని ఆర్థిక వ్యవస్థలలో బోల్షివిక్-తరహా విప్లవాలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రహించి, దాని నుండి పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడడానికి పూనుకున్నాడు. ఆ క్రమంలో ముందు పెట్టుబడిదారీ వ్యవస్థలో తలెత్తిన లోపాలను, బలహీనతలను నిజాయితీగా గుర్తించి ఆ తర్వాత ఆ వ్యవస్థను రిపేరు చేయడానికి పూనుకోవాలని భావించాడు. అప్పుడే విప్లవాలు తలెత్తకుండా జాగ్రత్త పడగలుగుతామని అనుకున్నాడు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో సప్లైకి సరిపడా డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది అన్న సే సూత్రం బొత్తిగా పనికిమాలినదని ప్రకటించాడు.ఇప్పుడు అదే సే సూత్రం మళ్ళీ ఆర్థిక చర్చల్లో చోటు సంపాదించింది కనుకనే దానిని మనం ఇక్కడ చర్చిస్తున్నాం. నిజానికి నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను సమర్ధించుకోడానికి సే సూత్రమే ప్రాతిపదికగా ఉంది.నెహ్రూ-మహలనోబిస్ వ్యూహంగా ఆర్థికవేత్తలు పిలిచే ప్రభుత్వ నియంత్రణలోని ఆర్థిక వ్యవస్థను తోసిపుచ్చడానికి, దాని స్థానంలో నయా ఉదారవాద విధానాన్ని ప్రవేశపెట్టడానికి కావలసిన మేథోపరమైన ప్రయత్నాలు నిజానికి 1970 దశకం చివర్లోనే మొదలయ్యాయి. నాలుగు దేశాలు %-% దక్షిణ కొరియా, తైవాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్-'ఆసియా పులులు' గా ఎదిగి భారతదేశం కన్నా చాలా ఎక్కువ వృద్ధిరేటును నమోదు చేయగలిగాయంటే దానికి కారణం ఆ దేశాలలో ప్రభుత్వ నియంత్రణ నుండి ఆర్థిక వ్యవస్థలు బైటపడడమే అని ఆ మేథావులు వాదించారు. అదే మార్గంలో తక్కిన దేశాలు కూడా ప్రభుత్వ నియంత్రణ లేని ఆర్థిక వ్యవస్థలను అనుసరించడం ప్రారంభిస్తే ఆ దేశాలు కూడా అధిక వృద్ధిరేటు సాధించగలుగుతాయని వారు ప్రచారం చేశారు. "ముడుచుకుపోయే" దృష్టితో ఉండే 'నెహ్రూ నమూనా'ను విడిచిపెట్టి ఎగుమతుల మార్కెట్‌ను అందుకునే విధంగా వృద్ధి సాధించేందుకు నయా ఉదారవాద విధానాన్ని చేపట్టాలని బోధించడం మొదలుపెట్టారు. అప్పుడే భారతదేశం కూడా 'ఆసియా పులి' గా ఎదుగుతుందని వారు చెప్పారు.

# ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం



జగిత్యాల పట్టణం తెలంగాణ పత్రిక మే 31: జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ సి.రత్న పద్మావతి జగిత్యాల స్పెషల్ సబ్ జైలును సందర్శించారు.

ఈ సందర్బంగా ఖైదీలకు అందుతున్న సౌకర్యాల పై ఆరాతీశారు వారికి కలిగే అసౌకర్యాల గురించి అడిగి తెలుసుకోనగా వారు ఏలాంటి ఇబ్బందులు లేవని తెలిపినారు. వారికి ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా స్థోమత లేని ముద్దాయిలకు ప్రభుత్వం తరుపున ఉచిత న్యాయ సహాయం అందిస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కె.చంద్ర మోహన్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పుట్టపర్తిని సతీష్,డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ విజయ్ కృష్ణ,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్స్ షఫీ ఉద్దీన్,శ్రీనివాస్, జైలు సిబ్బంది డిఎల్ఎస్ఎ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగిని సన్మానించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి..



జగిత్యాల పట్టణం తెలంగాణ పత్రిక మే 31: జగిత్యాల జిల్లా కోర్టులో ప్రాసెస్ సర్వర్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన తోకల రాజుని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి,కోర్టు ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రామడుగు శ్రీనివాస్,జిల్లా కోర్టు సూపరింటెండెంట్ షఫీ ఉల్లాబేగ్,శైలజ కోర్టు సిబ్బంది ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూభారతి కార్యక్రమాన్ని చట్టప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మే 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లుతో భూభారతిచట్టంప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్3 నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎస్ టిడి హెడ్ కానిస్టేబుల్ మదుపు శ్రీహరి ఉద్యోగ పదవీ విరమణ

**కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా, పూలమాలతో ఆత్మీయ సత్కారం చేసిన డిటిసి, ఇంచార్జ్ ఆర్టీవో**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 31 తెలంగాణ పత్రిక: సికింద్రాబాద్ తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ లో ఎంతగానో సేవలందించిన,అందులో భాగంగానే 39 సంవత్సరాల రెండు నెలలు పాటు అధికారులకు,ప్రజలకు తన వంతు పాత్ర పోషించిన సుదీర్ఘకాలంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ పొంది మదుపు శ్రీహరి శనివారం పదవి విరమణ పొందారు. ఈసందర్భంగా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆఫ్రిన్ సిద్దికే,ఇంచార్జ్ ఆర్టీవో ఎర్రస్వామి,ఏవోస్ వాణీ, యాదమ్మ,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ జయచందర్, అవినాష్ చౌహాన్, నరసింహస్వామి,నేహా,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.లావణ్య,కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా,పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందిం చారు.





ఈ కార్యక్రమం కానిస్టేబుల్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,ఆటో డ్రైవర్లు యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఉమర్ ఖాన్, డిపార్ట్మెంట్ కానిస్టేబుల్స్,హోంగార్డ్స్,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దారును సన్మానించిన బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 31 (తెలంగాణ పత్రిక): ఇటీవల మండల నూతన తహసీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎం.ఏ.సర్ఫరాజ్ నవాజ్‌ను శనివారం మండల బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల వాసుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలశాఖ అధ్యక్షుడు బొడికే సాయన్న, నాయకులు సాయందర్,సంజీవ్ రెడ్డి, సునీల్ రెడ్డి, ప్రవీణ్,ఎల్లన్న తదితరులు ఉన్నారు.




# ఉద్యోగికి పదవి విరమణ సహజం

## - పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా సన్మానం
## - ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 31: జిల్లా పోలీస్ శాఖలో పనిచేయుటకు అవకాశం కలిగి ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణం అని జిల్లా ఎస్పీఅన్నారు. జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్.ఐ ఎం.డి ఖాసీం, ఏ.ఎస్.ఐలు కె.నరసింహ రెడ్డి, పి.శేఖర్ లను జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పిఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు.మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని అన్నారు.




పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు,సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు.అనంతరం వారికీ అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసులు, ఆర్.ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

## - 15 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న తాసిల్దార్,ఎస్సై
## - ఒక్కో ట్రాక్టర్కు 5000 చొప్పున 75000 జరిమాన




నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 31 (తెలంగాణ పత్రిక): మండలంలోని సాత్గామ్ పరివాహ ప్రాంతం సుద్దవాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 15 ట్రాక్టర్లను శనివారం స్థానిక ఎమ్మార్వో సర్ఫరాజ్ నవాజ్, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. పట్టుపడ్డ ఒక్కో ట్రాక్టర్‌కు 5000చొప్పున మొత్తం 15 ట్రాక్టర్లకు 75 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో సర్ఫరాజ్ నవాజ్ మాట్లాడుతూ ఇకమీదట రెవిన్యూ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ లలిత, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మద్దిశెట్టి కి మహారాష్ట్ర నుంచి పిలుపు

సత్తుపల్లి మే 31(తెలంగాణ పత్రిక) విశ్వ హిందూ మహాసంఘ్ జాతీయ కార్యకాయంనుండి జాతీయ కన్వీనర్ ముఖేష్ నాథ్ జాతీయ ఉపాధ్యక్షురాలు లక్ష్మి ఠాకూర్ మహారాష్ట్ర లో ఉన్న కార్యాలయానికి రావాలని చరవాణిలో ఆహ్వానించారు. మహారాష్ట్ర లోని నాగపూర్ కి 3వ తేదీన మద్దిశెట్టి సామేలు ఆయన బృందంతో బయలుదేరి వెళ్తారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హిందూ పూజారులకు సంబంధించి గుడుల నిర్మాణ జాబితాను3వ తేదీనఅందజేయడం జరుగుతుంది. జాబితాను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మరియు విశ్వహిందూ మహాసంఘ్ జాతీయ అధ్యక్షులుయోగి ఆదిత్యనాథ్‌కి అందజేయడంజరుగుతుంది. ఈకార్యక్ర మంలో ఎన్డీఏ కూటమి జాతీయ నాయకులు హాజరవుతారు.



# రామాలయంలో ఉత్తర రాజగోపురం ప్రారంభం కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 31, శేరిలింగంపల్లి డివిజన్‌లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో ఉత్తర రాజాగోపురం ప్రారంభ మహెూత్సవంలో శ్రీరామచంద్ర మూర్తి అయ్యవారి పర్యవేక్షణలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి రాజగోపు



రాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర పవన్ కుమార్, ఆలయ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణంరాజుకు సన్మానం

**కొడిమ్యాల, మే 31,తెలంగాణ పత్రిక:** జగిత్యాల జిల్లా కొడిమ్యాలమండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో విధులు నిర్వహించి బదిలీపైవెళ్తున్న అసిస్టెంట్ మేనేజర్ ఎన్‌కృష్ణంరాజుకు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు సమైక్యంలో సాయంత్రం బ్యాంకులో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా అదనపు విధులలో చేరిన అసిస్టెంట్ మేనేజర్ వంశీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు , ఖాతాదారులు అసిస్టెంట్ మేనేజర్ ఉన్నన్నాళ్లు ఖాతాదారులకు ఎవరి ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్, మల్యాల మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, చిలువేరు నారాయణ. ముమ్మాడి స్వామి, బ్యాంకు సిబ్బంది గజానంద్, శ్రీనివాస్, విజయ్ కుమార్,మల్లేశం,ఖాతాదారులు పాలకుర్తి శ్రీనివాస్,ఆదిరెడి ,బద్దం లచ్చిరెడ్డి ,గంగరాజం ,తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు: వేముల నరేష్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 31 తెలంగాణ పత్రిక :** అన్న పురెడ్డిపల్లి మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు భక్తులతో కలసి వేముల నరేష్ బాబు పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. గ్రామంలోపెద్ద ఎత్తున దైవకార్యక్రమం ఏర్పాటు చేసుకొని గ్రామం లో గల ఆడబిడ్డలు ప్రజలు ఎంతో కలసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాల సంతో షంగా వుందని అన్నారు. వేముల నరేష్‌బాబుఆలయానికి రావ డంతో గ్రామస్థులు శాలువాతో సన్మా నించడం జరిగింది. అన ంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# కాంగ్రెస్ ప్రభుత్వం... బతుకుదెరువును ఆగం చేసింది

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జ్ఞానము ఉందో లేదో తెలియదు - కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు - మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 31 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల బతుకుదెరువును ఆగం చేసిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సందర్శించి ప్రజలతో మాట్లాడారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. అమ్మవారి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. కేసీఆర్ ప్రభుత్వంలో మత్స్యకారులకు లూనాలు, ఆటోలు ఐస్‌బాక్సులు పంపిణి చేశామని... వెయ్యికోట్లతో గంగపుత్రుల అభివృద్ధి జరిగిందన్నారు. కాలమైనా కాకపోయినా చెరు వులను కాళేశ్వరంతో నింపామని.. యాసంగి పంట అయిపోయినంక కూడా చెరువు నిండు కుండలా ఉండేదని చెప్పారు. కొంత మంది మూరు?లు హైదరాబాదులో ఉండి కన్నులు ఉండి కానలేరు.., చెవులు ఉండి వినలేని వాళ్ళుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జ్ఞానము ఉందో లేదో తెలియదు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదు అంటాడా... రంగనాయక సాగర్ కాళేశ్వరంలో భాగంగా రంగనాయక సాగర్ నుండి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని గుర్తుచేశారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిండు... అలాంటప్పుడు రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివి అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు అన్నం తింటున్నరో, పెంట తింటున్నారో అర్థం కావట్లేదు కానీ... ప్రజలకు అన్ని విషయాలు తెలుసన్నారు. కాళేశ్వరం లేనే లేదు అన్నోళ్ళకి పండిన పంట తెలియదా అని ప్రశ్నించారు. గంగపుత్రులకు, ముదిరాజులకు ఈ ప్రభుత్వం రూపాయి సహాయం చేయలేదు. కేసీఆర్ బతుకుదెరువు చూపిస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రాజెక్టుల్లో, చెరువుల్లో సకాలంలో చేప పిల్లలు పోసేటోళ్ళని...ఊర్లల్లకు పోతే చేతులలో పైసలు లేని పరిస్థితి అయిందని అన్నారు. వానాకాలం, యాసంగి రైతుబంధు సకాలంలో పడటంలేదని,పావుల మందిరైతుల కన్నా రుణమాఫీ కాలేదన్నారు. అంతా మోసం జరిగిందని... దవాఖానలో కేసీఆర్ కిట్టు బందు పెట్టింౖడు, కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రేవంత్ కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు చాలా తగ్గినాయని... రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. సద్ది తిన్న రేవు తల్వాలని... ఏడాదిన్నరలో కాంగ్రెస్ ఏమన్నా ఇచ్చిందా అని అడిగారు. రైతు బీమా బందు పెట్టిండు... చనిపోయిన రైతులకు రైతు బీమా ఇవ్వడం లేదు. నాలుగు నెలల నుండి రైతు బీమా ప్రీమియం కట్టడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బూతులు తిట్టడం తప్ప ఒక్క పనికొచ్చే పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశాడా అని ప్రశ్నించారు. మల్లి కేసీఆర్ రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. రాఘవపూర్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది.. నాలుగు దిక్కుల రోడ్లు వేసాం, ఏది అడిగిన ఇస్థాము. అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్ళామన్నారు. నా సాయి శక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గుర్రాలగొంది గ్రామంలో....

నారాయణ రావు పేట మండలం గుర్రాలగొంది గ్రామంలో జరిగిన మహంకాళి అమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ సహకారంతో సిద్దిపేటలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చేసుకున్నామని తెలిపారు. గుర్రాలగొంది గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేశామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అయ్యాయని ఎద్దేవా చేశారు. వానకాలం రైతు బంధు ఎగొట్టిండు..యాసంగి కూడా పావలా మందికి మాత్రమే రైతు బందు పడిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరైనా రైతు చనిపోతే దశదినకర్మ అయ్యేలోపే రైతు భీమ ఇచ్చే వాళ్ళం.. ఈ రేవంత్ రెడ్డి వచ్చాక అది కూడా బంద్ అయ్యిందని అన్నారు. గ్రామపంచాయితీ కార్మికులకు కనీసం జీతాలు ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. రూ.200 ఉన్న పింఛన్ 2వేలు చేసింది కెసిఆర్.

4000 ఇస్తానన్న రేవంత్ రెడ్డి పాత పింఛన్ నే ఇచ్చుకుంటా రెండు నెలలు ఎగొట్టాడు. దేవున్నే మోసం చేసిన రేవంత్ రెడ్డికి ముసలోల్లను మోసం చెయ్యడం ఓ లెక్కనా అని ఎద్దేవా చేశారు. దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పినవాడు ఎవరైనా ఈ భూమి మీద ఉన్నాడు అంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే అని చెప్పారు. అబద్దాలు చెప్తూ అధికారంలోకి వచ్చారని ఇప్పుడు అవ్వే అబద్దాలను కొనసాగిస్తూ పాలన నెట్టుకొస్తున్నారు. కెసిఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. కెసిఆర్ హయాంలో ఎకరం 40లక్షలు ఉన్న భూమి ఇప్పుడు 20లక్షలకు కుడా అమ్ముడుపోని దుస్థితి నెలకొందని చెప్పారు. ప్రజలకు పాలేందో నీళ్ళేందో అర్ధం అయి పోయింది. మాట మీద నిలబడే వాళ్ళు ఎవరో.. ఉత్త మాటలు చెప్పే వాళ్ళు ఎవరో ప్రజల మదిలో ఉంది. మల్లి మంచి రోజులు వస్తాయని అన్నారు.

సిద్దిపేట పట్టణం 1వ వార్డులో...

సిద్దిపేట పట్టణం 1వ వార్డ్ లింగారెడ్డి పల్లిలో గ్రామ దేవతల ప్రతిష్ఠ ఉత్సవాలలో శనివారంమాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. అమ్మవార్లకు మంచి పూజలు చేయాలి.. దేవుని మీద మనసు పెట్టి పూజలు చేయడం ముఖ్యమని చెప్పారు. లింగారెడ్డి పల్లి గ్రామం మున్సిపల్‌లో కలసిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఆలయాల అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని, గ్రామంలో వన దుర్గాదేవి, పెద్దమ్మ తల్లి, మహంకాళి అమ్మవార్లను దర్శించుకున్నాడు.

## బస్వాపూర్ గ్రామంలో బొడ్రాయి గ్రామదేవతల

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి - నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**

వెల్దుర్తి, మే 31,(తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో నూతనంగా బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో శనివారం మూడవరోజు గర్త సంస్కారం, యంత్ర, మూర్తి ప్రతిష్టలు, కళారోహణము, బలి ప్రధానం, పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా అసలు భిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని కోరుకున్న ట్లు తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు కిష్టా గౌడ్,పోతిరెడ్డి, బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పార్టీ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకుడు పడిగే నరసింహులు





మాజీ సర్పంచులు శేఖర్ మల్లేష్ గౌడ్ పాండు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గోవుల మృతిపై అసత్య ప్రచారాలు చేయవద్దు






- కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి.
- ఈ రోజు ఏమి గోవులు మృతి చెంద లేదు.
- ఐదుగురు పశువైద్యాధికారులతో నిత్యం గోవులకు వైద్య చికిత్సలు.
- తిప్పాపూర్ గోశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వేములవాడ, మే,31, తెలంగాణ పత్రిక: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్‌లోని గోశాలను కలెక్టర్ శనివారంఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు.

నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# సీడ్ ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీ మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి





కొడిమ్యాల మే.31.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో నల్గొండ, తిప్పైపల్లి, హిమ్మత్ రావు పేట, కోడిమ్యాల గ్రామాలలో సీడ్ ఫెర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి తనికి చేయడం జరిగింది. వానకాలం సమీపిస్తున్నందున సీడ్ స్టాక్ వెరిఫై చేయడం జరిగింది.

ఫెర్టిలైజర్ డీలర్స్తప్పకుండా రికార్డులు మెయింటేన్ చేయాలని, ఎప్పటికప్పుడు స్టాక్ అప్డేట్ చేసుకోవాలని అలాగే బిల్లులు సరిగా మెయింటేన్ చేయాలని తెలపడం అయినది. పత్తి,వరిసీడ్స్ విత్తనాలను తనికి చేసి శాంపిల్స్ సేకరించడం జరిగింది.నాణ్యత పరీక్ష నిమిత్తం వాటిని సీడ్ టెస్టింగ్ ల్యాబ్, హైదరాబాద్ కి పంపించడం జరుగుతుంది.పరీక్షలో ఏదేనినకిలీ విత్తనాలు తేలితే సీడ్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది.

# కామారెడ్డి జిల్లాలో పదవీ విరమణ సన్మాన మహోత్సవం



కామారెడ్డి ,మే 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది... జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్ ,ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు గార్ల పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ – రెవెన్యూ విక్టర్ గారు, బాన్స్వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులుగా పదోన్నతి పొంది 30సం.లకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారుఅదనపు కలెక్టర్ విక్టర్ గారు మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు... తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు.

# రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి



దుబ్బాక ప్రతినిధి,మే31(తెలంగాణ పత్రిక): రైతులు ఆధునిక పద్ధతులను పాటిస్తూ, రసాయన మందులను వాడకం తగ్గించి,సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డా.రవి, సీఆర్ఐడీఏ శాస్త్రవేత్త డా.శరత్ చంద్రన్, ఎన్ఏఏఆర్ఎం శాస్త్రవేత్త డా.పి.సి మీనా అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం, తిమ్మక్ పల్లి గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐసీఏఆర్ శాస్త్రవేత్తలు పర్యటించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విత్తన కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, విత్తనాలు కొన్న తర్వాత రైతులు ఖచ్చితంగాబిల్లు తీసుకోవాలని, బిల్లు ప్రాముఖ్యత గురించి వివరించటం జరిగిందన్నారు. నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు వివరించడం జరిగిందన్నారు. అలాగే వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటల సాగుపై ఎరువుల యాజమాన్యం గురించి,పైన తెలిపిన పంటలతో అధిక దిగుబడినిచ్చే రకాలను సూచించడం జరిగిందన్నారు. సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి తెలిపడం జరిగిందని.కిసాన్ సారథి పోర్టల్ గురించి రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్.నరేష్, ఏఈఓ రజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిజం పనిచేస్తుంది

## టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలకు హాజరైన గౌటే గణేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 31: హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ గౌట గణేష్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిజం పనిచేస్తుందని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేలా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు

## సోమవారం ప్రజావాణి వాయిదా..!

కామారెడ్డి ,మే 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : వచ్చే సోమవారం నాటి ప్రజావాణి వాయిదా వేస్తున్నట్లు హాయ్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జూన్ 2 నాటి (సోమవారం) ప్రజావాణి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా దరఖాస్తులు సమర్పించ దలచిన వారు కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 25 లో సమర్పించవచ్చని తెలిపారు. జూన్ 9జరిగే ప్రజావాణి కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ : మే 31 ( తెలంగాణ పత్రిక ) అనంతగిరి మండల పరిధిలోని చనుపల్లి సబ్ స్టేషన్ 11 కెవి త్రిపురారం ఫీడర్ మీద చెట్టు కొమ్మలు తొలగించాల్సి ఉన్నందున నేడు ఉదయం ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు త్రిపురారం గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అనంతగిరి ఏఈ ప్రకటనలో తెలిపారు.

## బస్వాపూర్ గ్రామంలో నూతనంగా బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమం

బస్వాపూర్ గ్రామంలో నూతనంగా బొడ్రాయి, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం కార్యక్రమంలో శనివారం మూడవరోజు గర్త సంస్కారం,యంత్ర, మూర్తి ప్రతిష్టలు,కళారోహణము, బలిప్రధానం, పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని గ్రామదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా అసలు భిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు కిష్టాగౌడ్, పోతిరెడ్డి, బస్వాపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ ,టిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పార్టీ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ సీనియర్ నాయకుడు పడిగే నరసింహులు మాజీ సర్పంచులు శేఖర్ మల్లేష్ గౌడ్ పాండు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి

**- 30 మంది విద్యార్థుల వరకు కనీసం ముగ్గురు టీచర్లను నియమించాలి**

**- సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి తరగతికి ఒక టీచర్ చొప్పున ఉండాలి**

**- ఇలా అయితేనే నాణ్యమైన విద్య అందుతుంది**

**-పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు**





నంగునూరు, మే 31(తెలంగాణ పత్రిక): ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు కనీసం ముగ్గురు టీచర్, విద్యార్థుల సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి ప్రీ ప్రైమరీ తరగతిని పరిగణనలోకి తీసుకొని తరగతికి కనీసం ఒకఉపాధ్యాయుడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత యూడైస్ సంఖ్య ఆధారంగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం విడుదల ఉత్తర్వులు విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేస్తున్నాయని తెలిపారు. బడిబాట కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు 90 మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు, పూర్వ ప్రాథమిక తరగతి ఉంటే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవస్థను పరిశీలించకుండా పాఠశాలలు తెరిచే ముందే సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం విద్యా వ్యవస్థలో గందరగోళంలో నెట్టి వేయడమే అన్నారు. ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ తో సంబంధం లేకుండా వేసవి సెలవుల్లో ప్రతి ఇల్లు తిరిగి విద్యార్థుల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వందల పాఠశాలల్లో వేసవి శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదన్నారు. విద్యార్థులు లేనిచోట పని చేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరైనదేనని, ఈ సర్దుబాటు బడిబాట పూర్తయ్యాక విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని సర్దుబాటు చేయాలని కోరారు.

**ప్రాథమిక పాఠశాలలు పటిష్టం కావాలి**

విద్యార్థులు విద్యా ప్రమాణాలతో ఉన్నతంగా ఎదిగి, అన్ని సామర్థ్యాలను సాధించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదనిపేర్కొన్నారు. మౌలిక వసతులు బాగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వంజారీ చేసిన ఉత్తర్వుల్లో 60 మంది పిల్లలు ఉంటే కేవలం ఇద్దరు, 90మంది వరకు ముగ్గురు టీచర్లు అని పేర్కొనడం దురదృష్ట కరం అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థుల సంఖ్య 30 మంది ఉంటే కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు, సంఖ్య 30 మందికి పైబడి ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ఉంటే విద్యార్థులు ప్రైవేటు పాఠశాల వెళ్లకుండా ఉంటారని తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఆదరాబాదరాగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయ సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం గందరగోళానికి దారితీస్తోందని వాపోయారు. ఈ ఉత్తర్వుల వల్లప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని చెప్పారు. ప్రభుత్వం విద్యా శాఖ అధికారులు ఆలోచించి ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతి విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవడమేకాక,ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగాఉపాధ్యాయుల సర్దుబాటును బడిబాట అనంతరం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచడానికి పీఆర్టీయూ నిరంతరం పనిచేస్తుందని, హేతుబద్ధంగా ఆమోద యోగ్యంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం సర్దుబాటు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 31.(తెలంగాణ పత్రిక ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లిన కుటుంబ బాధితులు. తక్షణమే స్పందించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో,గంగారం మండల కేంద్రంలో మోకాల సారమ్మ పక్షవాతంతో బాధపడుతు హాస్పటల్కు వెళ్తున్న క్రమంలో,బైక్ పైనుండి కింద పడటంతో కాలుకు చేయికి బలమైన గాయాలు కావడంతో, ఆమె లేచి నడవలేని స్థితిలో ఉండగా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా జజ్జరి ఎర్ర వెంకటయ్య కుమారుడు జజ్జరి సమ్మయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కొద్దిరోజులు కిందట మృతి చెందాడు. చేతి కందినా కొడుకు మరణించడంతో, తన తల్లి జజ్జరి సారమ్మ బెంగతో కొద్దిరోజుల క్రితం తను కూడా మృతి చెందింది. భార్య కొడుకు ఇద్దరు మరణించడంతో ఎర్ర వెంకటయ్య దిక్కు తోచని స్థితిలో కుమిలిపోతూ,పూట గడవని స్థితిలో బాధపడుతున్న క్రమంలో ఆకుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చిన నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిగ విజయ్ కుమార్,గంగారం మాజీ సర్పంచ్ చింత సారక్క, బక్కయ్య, సీనియర్ నాయకులు జజ్జరి సాంబయ్య, బుర్క యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను మోసగించిన రేవంత్ సర్కార్..!

**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు స్థానం కల్పించాలి..!!**

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్**



హుస్నాబాద్ఆర్సి ప్రతినిధి, మే 31 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర జనాభాలో 10% ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకుగానే చూస్తుందని, ప్రజా పాలన ముసుగులో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరిగిందని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్ ఆరోపించారు. హుస్నాబాద్లో శనివారం గిరిజన సంఘాల నాయకులతో సమావేశమై అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి22 నెలలు గడుస్తుందని, కానీ ఇప్పటివరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవగా,గిరిజనులకు ఇచ్చిన హామీలను ఏఒక్కటి అమలు చేయకుండా జాతిని పూర్తిగా విస్మరిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో 45% లంబాడి, గిరిజనులే ఉన్నారని వారిఓట్లతోనే నేడు సీఎంసీటు మీద కూర్చున్నారని, కనీసం కృతజ్ఞత భావంలేకుండా లంబాడిలను జ కించపరుస్తూ, కనీసం ప్రభుత్వంలో ఏఒక్క నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా అవమాన పరుస్తున్నారని అన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదివి ఇవ్వకుంటే.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామా గ్రామాల,తండాలలో కాంగ్రెస్ మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని అన్నారు గిరిజన సంఘాల ఆధ్వర్యంలోతండా తండాలు తిరిగి గిరిజన జాతిని మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయొద్దని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించి ఆపార్టీ అభ్యర్థులను ఓడిస్తామని హెచ్చరించారు. ఈ గిరిజన సంఘాల సమావేశంలో భీమదేవరపల్లి మాజీ జెడ్పిటిసి మాలోతురామచంద్రనాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుసత్యం నాయక్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భూక్యా కృష్ణ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మోతిలాల్ నాయక్, హుస్నాబాద్ గిరిజన సంఘాల కోఆర్డినేటర్ భూక్యా తిరుపతి నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకమాత అహల్యా బాయి హెూల్కర్ జయంతి ఉత్సవాలు





గజ్వేల్ టౌన్,మే31,(తెలంగాణ పత్రిక): లోకమాత అహల్యా బాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ముగింపు ఉత్సవాలను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం ఘనంగా నిర్వహించారు. యావత్ భారత ప్రజానీకానికి ఆదర్శప్రాయులైన అహల్యా బాయి హెూల్కర్ జీవిత చరిత్ర గత పాలకుల కారణంగా మరుగునపడి పోయింది. స్ఫూర్తిదాయకమైన ఆమె జీవిత చరిత్రను అందరికీ తెలియజేసి ప్రేరణ కలిగించాలనే సంకల్పంతో గత సంవత్సర కాలంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ లో అహల్యా బాయి జీవిత చరిత్ర పైన ఉపన్యాసాలు, వ్యాసరచన, డ్రాయింగ్,క్విజ్ పోటీలు,వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేశ్ బాబు అధ్యక్షత వహించగా, చిన్మయ మిషన్ స్వామి యజ్ఞానంద ముఖ్య అతిథిగా, సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ కరెడ్ల రుక్మిణి ముఖ్య వక్తగా, మహిళా సహ కన్వీనర్ నందా దేవి హాజరయ్యారు. శ్రీమతి ఉషశ్రీ, హరిణ పవన్, సావిత్రి వ్యాఖ్యాతలు గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1725 మే నెల 31 వ తేదీన మహారాష్ట్ర లోని చౌండి అనే చిన్న గ్రామంలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన అహల్యా బాయి స్వయం కృషితో ఎదిగి ఇండోర్ మహా రాణి గా ముప్పై ఏళ్ల సమర్థవంతంగా, ఆదర్శప్రాయమైన పాలన అందించి 1795 ఆగస్టు 13 రోజు శివైక్యం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడు డా. సాయినాథ్ రెడ్డి,కన్వీనర్ డా. శ్రీధర్, డా.నాగేందర్, కార్యకర్తలు సందీప్, అరవింద్, పిఈటీ నాగేశ్, రాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన హరి కృష్ణరెడ్డి

దుబ్బాక ప్రతినిధి,మే31 (తెలంగాణ పత్రిక):తోగుట మండలం గుడికందుల గ్రామానికి చెందిన పలువురికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో శనివారం పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి చినరాముగారి శివమ్మ 18వేలు, ఆకుల రచన 12వేలు, చిన్నరాముగారి చంద్రయ్య 18వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగాహరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య, ఆత్మ కమిటీ మాజి డైరెక్టర్ బైరా గౌడ్, నాయకులు గురువారెడ్డి, భూపాల్ రెడ్డి, ఉప్పరి కమలాకర్, యోహాను, రాకేష్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన హరీశ్ రావు



నంగునూరు, మే 31 (తెలంగాణ పత్రిక):
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన రంగు రాహుల్ గౌడ్ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శనివారం రాహుల్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. కొడుకు మరణంతో శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి, ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

**కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను ఆదేశించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,**



సత్తుపల్లి మే 31 (తెలంగాణ పత్రిక): ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు, ఇల్లు లేని పేదవారికి ఒక్క ఇల్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసిన తీరు దోచుకోవడానికి డ్యాములు కట్టినట్టు కట్టి అమాయక ప్రజలను కేసుల్లో ఇరికించి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను పక్కనపెట్టి, వందలాది మందియువత బలిదానాల అనంతరం గద్దెను ఎక్కి నిరుపేద కుటుంబాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ నేతల నియంత పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలన్నీ దివాలా తీశాయని అన్నారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన పథకాలను తీసుకు వచ్చామని పేదోళ్ల కడుపు చూసి సన్న బియ్యంతో అన్నం పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు, కాంగ్రెస్ ప్రజాపాలనలో కక్షలు కార్పన్యాలకు తావివ్వకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్లామని తెలిపారు,జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైంది అన్నారు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి,? ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలలకే రైతన్నలకు ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలియజేయండి.? మన ప్రభుత్వంలో ప్రతినెల పేదోడి కరెంట్ బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందని గుర్తు చేయండి.? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ఫండ్,షాదీముబారక్, ఆసరా పింఛన్లు, నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి కట్టిస్తున్నామని వివరించండి.? వడ్లు పండించిన రైతన్నల బ్యాంకు ఖాతాలో బోనస్ వేసిందని గుర్తు చేయండి,? సుమారు 500 కోట్లతో సత్తుపల్లి నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయండి? పార్టీలు వర్గాలు చూడకుండా అర్హులు అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామని లబ్ధిదారులను చూపించండి.? జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చర్చించండి.? ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు అందించామని రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలు అమలవుతాయని తెలిపారు, నియోజకవర్గంలో రాత్రింబగళ్లు అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం ఉన్నతాధికారులతో సమీక్షలు జరుపుతూ ముఖ్యమంత్రి కేబినెట్ మంత్రుల దగ్గరకు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు వివరించి పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. దశాబ్దాలుగా కల్లూరు ప్రజల చిరకాల కోరికను భుజానికి ఎత్తుకున్న ఎమ్మెల్యే దంపతులు అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేస్తూ కల్లూరు పంచాయతీని మున్సిపాలిటీగా మార్చిన ఘనత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కే చెందుతుందని ప్రజలు చర్చించుకోవడం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలను అర్హులకు మాత్రమే అందిస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి,చర్చించండి,సమస్యలుంటే తనకు తెలియజేయండి అంటూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు న్యాయం చేసి తీరుతామని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలలో అగ్ర తాంబూలం సత్తుపల్లి నియోజకవర్గానికి వచ్చేలా అహర్నిశలు కృషి చేస్తున్నామని రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో పథకాలన్నీ అమలయ్యేలా ముఖ్యమంత్రి రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు మరిన్ని కొత్త పథకాలపై అధ్యయనం చేస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలన్నీ నాశనం చేశారని గత పాలకులు చేసిన తప్పిదాల వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు 15 వేల కోట్లు వడ్డీలు కట్టడానికి సరిపోతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పేర్కొన్నారు,

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాడ

## మృతుల కుటుంబాలకు సిపిఐ ప్రగాఢ సంతాపం



హుస్నాబాద్ ఆర్ సి ప్రతినిధి, మే 31 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని 20 వార్డుకు చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి మోర శ్రీహరి ,13వార్డుకు చెందిన గంగరవేని రాజయ్య గుండె పోటుతోమృతి చెందగా,12 వార్డుకు చెందిన వడ్డేపల్లి వెంకటరమణ ఆనారోగ్యంతో, అక్కన్నపెట మండలం అంతక్కపేట మాజీ ఎంపిటిసి జంగపెల్లి ఐలయ్య సతీమణి మెండవ్వ మరణించగా శనివారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసు కుంటున్నారు. అనంతరం వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించాలనికోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,అక్కన్నపెట సిపిఐ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎగ్గోజు సుదర్శన్ చారి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,చోప్పరి పాపయ్య,కంది మెహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దారుడు మూడు నెలల సన్నబియాన్ని ఈ నెలలో తీసుకోవాలి



నల్లబెల్లి మే 31 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రోజు రేషన్ షాపు డీలర్ల తో సమావేశం ఏర్పాటు చేయనైనది. ప్రభుత్వం మూడు నెలల సన్న బియ్యన్ని రేషన్ కార్డు దారులకు ఒకే దఫా గా ఇవ్వనున్నందున, ప్రతి కార్డు దారునికి ( 6 %ఇ%3) 18/- కిలోల చొప్పున తప్పక పంపిణీ చేయవలసినదిగా, ఇట్టి సమావేశం నందు రేషన్ డీల్లర్లకు తెలియజేయనైనది. తక్కువ గా పంపిణీ చేసిన డీలర్ పై చర్యలు తీసుకో బడునని హేచ్చరించనైనది. కావున ప్రతి రేషన్ కార్డు దారుడు తప్పక మూడు నెలల సన్నబియ్యని, ఈ నెలలోనే రేషన్ షాపు డీలర్ దగ్గర తీసుకోవలసినదిగా తెలియజేయనైనది.

## ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం



గజ్వేల్ టౌన్,మే31,(తెలంగాణ పత్రిక)
అన్నదాతకు మోదీ మద్దతు 14 ఖరీఫ్ పంటలకు ధర పెంచినందుకు గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం అంబేద్కర్ సర్కిల్ దగ్గర భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి బీజేపీ సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి మర్కంటి ఏగొండ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ పట్టణ మండల బిజెపి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు,,,

### : జిల్లా కలెక్టర్ హనుమంతురావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 31 (తెలంగాణ పత్రిక)
తేది. 02.6.2025 నాడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో జూన్ 2 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## కోనాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమం.



కోటగిరి తెలంగాణ పత్రిక మే 31.బాన్సువాడ నియోజకవర్గంలోని కోనాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని చేపడుతూ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో తమరి పిల్లలను చేర్పించాలని కోరారు. .పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బడిబాట అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ ముఖ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినచో పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని పిల్ల పిల్ల తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు ప్రభుత్వ ఉపాధ్యాయులు సులువైన పద్ధతిలో విద్యను బోధిస్తూ అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పిస్తారన్నారు. ప్రభుత్వం తరపున ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేస్తారని తల్లిదండ్రులకు తెలిపారు. గ్రామంలోని పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ప్రభుత్వ ఉద్యోగులుగా చేరి వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను చేస్తూ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నబి మాజీ సర్పంచ్ వెంకట రమణారావు దేశ్ ముఖ్ కార్యదర్శి భరత్ పాఠశాల చైర్మన్ శ్రీను సిహెచ్ కటికే మోతీరాం డాకయ్య పాపయ్య సాయిలు పిల్ల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ బై గాని వీరస్వామి కి నివాళి ఎం సి పి ఐ (యు)



నర్సంపేట మే 31 (తెలంగాణపత్రిక) గడిచిన 32 ఏళ్లుగా ఈనాడు పాత్రికేయ వృత్తిలో అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ చేసిన ప్రజా పోరాటాలలోను తనదైన శైలిలో మద్దతుగా నిలుస్తూ.. సోదరుడు బైగాని రాజమౌళి గారి రాజకీయ ఎదుగుదలలో క్రియాశీల పాత్రను పోషించినారు. వారి అకాల మరణం పట్ల ఎం సి పి ఐ(యు) ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, నాగెల్లి కొమురయ్య, దుగ్గొండి మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్, బుడిమే సురేందర్, పేర బోయిన చేరాలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థుల పాలిట దేవాలయాలు



వెల్గటూర్ మే 31(తెలంగాణ పత్రిక) ప్రభుత్వ విద్యాశాఖ మరియు జిల్లా విద్యాశాఖ యొక్క ఆదేశాల మేరకు గతంలో విద్యార్థులు లేక మూసివేసిన పాఠశాలలను మళ్లీ పున: ప్రారంభం కోసం కుమ్మరిపల్లి గ్రామంలో మండల విద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు మరియు తల్లిదండ్రులతో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన ఆంగ్ల మాధ్యమంలో విద్యను, ఉచిత పుస్తకాలు, రెండు జతల దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం మరియు ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉచిత నోట్బుక్కుల పంపిణీ కూడా చేయడం జరుగుతుందని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి నీలం సంపత్,సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు కొప్పుల సాగర్, వేల్పుల రవి, ముచ్చర్ల తిరుపతి, పాఠశాల సహాయకులు సత్యనారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రాష్ట్రవ్యాప్తంగా పౌర హక్కుల "దినం" చేసారా

### - ఎస్సీ ఎస్టీ కమిషన్, పౌర హక్కుల చట్టం ఎవరికోసం

- చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎవరిది.. - నిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ బాధ్యతలు చేపట్టాలి. - బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ. కొత్తగూడెం నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్



కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఏర్పడిన తర్వాత పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేసి ప్రతి నెల 30వ తేదీన ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం మరియు పౌర హక్కుల పరిరక్షణ చట్టం గురించి బాధిత వర్గాలలో అవగాహన కల్పించాలి. దీనికోసం జిల్లా కలెక్టర్ మొదలుకొని మండల, గ్రామ, వార్డుల వరకు ప్రచారం చేస్తూ కార్యక్రమాన్ని ప్రతినెల నిర్వహించాలి. "పౌర హక్కుల దినోత్సవం" అనగా పౌరులకు తమ హక్కులు, విధులు, చట్టాలు, పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం ప్రధానంగా ఎస్సీ ఎస్టీ ప్రజలపై జరిగే వివక్షత, దోపిడి, దౌర్జన్యాలకు అభిముఖంగా తమ స్వాభిమానాన్ని పరిరక్షించుకునే చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమం. ఇది జిల్లా వ్యాప్తంగా కనుమరుగు అవడం ప్రభుత్వ శాఖల పనితీరు దళితుల పట్ల ఉన్న ప్రేమ నిరూపణ అవుతుంది. హక్కులలో, అవకాశాలలో తమ భాగస్వామ్యాన్ని పొందుకోవడానికి, ఉన్నతమైన జీవితాలు జీవించడానికి, దోపిడి, దౌర్జన్యం, వివక్షత లేని సమ సమాజంగా ధర్మ మార్గంలో నడవడానికి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించు కోడానికి, రిజర్వేషన్ ఫలాల అభివృద్ధికి చట్టాలపై ప్రజలకు అవగాహన అవసరం. ఈ చైతన్యం లేకపోవడం మూలంగా స్వాతంత్ర భారత దేశంలో 90% బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం ప్రధానంగా ఎస్సీ ఎస్టీలు పీడితులుగా ఉన్నారని, రాష్ట్రంలో సామాజిక సర్వ రోగాలకు, ప్రజా చైతన్యమే పరిష్కార విప్లవమన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, జిల్లా కార్యనిర్వాహక శాఖ, మెజిస్ట్రేట్, పోలీస్ విభాగాలు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనిపై శ్రద్ధ వహించి రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల నిర్వహించాల్సినపౌరహక్కుల దినోత్సవాన్ని గ్రామ గ్రామాన,వాడవాడన నిర్వహించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రచార కార్యక్రమాలలో,ఎస్సీఎస్టీ కమిషన్ మరియు పౌర హక్కుల ప్రచార కమిటీ తో ప్రజా సదస్సులు ఏర్పాటు చేయడానికి, సహకరించడానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ కొత్తగూడెం ప్రధాన స్రవంతి సహకరిస్తుందని పౌర సమాజం తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ పౌర సమాజం తరఫున డిమాండ్ చేశారు.

## ఆవిర్భావ దినోత్సవంలో 100 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..



హుజురాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని ఆయన తెలిపారు. వార్డులలో డ్రైన్, నాలాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జిరాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఓ దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ బాసట...!

### ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెక్కులను అందించిన మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్ ఆర్. సి ప్రతినిధి, మే 31 (తెలంగాణ పత్రిక): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలను మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మరియు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కుటుంబీకులను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గత నెల 27వ తేదీన కోహెడ మండలం బస్వాపూర్ లో రాంపూర్ క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య, బండోజు గణేష్ మృతుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి బిఅర్ఎస్ పార్టీ తరుపున 5 లక్షల రూపాయల చెక్కులను బస్వాపూర్ లోని వారి ఇంటివద్దకు వెళ్లి అందించారు ఈ సందర్భంగా హరిష్ రావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కుటుంబపెద్దని కోల్పోవడం బాధాకరమని వారి మృతి తీరని లోటు అని వారి కుటుం బాలకు బిఅర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నకుంట చెరువును పరిశీలించిన ప్రభుత్వ అధికారులు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 31 తెలంగాణ పత్రిక : కంటోన్మెంట్ నియోజకవర్గంలో చెరువులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు స్పష్టం చేశారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని చెరువుల పూడిక తీత పనులు కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు.చిన్న వర్షానికే నుండి పోతున్న చెరువులను గుర్తించిన హెచ్ఎండిఏ,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వాటిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో బోయన్ పల్లి లో ఉన్న రామన్నకుంట చెరువును అధికారులు పరిశీలించారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని చెరువులను సుందరీకరణ చేయడానికి సంబంధిత ఉన్నత అధికారులకు సాధ్యా సాధ్యాలను పరిశీలించి నివేదిక పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లిలోని ఆరోవవార్డ్ లోశనివారం రామన్నకుంట చెరువును ఎమ్మెల్యే తో కలిసి హెచ్ఎండిఏ, రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు చెరువును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు ఏఈ రంజిత్, నవీన్,ఇతర ఉన్నత అధికారులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్,సదానంద్, మారుతి తదితరు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అన్ని ఏర్పాట్లు చేయాలి





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 31: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఇందుకుగాను అవసరమైతే రైన్ ప్రూఫ్ టెంటు వేయించాలని చెప్పారు.వివిధశాఖల అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించాలని, అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలను అందించే వైద్య ఆరోగ్య, ఫైర్ ,ఆర్అండ్ బి తదితర శాఖలు వారి శాఖల ద్వారాముఖ్యమైన సేవలు ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించగా, వేడుకలకు వచ్చే వారందరికి కుర్చీలు, తాగునీరు ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల వివరాలను, షెడ్యూల్ ను తెలియజేస్తూ ,జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని,ఉదయం 9 గంటల 45 నిమిషాలకు క్లాక్టవర్ సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంత్రితో పాటు ,జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారని, ఉదయం 10 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాక ఆవిష్కరణ ,శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ సుదర్శన ఉంటుందని తెలిపారు.క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో డయాస్ తో పాటు, ఇరువైపుల ప్రముఖులు ప్రజలు, మీడియా, అధికారులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని,వర్షం వచ్చిన తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ,పరేడ్ గ్రౌండ్లో మున్సిపల్ కమిషనర్, తసిల్దార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ ద్వారా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యమైన శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఉద్యోగులందరూ పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలని చెప్పారు .విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్.ఈని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మే/ 31 /(తెలంగాణ పత్రిక ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.వి జయ లక్ష్మి కి రూ.60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు...

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మే 31,(తెలంగాణ పత్రిక) హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, పాల్గొన్నారు.

# అవయవాలు రాకముందే పసికందును చంపి రోడ్డున పడేసిన తల్లి

## అమానుషత్వానికి ఇదే పరాకాష్టా! మానవతా విలువలు ఎక్కడికి పోతున్నాయి..?



పటాన్చెరు మే31.(తెలంగాణ పత్రిక) ఇంద్రేశం వద్ద గుప్తా హిల్స్ సమీపంలో చోటుచేసుకున్న విషాదకర ఘటన మనిషి క్రూరతను మళ్ళీ ఒకసారి ప్రపంచానికి చాటింది. ఒక అభాగ్య చిన్నారిఇంకా జన్మించకముందే, పూర్తిగా అవయవాలు అభివృద్ధి చెందకముందే రోడ్డుపై విసిరేయబడింది. కనీస మానవత్వం లేకుండా ఒక అమాయక జీవాన్ని నిర్దాక్షిణ్యంగా త్యజించిన ఈ హృదయ విదారక సంఘటన స్థానికులను కుదిపేసింది మానవతా విలువలు ఎక్కడికి వెళ్లిపోతున్నాయి ఈ అమానుష ఘటనకు నిలువెత్తు నిదర్శనం. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత శిశువును పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణుల సహకారంతో విచారణ కొనసాగుతుండగా, %వీణ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి అంత్యక్రియలు నిర్వహించబడ్డాయి ఇది కనీస మానవతా గౌరవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి సంఘటనలు సమాజాన్ని మేల్కొల్పేలా చేయాలి. ఇది వ్యక్తిగతంగా కాక, మన మొత్తం వ్యవస్థపై మచ్చగా మిగులుతుంది. మహిళల ఆరోగ్యం, గర్భధారణ సమస్యలు, అభద్రతలు, సామాజిక ఒత్తిళ్లు ఇవన్నీ మూలకారణాలపై సమగ్ర అవగాహన అవసరం.

# ముగిసిన వేసవి క్రీడా వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం



వెల్గటూర్ మే 31(తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ కేంద్రం నేటితో ముగియడం జరిగింది. శిక్షకులు కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగిన ఇట్టి శిక్షణ కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి 7సంవత్సరాల నుండి 14సంవత్సరాల వయస్సు గల 62 మంది బాల బాలికలు ఇట్టి శిక్షణ శిబిరంలో నెలరోజుల పాటు శిక్షణ పొందడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇట్టి శిక్షణ శిబిరం జరుగుతున్నన్ని రోజులు మాకు సహకరించిన జిల్లా యువజన క్రీడా అధికారి రవికుమార్ ,జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ గురిజాల బుచ్చి రెడ్డి కి,క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసిన గంద్ర విష్ణువర్ధన్ రావుకి,పిల్లల యొక్క తల్లిదండ్రులకి, వెల్గటూర్ పి హెచ్ సి నుండి వచ్చిన ఆశావర్కర్లు విజయ,శారదలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇట్టి ముగింపు కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది దొరిశెట్టి సురేష్,పెద్దూరి భరత్ కుమార్, నక్క సురేష్, విష్ణుభక్తుల వెంకటేష్,బొమ్మకంటి కమలాకర్, గాజుల శ్రీనివాస్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మూగల సంతోష్,ఆకుల సుమన్, లకుమల్ల సాయి,కొండ సాయినాథ్,మ్యకల వికాస్,అరవింద్,గుమ్ముల రాహుల్, మోతే సాయి,మరియు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుందాం

## జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు...


**కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**




పరకాల నియోజకవర్గం మే 31 (తెలంగాణపత్రిక) పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుపుకుందామని,దానికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మార్కెట్ యార్డు ఆవరణలో సంక్షేమ పథకాల వివరాలు,ఫోటో గ్యాలరీ రూపం లో ఏర్పాటు చేయాలని అన్నారు.

అలాగే పరకాల నియోజకవర్గంలోనిఅర్హులైన లబ్ధిదారులకు జూన్ 2వ తేదీన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు,నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు రూ 500 బోనస్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, ఎల్ ఓ సి వివరాలు,తదితర సంక్షేమ పథకాల వివరాలను ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు

# జూన్ 03 నుంచి గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు : తహసీల్దార్ సర్ఫరాజ్





నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 31 (తెలంగాణ పత్రిక): మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 03 నుంచి 20వతేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.ఏ. సర్ఫరాజ్ నవాజ్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. షెడ్యూల్ విడుదల ప్రకారం ఆయా తేదీల్లో మండల రెవెన్యూ అధికారులంతా తమ గ్రామాల్లో అందుబాటులో ఉంటారని తమ భూ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నిరుపేద కుటుంబాలకి హార్దిక సహాయం అందజేత

## -గొప్ప మనసు చాటుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్



యాచారం మే31 (తెలంగాణ పత్రిక):-నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం మాల్ గ్రామపంచాయతీ పరిధిలో దళిత కుటుంబానికి చెందిన స్వీపర్ జంగిలి లింగమ్మ యాదయ్య కుటుంబ యజమాని అయిన జంగిలి సాయిలు మరణించినందున వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున దశదినకర్మ కుహాజరైవారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం,అలాగే జాపాల నరసింహతండ్రిజాపాల రామచంద్రయ్య మరణించినందునవారికుటుంబానికి 5000/-రూపాయలు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్,నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్,చిన్నోళ్ల రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ ఆలంపల్లి వెంకటయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ బైగాని వీరస్వామి గౌడ్ మృతి

# నివాళులు అర్పించిన మెపా తెలంగాణ




నర్సంపేట మే 31 (తెలంగాణపత్రిక) వీరస్వామి మరణం జర్నలిస్ట్ మిత్రులకు తీరని లోటు.మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ సీనియర్ జర్నలిస్టు 36 సంవత్సరాల జర్నలిజం వృత్తిలో పనిచేసిన అనుభవంతో ఎందరికో మార్గ నిర్దేశంగా ఉంటూ ఎందరినో జర్నలిస్టును తయారుచేసి చాలామందికి మార్గదర్శకుడు అయ్యాడు వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన బైగాని వీరస్వామి గౌడ్. ఆయన మృతి జర్నలిస్టు లోకానికి మిత్రులకు తీరని లోటుగా ఉంటుందని శనివారం నాడు ఎం ఈ పి ఏ మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి సింగారపు రామకృష్ణ, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించి మౌనం పాటించారు.

ఈ సందర్భ ంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... బైగాని వీరస్వామి గౌడ్ జర్నలిజం వృత్తిలో ఎందరికో గురువుగా ఉండేవారని సామాజిక స్పృహ సేవ గుణం ఉన్న ఆయన మృతి అటు జర్నలిజం పెద్దలకు మిత్రులకు కుటుంబ సభ్యులకుతీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లిమెపారాష్ట్ర కార్యదర్శి దండుచిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్, దుగ్గొండి మండల మెపా అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి, ప్రధాన కార్యదర్శి జటబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులు సంకెళ్ళ స్వామి, ప్రచార కార్యదర్శి నీరటి మురళి, బోళ్ళ శ్రీకాంత్, పొన్నం రాజు లతో పాటు మెపా దుగ్గొండి మండల నాయకులు పాల్గొన్నారు

# ధూమపానానికి దూరంగా

**- (మే 31ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవం)**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 31)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం జ్ఞాన విజ్ఞాన వేదిక, సి. రామరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు కోటి మంది పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. భారత దేశంలో కూడా ఇటువంటి మరణాలు అధికంగానే ఉన్నాయని తెలిపింది.నిజానికి పొగతాగడం అంటే జీవితానికి పొగ పెట్టుకోవటమే. ఎలా అంటే పొగాకుతో నేడు ఎన్నో అనారోగ్యాలు సంభవిస్తున్నాయి. సిగరెట్ తాగడం వల్ల గుండె, ఊపిరతిత్తులకు సంబంధించిన వ్యాధులతో పాటు క్యాన్సర్, డయాబెటిస్, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు వస్తున్నాయి. ఆస్తమా రావడానికి సిగరెట్ తాగడం కూడా ఓ కారణమే. దీంతో పాటు పొగాకుతో కూడిన గుట్కా కూడా మనిషికి ప్రాణాంతకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పొగాకు మూలంగా సంభవించే వ్యాధులపట్ల చైతన్యం కలిగిం చేందుకు ప్రతి ఏటా మే 31న వరల్డ్ నో టొబాకో డే'ను నిర్వహిస్తున్నారు ఈరోజు ప్రజలకు పొగ త్రాగడం వలన వచ్చే అనారోగ్యము గురించి తెలియజెప్పడమే ముఖ్య ఉద్దేశము . సమాజములో స్వచ్ఛంద సంస్థలు , ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు , అన్ని పాఠశాలలు , ఆ రోజు స్వచ్ఛందముగా ర్యాలీలు , సభలు , సమావేశాలు జరిపి ధూమపానము వలన జరిగే నస్టాలను ప్రజలకు తెలియజేయాలి . ధూమపానం చేయడం నేడు ఫ్యాషన్ అయిపోయింది. ఎవరింట్లోనైతే పెద్దలు ధూమపానం చేస్తుంటారో ఆ ఇంట్లోని పిల్లల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. ధూమపానం చేసేవారికన్నా ఆ వ్యక్తి చుట్టుపక్కలనున్న వ్యక్తి ఆరోగ్యంపై పొగ ప్రభావం అధికంగా ఉంటుంది. ధూమపానము రక రకాలుగా ప్రజలలోకి చొచ్చుకుపోయినది. సిగార్, ముక్కుపొడుము, -తంబాకు ,కారా కిల్లీగాను ,చుట్టలు బీడీల రూపంలో దీనిని సేవిస్తున్నారు .ఇన్ని రకాలుగా పొగాకు లభించడం తో బాటు " ఖైనీలు , గుట్కాలు , పాన్పరాగ్ , "మొదలగు రాకకాల పేర్ల తో పొగాకు ఉత్పత్తులు లభిస్తున్నాయి . గ్రామీణ ప్రాంతంలో వీటి వినియోగం ఎక్కువగా ఉంటున్నాయి.గుండెజబ్బులకు, రక్తం గడ్డకట్టి వచ్చే పక్షవాతం వంటి వ్యాధులకు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమయ్యే ధూమపానమును పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉన్నది . ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు సిగరెట్, బీడీ వంటి పొగాకు పదార్థాల ప్యాకెట్లపై తేలు బొమ్మ, కాన్సర్ లేదా కాన్సర్ రోగి బొమ్మను ముద్రించాలని ప్రకటించడం హర్షదాయకము.మన దేశంలో మహిళలతో పోల్చుకుంటే పురుషులలో పొగ తాగే అలవాటు ఎక్కువగా ఉంది. పొగ తాగేవారుతో పాటు,పొగను పీల్చేవారికి కూడా నష్టం జరుగుతుంది.అందుకే ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం పై ఆంక్షలు విధించింది.పొగాకు వినియోగానికి ఎంత దూరంగాఉంటే అంత మంచిదని వైద్య నిపుణుల సలహా.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 1988 నుంచి ఏటా పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తోంది.ఈ సంవత్సరం, 2025, ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క థీమ్ " అప్పీల్‌ను అన్‌మాస్కింగ్: పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం ". ఈ థీమ్ పొగాకు మరియు నికోటిన్ పరిశ్రమలు తమ అసురక్షిత ఉత్పత్తులను ఆకర్షణీయంగా మార్చడానికి ఉపయోగించే తప్పుదారి పట్టించే పద్ధతులను బహిర్గతం చేయడం మరియు సవాలు చేయడంపై దృష్టి పెడుతుంది.కరోనా మహమ్మారి ప్రభావం వల్ల పొగ రాయుళ్ళు మరింత ఇబ్బంది పడ్డారు.సిగరెట్ ముట్టించిన మరుక్షణం నుంచే గుండె వేగం అదుపు తప్పుతుంది. పది నిమిషాల పాటు అదే పనిగా సిగరేట్ తాగితే గుండె వేగం 30 శాతానికి పైగా పెరుగుతుంది. అంటే అవసరానికి మించి గుండె కొట్టుకుంటుందన్న మాట. సిగరెట్ తాగడం వల్ల రక్తం చిక్కబడుతుంది. దీంతో రక్తప్రవాహం సాఫీగా జరగక రక్తనాళాల మధ్య రక్తపు గడ్డలు ఏర్పడి గుండెకు రక్తం అందకపోవచ్చు. ఏ భాగానికి రక్తం అందకపోయినా ఆక్సిజన్, పోషకాలు అందక ఆ భాగం చచ్చుబడిపోయే ప్రమాదం ఉంది. ఇదే పరిణామం గుండెకు రక్తం సరఫరా చేసే కరోనరీ ఆర్టరీలో జరిగితే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. పొగ తాగేవారి కంటే పీల్చేవారు తీవ్ర అనారోగ్యాల బారినపడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఒక సిగరెట్ తాగితే 43 రకాల విష వాయువులు వెలువడుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పొగతాగుట హానికరం అన్న సంగతి



వైద్యులు ఏనాటి నుంచో చెబుతూనే ఉన్నా.. సరదాగా యువత చేసుకుంటున్న అలవాటే వ్యసనంగా మారి క్రమంగా ప్రాణాలనే హరిస్తోంది. పొగాకు, గుట్కా, ఖైని తినడం ప్రాణాంతకం మరియు వాటిని తిన్న తర్వాత బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది. కరోనా తర్వాత ఊపిరి తిత్తుల సమస్యలతో బాధపడే వారు ఎక్కవయ్యారు. పొగ త్రాగటం మానవేయడం అనేది కొంచెం కష్టమే గానీ,అసాధ్యం మాత్రం కాదు.అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో కూడా సిగరెట్ వంటివి త్రాగ కూడదు. ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలి. ఇందుకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం కల్గించాలని.సి. రామ రాజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర సీనియర్ నేత.తెలియజేసారు.

# జూన్ 3 నుంచి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**- జూన్ 03 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు**
**- ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల దాకా నిర్వహణ**
**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- ఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం**

**సిరిసిల్ల, మే 31,(తెలంగాణ పత్రిక)**వచ్చేనెల జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులపై జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్లు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రెండు టీములు ఏర్పాటు చేయాలని ఒక టీముకు తహసిల్దార్, మరొక టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు సదస్సులకు వచ్చే ముందు తమ భూమికి సంబంధించిన పత్రాలను వెంట తీసుకెళ్లాలని కలెక్టర్ చూపించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబానికి మెపా తెలంగాణ చేయూత

**నర్సంపేట మే 31 (తెలంగాణ పత్రిక)**ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన దుగ్గొండి మండల ,రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి ముదిరాజ్ కుటుంబానికి మెపా తెలంగాణ ఎం ఈపిఎ ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అండ్ అసోసియేషన్ తరపున 20 వేలు రూపాయలు ఆర్థిక సహకారం చేయడం జరిగింది.వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా,దుగ్గొండి మండలం రేఖంపల్లి గ్రామానికి చెందిన యాట రవి ముదిరాజ్ కుటుంబానికినీరటి మురళి ముదిరాజ్ దండు బిక్షపతి,మేక నవీన్ సూచన మేరకు సహాయం చేయడం జరిగింది.మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ దుగ్గొండి మండలం మెపా అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 20,000 రూపాయలను మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా యాట రవి బార్య సుమలత,పిల్లలు: రామ్ చరణ్,వర్షిత్ లకు శనివారం రేకంపల్లి కి వెళ్ళి ఆర్థిక సహకారం ఇవ్వనైనది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. దాతల నుండి సేకరించిన నగదును కీర్తిశేషులు యాట రవి ముదిరాజ్ పిల్లలకు చదువు నిమిత్తం భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఖర్చు చేయాలని సూచించారు. ప్రతి ముదిరాజ్ బిడ్డ విద్యలో పరిపూర్ణత సాధించి సమాజంలో సగర్వంగా జీవించుటకు ప్రతి ముదిరాజ్ బిడ్డ చేయూత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఇలాంటి నిరుపేద జాతి బిడ్డలకు భరోసా నిలిస్తే జాతీయతకు దోహదపడతాయని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి సంయుక్తంగా మాట్లాడుతూ.. ముదిరాజ్ బిడ్డలు వారు చేస్తున్న వృత్తిలో అభివృద్ధి కోసం దానం చేసే స్థాయికి ఎదగాలన్నారు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి కావాలని ముదిరాజులు అందరూ రిజర్వేషన్ పై ఏక తాటి పైకి రావాలన్నారు.ఇట్టి కార్యక్రమంలో రేకంపల్లి ముదిరాజ్ కుల పెద్ద మనుషులు పొన్నం సాంబయ్య,తౌటి రవి, మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి,మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, మెపా దుగ్గొండి మండల అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి, ప్రధాన కార్యదర్శి జటబోయిన రాజేందర్ ,ఉపాధ్యక్షులు నాయకులు సంకెళ్ళ స్వామి, పోన్నం రాజు,బోల్ల శ్రీకాంత్, నీరటి మురళి,దండు బిక్షపతి,దండు శ్రీనివాస్, దండు రాజు, పొన్నం శ్రావణ్,నరేష్,శ్రీనివాస్, మెపా మండల ప్రచార కార్యదర్శి నీరటి మురళి ముదిరాజ్, శానబోయిన నరసింహస్వామి ముదిరాజ్, కానుగుల సుధాకర్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, బాబు ముదిరాజ్, చింతకాయల అనిల్ ముదిరాజ్, రాజేష్ ముదిరాజ్ , బొమ్మరబోయిన వెంకటేష్ ముదిరాజ్,నీరటి







నరసింహస్వామి ముదిరాజ్, తౌటి నరసింహ స్వామి ముదిరాజ్, కనుగుల ఐలయ్య ముదిరాజ్, యాట నరేష్ ముదిరాజ్, కొత్తూరు రాజు ముదిరాజ్ లతో పాటు రేకంపల్లి గ్రామ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు

**గంగాధర మే 31 (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై జూన్ మూడవ తేదీ నుండి 17 వ తేదీ వరకు గంగాధర మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలోని గ్రామ పంచాయతీలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ అనుపమ రావు తెలిపారు. రెవెన్యూ అధికారులతో కూడిన రెండు బృందాలతో కలిసి ఈ రెవెన్యూ సదస్సును నిర్వహిస్తామని అన్నారు.కే. ప్రవీణ్ కుమార్(గిర్దావర్ – 1), ఆధ్వర్యంలోడి. కుమార్ (సర్వేయర్)ఏ. తిరుపతి (జూనియర్ అసిస్టెంట్), జె. రమేష్ (రికార్డ్ అసిస్టెంట్) ఎస్. రాజు (విఆర్ఏ) కె. సంతోష్ (విఆర్ఏ) లతో ఒక బృందం, సంతోష్ కుమార్(గిర్దావర్-2) ఆధ్వర్యంలో పి.కిషన్(జూనియర్ అసిస్టెంట్) బి.లక్ష్మయ్య (రికార్డ్ అసిస్టెంట్) ఎమ్.శ్రీనివాస్(రికార్డ్ అసిస్టెంట్) టి.మునీందర్(వీఆర్ఏ) ఎస్.శ్రీనివాస్(విఆర్ఏ) ఏం.అనిల్(వీఆర్ఏ) లతో మరొక బృందం గా ఏర్పరచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తాయని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కోరారు. మొదటిబృందం జూన్ 3వ తేదీన ఇస్లాంపూర్, 4వ తేదీన కాచిరెడ్డిపల్లి 5వ తేదీన నరసింహులపల్లి 6వ తేదీన సర్వారెడ్డిపల్లి 9వ తేదీన కొండాయపల్లి 10వ తేదీన మెంకూరాయపల్లి 11వ తేదీన నారాయణపూర్, 12వ తేదీన నాగిరెడ్డిపూర్, 13వ తేదీన బూరుగుపల్లి 16, 17 వ తేదీలలో గంగాధరలలో..రెండవ బృందం 3వ తేదీ ఆచంపల్లి 4వ తేదీ ఒద్యారం, 5వ తేదీ న్యాలకొండపల్లి 6వ తేదీ కురిక్యాల, 9వ తేదీ మల్లాపూర్, 10,11వ తేదీ గట్టుభూత్కూర్, 12,13వ తేదీ గర్షకుర్తి 16వ తేదీ ఉప్పరమల్యాల, 17వ తేదీ ర్యాలపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

# ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలి

**-పదవి విరమణ పొందిన ఎంపీడీవో**



**తుర్కపల్లి, మే 31( తెలంగాణ పత్రిక)** ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి పదవి విరమణ సభను ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి రికార్డు అసిస్టెంట్ స్థాయి నుండి వివిధ హెూదాల్లో పనిచేస్తూ ఎంపీడీవో స్థాయికి ఎదగడం అనతి కాలంలోనే మండల స్థాయి ప్రజల మన్ననలు పొందడం ఆమె అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 43 సంవత్సరాలుగా పనిచేసిన ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకొని మిగతా ఎంపీడీవో, ఉద్యోగులు జిల్లా స్థాయిని అగ్రగామిలో నిలుపుటకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో జిల్లాలో మొదటగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సీఈవో రాఘవేంద్రరావు, రిటైర్డ్ డిప్యూటీ సీఈవో భగవాన్ రెడ్డి, పంచాయతీరాజ్ మినీ స్టేరియల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ,టీజీవో రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ప్రసాద్, ఎంపీడీవోల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ జిల్లా ఎంపీడీవోల అధ్యక్షుడు బాలరాజు రెడ్డి, తాసిల్దార్ దేశ్య నాయక్, బొమ్మలరామారం ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, యాదగిరిగుట్ట ఎంపీడీవో నవీన్, రాజాపేట ఎంపీడీవో నాగవేణి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు పడాల చంద్రం, రాజారాం నాయక్, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధి హామీ ఉద్యోగులు, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# నేడు (ఆదివారం) వేములవాడ గోశాలలోనీ 300 కోడె పిల్లల పంపిణీ

**అర్హులైన రైతులకు మాత్రమే అవకాశం**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల,మే 31,(తెలంగాణ పత్రిక)అర్హులైన రైతులకు ఆదివారం వేములవాడ తిప్పాపూర్ శ్రీ రాజేశ్వర స్వామి గోశాల లోని 300 కోడె పిల్లలను ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదార్ పాస్ బుక్ కలిగిన అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న చిన్న కోడె పిల్లలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు సంబంధిత పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు తదితర పత్రాలతో గోశాలకు రావాలని, కోడి పిల్లలను పొందిన రైతులు వాటి సంరక్షణను సక్రమంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# బిజెపి పార్టీని పట్టణ క్షేత్ర స్థాయిలో పటిష్ట పరుస్తా

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు మైలారం నర్సింలు**



**నార్సింగి మే 31 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల నాయకులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును క్యాంప్ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీ సమక్షంలో నార్సింగి పట్టణ అధ్యక్షుడిగా మైలారం నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణ కమిటీ మిగతా సభ్యులను పార్టీ కార్యకర్తల సమక్షంలో వారి అభీష్టం మేరకు ఎన్నుకోవాలని ఎంపీ సూచించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నర్సింలు పట్టణ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎంపీ, మండల అధ్యక్షునికి,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని పట్టణ క్షేత్ర స్థాయిలో పటిష్ట పరుస్తా,అందరినీ కలుపుకొని సాగుతానని అన్నారు.పార్టీ అభీష్టం,ఆదేశాల మేరకు నడుచుకుంటానని,పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం

## - లైసెన్సు సర్వేయర్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 31**ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన చట్టం భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ జిల్లా మహిళా సమైక్య భవన్లో లైసెన్సు సర్వేర్లు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వ్యక్తికి ఆధార లాగా భూమికి భూదార్ ఉందని, భూమిలోని ప్రతి కమతానికి మ్యాప్ కీలకం కావడంతో సర్వేయర్లు చాలా అవసరం అన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్ పని కీలకమని, భూమి క్రయ విక్రయాల్లో,భూ బదిలాయింపుల్లో, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సరిహద్దుల నిర్ణయం లో, మ్యాపుల తయారీలో, సర్వేయర్ల కీలక భూమిక అన్నారు. జిల్లావ్యాప్తంగా 298 మంది లైసెన్సు సర్వేర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 166 మందిని మొదటి దశలో శిక్షణ కార్యక్రమం అందిస్తున్నామన్నారు. మిగతా 132 మందిని రెండవ దశలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సర్వేయర్లు ఈ 50 రోజుల శిక్షణ కార్యక్రమంలో సాంప్రదాయ, నూతన, టెక్నాలజీ సర్వేలను నేర్చుకోవాలన్నారు. సర్వేలలో టెక్నాలజీని జోడించాలన్నారు. సర్వేయర్లు సర్వేలపై మంచి జ్ఞానాన్ని సంపాదించుకావాలన్నారు. రైతుల సమస్యలపై మీకు ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించబోతున్నారని వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న సర్వేయర్లకు స్టేషనరీ ఫైల్ లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ డి సర్వే ల్యాండ్ రికార్డు ఐనేష్, సంబంధిత అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు , తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

## -సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు వారందించిన సేవలు మారువలేనివి.. -పదవి విరమణ పొందుతున్న ఎస్.ఐ.లు విఠల్, సుదర్శన్, ఎ.ఎస్ఐ రాజేందర్ రెడ్డి, విలియం కెన్వెల్కర్ లను ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా - ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 31**పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విఠల్ ఎస్ఐ –1983, సుదర్శన్ ఎస్ఐ –1985, రాజేందర్ రెడ్డి ఎ.ఎస్ఐ – 1990, విలియం కెన్వెల్కర్ ఎ.ఎస్ఐ –1990లో పోలీస్ కానిస్టేబుల్స్ గా జిల్లా పోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో స్టేషన్ రైటర్స్ గా, క్రైమ్ డ్యూటీ లతో పాటుగా సాధారణ విధులను నిర్వహిస్తూ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సైతం సమర్థవంతంగా విధులను నిర్వహించడం జరిగిందని, తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్, అసిస్టెంట్ సబ్- ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతులు పొందడం జరిగింది అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీస్ సూపరింటెండెంట్ అశోక్, లాలూ నాయక్ ఇన్స్పెక్టర్ ఆర్.ఆ. రామారావ్ మరియు రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## -బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి -అన్నోజి గూడ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్



**రంగారెడ్డి మే 31 (తెలంగాణ పత్రిక):**-భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని బిజెపి పార్టీ కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.శనివారం కందుకూరు మండలం అన్నోజిగూడ గూడ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి,బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊట్ల మహేందర్,మండల ఉపాధ్యక్షుడు నరసాని భూమి రెడ్డి హాజరయ్యారు.అన్నోజిగూడ గూడ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి అంకర్ల కృష్ణ,ఉపాధ్యక్షుడు మారమోని రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు.దేశ అభివృద్ధి మన బాధ్యత అన్నారు.సమిష్టిగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో బాబయ్య,రామ్ చందర్,ఢిల్లీ శ్రీనివాస్,పుచ్చల విష్ణు,కృష్ణ భాను,పుచ్చల విష్ణు,ఢిల్లీ శ్రీను,మారమోని బావయ్య,ఢిల్లీ భాను,ఢిల్లీ జగదీష్,ఢిల్లీ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి దయచేసి దాతలు సహకరించండి



దౌల్తాబాద్ మే 31(తెలంగాణ పత్రిక)ముదిరాజుల ఆత్మగౌరవం వారి కళ్ళల్లో ఆనందం నిండిన రోజు నేడు మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో గ్రామస్తులందరూ మరియు ముఖ్యంగా పెద్దమ్మ తల్లినీ కుల దైవంగా భావించే ముదిరాజ్ బిడ్డలందరూ కలసి పెద్దమ్మ తల్లి గుడి భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు గా గుండెపుడి గ్రామంలో గుడి కట్టాలి అని ఎంతో ఆశతో కోరికతో సంకల్పంతో ఉన్నారు. ఒక మంచి పని చేద్దాం అంటే అన్ని ఊర్ల లాగానే గుండెపుడి గ్రామంలో కూడా కొంతమంది కట్టుదాం అంటే మరి కొంతమంది వద్దు అనేవారు ఎట్టకేలకు ఇప్పుడు అందరూ ఏకతాటిపైకి వచ్చి ముదిరాజుల కులదైవం అయినటువంటి పెద్దమ్మ తల్లి గుడి కట్టడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం ఎట్టి పరిస్థితిలోనూ కట్టాలి అని అండగా ఉంటామని ముందుకు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు అదేవిధంగా గుండెపుడి గ్రామంలో కూడా అధిక సంఖ్యలో ఉన్నారు ఇంత జనం కలిగి కూడా గ్రామంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు లేదు అని ఇన్ని రోజులు బాధపడ్డారు నేడు ఆ బాధను తుడిచేసే రోజు వచ్చింది గుడికి సంబంధించి కట్టడానికి దాదాపుగా 15 లక్షల దాకా ఖర్చవుతుంది కాబట్టి దాతలు కూడా ఎవరైనా ముందుకు వచ్చి ఈ గుడికి సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ పెద్దలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గుండెపుడి గ్రామ అన్ని పార్టీల నాయకులు మరియు ముదిరాజ్ కుల పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా మైలారం సిద్ది రాములు



**నార్సింగి మే 31 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండలం జాప్తిశివనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని పార్టీ మండల నాయకులు అంచనూరి రాజేష్, రుక్నుద్దీన్,చాంద్ పాషా,చందూ యాదవ్ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ అధ్యక్షుడిగా మైలారం సిద్ది రాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపాధ్యక్షుడిగా స్వామి,ప్రధాన కార్యదర్శి గా మాలోత్ బాలు,కార్యదర్శి గా షేక్ షరీఫ్,కోశాధికారిగా చింతల పాపయ్యను ఎన్నుకున్నారు.పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులుగా గర్నల శేఖర్,పుర్ర గణేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు సిద్ది రాములు మాట్లాడుతూ తన పై నమ్మకాన్ని ఉంచి తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని క్షేత్ర స్థాయి లో పటిష్టం చేస్తానని,ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని సాగుతానని అన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని విజయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

## - వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించిన ఎస్సై







**పినపాక,మే 31(తెలంగాణ పత్రిక)**వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీలలో నకిలీ విత్తనాలు లభిస్తే పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో డి.ఎస్.పి, సీఐ ఆదేశాలతో అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుతో కలిసి శనివారం మండలంలో తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్స్ %ం% పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్, రిజిస్టర్ లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిం చారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని విత్తనాలు అధిక దిగుబడులు వస్తాయని పురుగుమందుల వాడకం తక్కువగా ఉంటుందని గ్రామాలలో ఏజెంట్లుగా పెట్టుకొని ఆ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలపై నిఘా ఉంచుతామని, తనిఖీలు చేసి పట్టుబడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాలలో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదు వివరాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో ఎవరి హక్కులకూ భంగం కల్గించొద్దు

## - తహశీల్దార్ షేక్ కరీం



**నార్సింగి మే 31 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో శనివారం తహశీల్దార్ షేక్ కరీం అధ్యర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ మాసం నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం జరుపుతామని,ఇందులో ప్రజలకు రాజ్యాంగంలో వారికి కలిపించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.అనంతరం మనుష్యులందరూ సమానమని,కుల వివక్ష సరి కాదని,భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కును కలిపించిందని అన్నారు.ఒకప్పుడు కుల వివక్ష విర్రవీగే దని,అంటరానితనం వల్ల బడుగు వర్గాల బ్రతుకులు దుర్భరమయ్యేవని,భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అంతటి వారికి కూడా వివక్ష తప్పలేదని అన్నారు.కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని,ప్రజలు చైతన్యవంతం అయ్యారని,ఇది శుభ పరిణామమని అన్నారు.ప్రతీ ఒక్కరూ తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. స్థానిక ఏఎస్ఐ మిస్బుద్దీన్ మాట్లాడుతూ కుల వివక్ష చట్ట రీత్యా నేరమని,వివక్ష చూపిన వారి పై చట్ట పరమైన అట్రాసిటీ కేసులను నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం తదితరాలు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీహెచ్ఎస్ చెల్పూర్ గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం

## - 13 సంవత్సరాల తరువాత విద్యార్థుల కలయిక. - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ 2011-12 బ్యాచ్



**హుజూరాబాద్ మే 31 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011–12 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా గురుశిష్యుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 13 సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు ఒకరిని ఒకర్ని పలకరించుకొని పులకించిపోయారు . పూర్వ జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేసారు దాదాపు 40 మంది పూర్వ విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు ఈ కార్యక్రంలో గురువులను కార్యక్రానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు గతంలో గురుశిష్యుల మధ్యలో జరిగిన ఆహ్లాదకరమైన సన్నివేశాలను గుర్తుచేసుకున్నారు చిందులు వేశారు అలాగే గురుశిష్యులు కలసి భోజనాలు చేసారు. ఈ కార్యక్రమానికి గురువులు కొండల్ రెడ్డి ,రమణ రెడ్డి, సత్యం ,వెంకటేశ్వర్లు ,సునీత , సాంబయ్య , లింగయ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుని. మర్యాదపూర్వకంగా కలిసిన

## -ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం - జిల్లా నాయకులు. కొప్పుల రమేష్ మాదిగ



**కొత్తగూడెం ఆర్ సి మే 31 (తెలంగాణ పత్రిక** )వరంగల్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిని. మర్యాదపూర్వకంగా కలిసి. ఎమ్మార్పీఎస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో. ఎమ్మార్పీఎస్. కలిసి పని చేయాలని. రానున్న రోజుల్లో. జాతి వ్యవస్థాపక అధ్యక్షులు. పద్మశ్రీ. మందకృష్ణ మాది గారి నేతృత్వంలో. జాతీయ పిలుపునిచ్చిన గాని. తూచా తప్పకుండా పనిచేయలేని. వారి సూచించారు. కొప్పుల రమేష్ మాదిగ మాట్లాడుతూ. 1994 ఉద్యమం నుంచి. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో పనిచేసినట్టు అనుభవం. ఉన్న వ్యక్తిని. కాబట్టి. జిల్లా నాయకత్వంలో ఏ పదవినిచ్చిన గాని. మంద కృష్ణ మా దగ్గర నాయకత్వంలో. ఆయన అడుగుజాడల్లో నడుస్తామని. చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. గోవింద్ నరేష్ మాదిగ. ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్. సొట్ల నరేంద్రబాబు మాదిగ. నల్ల గట్ల ఎంకన్న మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కోసం వేసిన ముడుపును విప్పిన రైతులు

## - రాములవారి సేవ పురవీధులలో ఊరేగింపు





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 31** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అకాల వర్షాలు కురవకొండ ఉండడం కోసం శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ప్రతి సంవత్సరం ముడుపును కడతారు అలాగే ఈ సంవత్సరము కూడా ముడుపు కట్టారు అట్టి ముడుపును శనివారం రోజున ఉదయం వేద పండితుల చేత రైతుల తోపాటు గ్రామస్తులు ముడుపును విప్పారు అక్కడికి వచ్చిన భక్తుల కోసం పులిహోరా ప్రసాద కార్యక్రమం నిర్వహించారు అనంతరం రాములవారి సేవ పురవీధుల గుండా తిప్పారు ఈ రాములోరి సేవ తిరగడం వల్ల గ్రామస్తుల యొక్క పాడి పంటల తోపాటు ఆయురారోగ్యాలతో బాగుండేలా శ్రీ సీతారామ చంద్రులు ఆశీర్వదిస్తారని ఇక్కడి వారి విశ్వాసం ఈ సేవకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులు తీసుకువచ్చి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు ఈ ముడుపు విప్పడం కార్యక్రమం గ్రామంలో ఒక పండగ వాతావరణం సంతరించుకుంది

# హైదరాబాద్‌లో బీదర్ గ్యాంగ్..?

హైదరాబాద్: హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు. బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు.

93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్‌లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటిఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు.

వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్లు వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు. ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. నేరేడ్‌మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాలో ఉండే ఈవ్యక్తి ఆరేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్‌తో చేతులు కలిపాడు. షాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌యాదవ్ వద్ద రూ.20వేలకు .32ఎం.ఎం, ఒక తపంచా, 10 బుల్లెట్లు కొన్నాడు. వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. విషయాన్ని గ్రహించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇది జరిగిన 24 గంటల్లోనే కాల్పులు పోలీసులను పరుగులు పెట్టించాయి.

# అభివృద్ధి, సంక్షేమ సుపరిపాలన కాంగ్రెస్ లక్ష్యం

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ ప్రతినిధిమే 31 (తెలంగాణ పత్రిక): జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పిచేర్యాగడి గ్రామం,జహీరాబాద్ మండలం అనేగుంట గ్రామం,మొగడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామాల్లో శనివారం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించి ఇళ్ళ నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు వివిధ సంక్షేమ పథకాలను దశలవారీగా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు.ఇందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిర ఓమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు చెప్పారు.

సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శక పాలన అందించడం జరుగుతుందని చెప్పారు ఈకార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఆయా మండలాల ఎంపిడివోలు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిడిసి చైర్మన్మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ యంపిపిలు మాజీ యంపిటి సిలు మాజీ సర్పంచ్ లు వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) మే 31**

ఇస్మాయిల్ ఖాన్‌పెట్ లో పద్మశాలి సంఘం భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు.

ఆ సంఘం భవానికి అదనంగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు తనవంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అగ్గిపెట్టెలో చీరలు నేసి, రాజులను మెప్పించిన చరిత్ర ఉందన్నారు... గత ప్రభుత్వంలో కుల సంఘాలను ఆదరిస్తు ,వారికి కావలసిన అన్ని రకాల కమ్యూనిటీ భవనాలకు కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో రఘు, సుధీర్ రెడ్డి, జీవి శ్రీనివాస్, విఠల్, శ్రీధర్ రెడ్డి, మల్లేశం,పద్మశాలి సంఘం నేతలు ఉన్నారు...

# ప్రజారోగ్యంతో చెలగాటం..?

## నిబంధనలు పాటించని తాగునీటి శుద్ధి ప్లాంట్లు నిర్వాహకులు..

భద్రాద్రి: వాటర్ శుద్ధి ప్లాంట్ నుంచి కొనుగోలు చేస్తున్న త్రాగునీటి వినియోగం నేడు సర్వసాధారణమైంది ఆరోగ్య రక్షణ దృశ్య ప్రజల తమ దైనందిన జీవితంలో దీన్ని భాగంగా చేసుకుంటున్నారు దాదాపు ప్రతి పల్లెలో కూడాప్లాంట్ వెలిశాయి కొన్నిచోట్ల నీటితోపాటు అనారోగ్యాన్ని కొనుక్కొని వస్తున్నామని విషయాన్ని ప్రజలు గ్రహించడం లేదు మండలంలో కొందరు నిర్వాహకులు నిబంధనలకు తెలియదు ప్రజారోగ్యంతో చెలగాట మాడుతున్నారు నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తున్నారు వేసవిలో మంచి నీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో మణుగూరు పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది డబ్బాను పట్టణంలో పల్లెల్లో10 నుంచి 15 రూపాయల వరకు విక్రయిస్తున్నారు మణు గూరులో సుమారు 25 కు పైగా మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయివీటిల్లో చాలా వాటికి అనుమతులు లేవు గతంలో నిర్వాహ కులే ఇంటింటికి క్యాన్లు సరఫరా చేసేవారు అలవాటు పడిన తర్వాత చాలాచోట్ల ప్రజలే ప్లాంట్ల వద్దకు వెళ్లి మంచినీరును తీసుకొచ్చుకుం టున్నారు. తాగునీటి సిద్ది ప్లాంట్ నిర్వాహకులు శుద్ధ జలం ప్లాంట్లు ఏర్పాటుకు బి ఐ ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) అనుమతి తప్పనిసరి క్రమబద్ధీకరించుకోవాలి ప్లాంట్ ఏర్పాటు కోసం పక్కా భవనం ఉండాలి ఎటు చూసినా 15 అడుగుల వైశాల్యంతో




విశాల గది ఏర్పాటు చేసుకోవాలి నిత్యం గోరువెచ్చని నీటితో క్యాన్లను శుభ్రం చేయాలి నీటిని నింపేందుకు శుద్ధికి వేరువేరు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి శుద్ధి కోసం రసాయనాలు మోతాదుని కలిపేందుకు రెండు ప్రయోగశాలలో తప్పనిసరి ఇందులో రసాయన శాస్త్రం,మైక్రో బయాలజీలో పీజీ పూర్తి చేసిన ఇద్దరు నిపుణులు ని యమించాలి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ అందులో నీటి పరీక్ష వివరాలు పొందపరచాలి ఆరు నెలలకోసారి ప్రయోగశాలలో శుద్ధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి కానీజిల్లాలో వేళ్ళ మీద లెక్కించగలిగే సంఖ్యలో ప్లాంట్లకే బిఎస్ఐ అనుమతులు ఉన్నాయి చాలా చోట్ల ఒకే గదిలో ప్లాంట్ నిర్వహిస్తున్నారు మండలంలో ఎక్కడ కూడా గోరువె చ్చనిటిని శుభ్రతకు ఉపయోగించడం లేదు ఫిల్లింగ్ ప్యూరిఫైడ్ కు అన్నిచోట్ల రెండుట్యాంకులు ఉన్నాయి ప్రయోగశాల నిపుణుల మాట నుంచి చేతికిఅందినంత పరిమాణంలో రసాయనాలు కలుపుతున్నారు రిజిస్ట ర్లు నిర్వహణ ఎక్కడ అమలు కావడం లేదు. పర్యవేక్షణ కొరడంటం తో ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు జాడే కరువైంది.

# రేషన్ కార్డు దారుడు మూడు నెలల సన్నబియాన్ని ఈ నెలలో తీసుకోవాలి




నల్లబెల్లి మే 31 (తెలంగాణపత్రిక)

నల్లబెల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రోజు రేషన్ షాపు డీలర్ల తో సమావేశం ఏర్పాటు చేయనైనది. ప్రభుత్వం మూడు నెలల సన్న బియ్యన్ని రేషన్ కార్డు దారులకు ఒకే దఫా గా ఇవ్వనున్నందున, ప్రతి కార్డు దారునికి (6/3)18/- కిలోల చొప్పున తప్పక పంపిణీ చేయవలసినదిగా,ఇట్టి సమావేశం నందు రేషన్ డీల్లర్లకు తెలియజేయనైనది. తక్కువ గా పంపిణీ చేసిన డీలర్‌పై చర్యలు తీసుకో బడునని హేచ్చరించనైనది. కావున ప్రతి రేషన్ కార్డు దారుడు తప్పక మూడు నెలల సన్నబియ్యని, ఈ నెలలోనే రేషన్ షాపు డీలర్ దగ్గర తీసుకో వలసినదిగా తెలియజేయనైనది.

# సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

తుర్కపల్లి, మే 31 (తెలంగాణ పత్రిక) జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పూర్తిగా పరిశీలించి బహిరంగ సభకు, పార్కింగ్కు, హెలిపాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి అక్షాన్ష్ యాదవ్ , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, తాసిల్దార్ దేశ్య నాయక్, ఆర్ అండ్ బి ఈ బాల ప్రకాష్, ఎస్సై తక్యుద్దీన్,



ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ ఐ లు జహంగీర్, రఘు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, నాయకులు రాజారాం నాయక్, పాల్గొన్నారు

# కాలం అనంతం.. భూమి విశాలం



ఆధునిక మానవుడు అవనీతలంపై అవతరించిన నాటి నుండి కాలానికి ఎదురీదాలని ఎన్నెన్ని సాహసాలు చేస్తూ వచ్చాడో చెప్పలేము. ఎక్కడో తూర్పు ఆఫ్రికా నుంచి తెరలు తెరలుగా, గుంపులు గుంపులుగా మహా నదీనదాలు, సాగరాలు దాటుకుంటూ భూమండలం అంతా విస్తరించిన అతని తెగువనూ, పట్టుదలనూ తలచుకుంటే మనల్ని సంభ్రమాశ్చర్యాలే కాదు, ఉత్తేజోద్వేగాలూ చుట్టుముడతాయి. ఆధునిక మానవుడి ఊహకైనా అందని విషయమిది. చాలామందికి ఒప్పుకో బుద్ధెయ్యదు గానీ వాస్తవం వాస్తవమే! అక్షరాలా ఆఫ్రికా మనందరికీ పుట్టిల్లు!

మూడు లక్షల ఏళ్ల నుంచి మన హోమోసేపియన్ల ప్రయాణం ఇలా ఎక్కడి నుంచి ఎక్కడెక్కడికో కొనసాగుతూనే వుంది. ఇప్పటికీ ఒక్క మన దేశం నుంచే 1.40 కోట్ల మంది విదేశాల్లో పని చేస్తున్నారంటే ఈ ఒరవడి ఎంత తీవ్రమైందో, సహజమైందో చెప్పనక్కరలేదు. గత పదేళ్లలో పద్దెనిమిది లక్షల మంది దేశ పౌరసత్వం వదులు కొన్నారంటే లోకం ఎటువైపు పయనిస్తోందో తెలుస్తూనే వుంది. మధ్యలో ఎన్ని అవాంతరాలో, వాటి నుంచి ఎన్ని అనుభవాలో ఎన్ని సాహసాలో, వాటి వెంట ఎన్ని విజయాలో, విలయాలో ఇవిగాక ఎన్ని ప్రాకృతిక విపత్తులో సామాజిక విప్లవాలో దీన్నంతా "చరిత్ర" అనుకుంటే ఇందు నుంచి ఏ ఒక్కరిని విడదీసి చూడలేము. గుంపులని, తెగలని, జాతులని, కులాలని, మతాలని, సంస్కృతులని, దేశాల్ని మనల్ని మనం ఎంత విడదీసుకున్నా లోతుల్లోకి పోతే మనమంతా కలిసే ఈ చరిత్రను నిర్మించుకున్నాం. మనలో ఒకరు భీరులూ లేరు, మరొకరు మహా వీరులూ లేరు. ఒకరు పరాజితులు, ఇంకొకరు విజేతలు కూడా లేరు. విస్తరణలో, వెతుకులాటలో తప్ప వీటిలో ఆక్రమణలూ లేవు అధిపత్యాలూ లేవు. ఏది మంచో ఏది చెడ్డో విడదీయలేము. ఏది పురోగమనమో, ఏది తిరోగమనమో చెప్పలేము. ఏది అభివృద్ధో, ఏది కాదో తీర్పునివ్వలేము. మనం స్తబ్ధంగానే వున్నామో, పరిగెత్తుతున్నామో అర్థం కాదు. మన కళ్ళ ముందే మహా నాగరికతలు కనుమరుగయ్యాయి. నియంతలూ, చక్రవర్తులూ అనామకులయ్యారు.

తత్వవేత్తలు కాలం చెల్లిన వాళ్ళయ్యారు. వాస్తవంగా గోచరిస్తున్నది ఒక్కటే కాల ప్రవాహం! అన్నిటినీ, అందరినీ గర్భస్థం చేసుకోగల అనంత కాల ప్రవాహం.

ఈ మహా ప్రయాణంలో అక్కడక్కడ మజిలీలు. అప్పుడప్పుడు మలుపులు. ఇవే మనకు మిగిలిన కొండ గుర్తులు. వాటి చుట్టూనే మనం భ్రమిస్తుంటాం. అడపాదడపా ఆవేశపడుతుంటాం. మధ్య మధ్యలో నిరాశ చెందుతుంటాం. ఉత్తేజాల నిర్వేదాల ఉయ్యాలలో ఈ చివరకు ఆ చివరకు ఊగుతుంటాం. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు" అంటూ వేదనా గీతికలు పాడుతుంటాం. అయినా మనిషికి అంతర్గతంగా ఏ ప్రాణికి లేని అవసరాలున్నాయి. జ్ఞాన తృష్ణ వుంది. అన్వేషణా దాహం వుంది. వాటికి తోడుగా సాహసాలు, త్యాగాలు వున్నాయి. అన్నిటి కంటే మించి అత్యద్భుతమైన ఉమ్మడితనం వుంది. ఇచ్చి పుచ్చుకోవడాలున్నాయి.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవం విస్తరిస్తున్న కొద్దీ, మనిషి జోక్యానికి హద్దులు అంతరిస్తున్న కొద్దీ మానవుడిలో కాలాన్ని సవాలు చేయగలనన్న ధీమా పెరుగుతోంది. తన పయనంలో పరమాణు భాగం కూడా పూర్తికాలేదన్న స్పృహ అతనికి నిద్ర లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అతడు గతాన్ని మరింత తెలివితో, హేతుబద్ధంగా బేరీజు వేయగలడు. సంకుచిత, చాందస ధోరణులన్నిటిని క్రమంగా తిరస్కరించగలడు. శకలీకరణను తోసి రాజని సకలీకరణ వైపు నిగ్రహంతో పయనించగలడు. ప్రకృతితో తన బంధుత్వానికి కొత్త భాష్యం చెప్పుకొని 'ఆకులో ఆకుగా, పువ్వులో పువ్వుగా' మారగలడు. పరాయీకరణ నుంచి సర్వ స్వతంత్రుడిగా మేలుకోగలడు. ఒక మహోన్నత మానవ ప్రపంచం వైపు నిశ్చయంగా అడుగులు వేయగలడు. అయినా కాలం ప్రవహిస్తూనే ఉంటుంది. అన్నిటిని కడుపులో నిర్మమకారంగా దాచుకుంటూనే వుంటుంది. కొత్త తరానికి పాఠాలు చెబుతూనే వుంటుంది.



# బాల్యంలో చక్కెర నియంత్రణతో మధుమేహానికి చెక్!

న్యూఢిల్లీ: చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు చక్కెరను నియంత్రించడం, ఇంకా చెప్పాలంటే మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్లపాటు చక్కెర తీసుకోవడాన్ని తగ్గిస్తే పెద్దయ్యాక దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ప్రారంభ జీవితంలో చక్కెరను తీసుకోవడం తగ్గిస్తే టైప్-2 డయాబెటిస్ ముప్పును 35 శాతం, రక్తపోటును 20 శాతం తగ్గించవచ్చు. వీటి రాకను కూడా ఆలస్యం చేయవచ్చు. సౌత్ కాలిఫోర్నియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం చక్కెరను తగ్గించడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం 30 శాతం తగ్గింది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి కోలుకుంటున్న సమయంలో యూకేలో చక్కెర రేషన్ కారణంగా దాదాపు 60 వేల మంది ప్రభావితమయ్యారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం రెండేళ్లలోపు చిన్నారులు అదనపు చక్కెర తీసుకోకూడదు. పెద్దలు ఏడు స్పూన్లకు మించి చక్కెర తీసుకోకుండా లక్ష్యం పెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 12 స్పూన్లకు మించి లేదా 50 గ్రాములకు మించి చక్కెర తీసుకోకూడదు.